05-06Pg1fV.qxd:05-06Pg1fV.qxd 1/1/02 8:29 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-6-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 125 పేజీలు: 16 వెల: 6.50





SHOWROOM: ANDHRA PRADESH: RENAULT VISAKHAPATNAM Ph: 8527240397.




గురువారం సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో శ్రీశ్రీ రవిశంకర్‌కు అభివాదం చేస్తున్న మంత్రి నారా లోకేష్

# ఇఎఫ్ స్టీల్ ప్లాంట్!

>> అత్యాధునిక ఇఎఫ్ స్టీల్ ప్లాంట్‌ను ఏపిలో నిర్మించాలని డెమ్చెంకోకు లోకేష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ప్రముఖ పారిశ్రామిక హబ్ శ్రీసిటీలో తక్షణ రైల్వే సైడింగ్ కనెక్టివిటీతో కూడిన స్ట్రక్చరల్ సెక్షన్, రైల్వే ట్రాక్ రోలింగ్ మిల్లును ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ప్రాంతీయ ఆటోమోటివ్, షిప్‌బిల్డింగ్ పరిశ్రమలకు నేరుగా మెటీరియల్ సరఫరా చేసేలా ఒక ప్రత్యేకమైన హార్డ్‌వేర్ గాల్వనైజ్డ్ వైర్ ఫ్యాక్టరీని నిర్మించాలని ప్రతిపాదించారు. దీనితో పాటు నోవోస్టల్‌ఎమ్ సప్లయ్ చైన్ భాగస్వామ్యంతో, ప్రత్యేక వాటర్ ఫ్రంట్ బెర్త్‌లతో కూడిన ముడి పదార్థాల లాజిస్టిక్స్ హబ్‌ను అభివృద్ధి చేయడానికి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని కోరారు. భారత్‌లోని సౌర, పవన విద్యుత్ కారిడార్లతో అనుసంధానిస్తూ లోకర్బన్ ఉక్కు తయారీలో సహకార భాగస్వామ్యం వహించాల్సిందిగా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని ఇవాన్ డెమ్చెంకో లోకేశ్‌కు హామీ ఇచ్చారు. ప్రపంచస్థాయి సాఫ్ట్‌వేర్, ఎఐ ఇంజనీర్లకు వేగంగా శిక్షణ ఇచ్చేందుకు, స్బెర్ బ్యాంక్ గేమిఫైడ్, పీర్‌టుపీర్ స్కూల్ 21 కోడింగ్ అకాడమీలను భారతదేశంలోని ప్రధాన విద్యాకేంద్రాలలో ఏర్పాటు చేయాలని లోకేష్ కోరారు. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారుల సౌలభ్యం కోసం దూర ప్రాంతాలకు రూపాయి రూబుల్ వాణిజ్య అనుమతులు, వ్యవస్థీకృత రుణాలు అందించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు. తమ బ్యాంక్ భారత్‌లోని న్యూఢిల్లీ కార్యాలయం ద్వారా ద్వైపాక్షిక కమర్షియల్ ఫైనాన్స్, కార్పొరేట్ బ్యాంకింగ్ కార్యకలాపాలు, భారత్-రష్యా క్లయింట్ డెలివరీ సేవలను అందిస్తున్నట్లు స్బెర్ బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్ చెప్పారు. మంత్రి లోకేశ్ చేసిన ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

# సిఎం పర్యావరణం స్పెషల్

>> బాధ్యత. సహజ వనరులను కాపాడుకుంటూ, గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా అందరూ కృషి చేద్దాం. పచ్చదనం పెంపు, ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న సైకిళ్లు, ఈ సైకిళ్లపై ప్రయాణిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం. రేపటి నా విశాఖ పర్యటనలో నేను సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను. అంతా సహకరించాలని, మంచి కార్యక్రమానికి కలిసి రావాలని కోరుతున్నాను అని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# వానలొచ్చేశాయ్..

>> సాధారణంగా జూన్ 1న రావలసిన రుతుపవనాల రాకకు మూడు రోజుల ఆలస్యంగా, గురువారం కేరళంలో రుతుపవనాల ప్రవేశాన్ని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ప్రకటించింది. నైరుతి రుతుపవనాలు కేరళ తీరంలోకి ప్రవేశించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగామారడంతో ఈ ముందస్తురాక జరిగింది. కేరళంకు చేరుకున్న తర్వాత, రుతుపవనాలు సాధారణంగా దశలవారీగా ఉత్తరం వైపు కదులుతూ, జులై మధ్య నాటికి దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి.

**వారం రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోకి:**

ఇటు కేరళం, అటు తమిళనాడుపై కూడా రుతుపవనాల ప్రభావం కనిపిస్తోంది. తమిళనాడులో పలు ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు ప్రారంభమయ్యాయి. రానున్న గంటల్లో 15 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు ఇప్పుడు క్రమంగా దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించనున్నాయి. సాధారణ పరిస్థితులు కొనసాగితే రెండ్రోజుల్లో రాయలసీమలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశముందని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఇలాగే కొనసాగితే వచ్చే వారం రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో ప్రస్తుతం తీవ్ర ఎండలతో ఇబ్బందులు పడుతున్న తెలుగు రాష్ట్రాలకు ఉపశమనం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు రాజ్యసభ సీటు

## నేడు బెంగళూరులో నామినేషన్ వేయనున్న ఖర్గే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్4:** దేశ వ్యాప్తంగా రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం ఏడుగురు అభ్యర్థుల పేర్లను రాష్ట్రాల వారీగా ప్రకటించింది. రాజ్యసభ ఎన్నికలకు ఏడుగురు అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ అధిష్ఠానం విడుదల చేసింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు మధ్యప్రదేశ్ నుంచి అవకాశం కల్పించారు. కర్ణాటక నుంచి ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పవన్ ఖేరా, మన్సూర్ అలీఖాన్, రాజస్థాన్ నుంచి నీరజ్ డాంగి, తమిళనాడు నుంచి ప్రవీణ్ చక్రవర్తి, జార్కండ్ నుంచి ప్రవీణ్ రూకి రాజ్యసభ సీట్లను కేటాయిస్తూ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ అధికారిక ప్రకటన చేశారు. కాగా, ఎఐఎడిఎంకె నాయకుడు షణ్ముగం ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మైలం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో తమిళనాడులో ఒక రాజ్యసభ స్థానం ఖాళీగా ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం దేశంలో ఖాళీ అయిన అన్ని స్థానాలతో పాటు తమిళనాడులోని రాజ్యసభ స్థానానికి కూడా ఉప ఎన్నిక నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే తమిళనాడులో టివికె ప్రభుత్వాన్ని ఏకపక్షంగా మద్దతు ఇచ్చి ప్రభుత్వంలో భాగస్వామిగా చేరిన కాంగ్రెస్ ఇప్పుడు రాజ్యసభ స్థానాన్నికూడా తీసుకుంది. కాంగ్రెస్‌తో మరింత బంధాన్ని పెంచుకునేందుకు టివికె అధినేత, ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ రాజ్యసభ స్థానాన్ని కాంగ్రెస్‌కే కేటాయించారు. దీంతో ఆ స్థానానికి ప్రముఖ రాజకీయ ఆర్థికవేత్త, ఎఐసిసి డేటా అనాలసిస్ విభాగం చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తిని అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కి మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు అవకాశం ఇవ్వడం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

# కృష్ణా తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు

>> ఆమాత్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎపి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ఎన్ఆర్ఇడి-సిఎపి నుంచి రూ.300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ హామీకి ఆమోదం తెలిపింది. కృష్ణా నది తీరంలో "అమరావతి ఐ" ప్రాజెక్టు అభివృద్ధికి టెండర్లకు అనుమతి ఇచ్చింది. రాజధాని అమరావతిలో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వరంగ సంస్థలు, సొసైటీలు, కార్పొరేషన్లు, గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచింది. సిపిఎస్ అమల్లోకి రాకముందు ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఎంపికై వివిధ కారణాలతో ఆ పరిధిలోకి వచ్చిన ఉద్యోగులకు పాత పింఛను అమలు ప్రతిపాదనలకు కేబినెట్ సమ్మతి తెలిపింది. నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీలో సవరణలను ఆమోదించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్‌ను జూలై 1 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేసే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ చట్ట అమలుకు కేబినెట్ అంగీకరించింది. 2011 కేంద్ర చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసేందుకు ఆమోదం తెలిపింది. అవయవ మార్పిడి ప్రక్రియలో పారదర్శకత, వైద్య సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సిఎం సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే అమలులో ఉన్న విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయనున్నట్లు చెప్పారు. సుప్రీం కోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భీమిలి, విశాఖపట్నం, శ్రీకాకుళం, చీరాల బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ పాలసీ అమలు చేయనున్నారు. గోవా, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల అనుభవాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే బీచ్ షాక్స్‌లు తెరిచి ఉంచడానికి అనుమతి ఇవ్వనున్నారు. పరిమిత రకాల మద్యం విక్రయాలకు మాత్రమే అనుమతి ఉండనుంది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే తదుపరి విస్తరించే అవకాశం ఉంది. రాజధాని అమరావతి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఏవియేషన్, ఉపాధి, మత్స్యరంగం, పోలవరం, పారిశ్రామిక పార్కులు, పోర్టులు, పర్యాటకం వంటి వివిధ రంగాల్లోని ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# జూన్-4 చరిత్రలో మిగిలే రోజు

>> మంచి, కల్పిస్తున్న ఉపాధిపై దుష్ప్రచారం చేయడమే వైఎస్సార్సీ విధానమని చంద్రబాబు ఆరోపించారు. చెడు ప్రచారంతోనే గొడ్డలి పార్టీ అధినేత ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బూటకపు ప్రచారంతో ప్రజలను నమ్మించే యత్నాలకు ఎక్కడికక్కడ చెక్ పెట్టాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలనా విజయాలు ప్రజలకు మంత్రులు వివరించాలన్నారు. పాలన చేపట్టినప్పుడు శాఖల వారీగా శ్వేతపత్రాలు విడుదల చేశామని గుర్తుచేశారు. పరిపాలనలో పారదర్శకత పెరిగిన విధానం ప్రజలకు అర్థంకావాలని చెప్పారు. రాష్ట్రంలో పప్పుధాన్యాల ఉత్పత్తి పెరిగిందని చంద్రబాబు పేర్కొన్నారు. పంట మార్పిడి విధానాలపై రైతులను చైతన్యపరచాలన్నారు. సముద్ర ఆహార ఉత్పత్తిలోనూ గణనీయ ప్రగతి సాధిద్దామని చెప్పారు. వట్టిచెరుకూరులో 22ఏ భూ సమస్య పరిష్కరించినట్లే ఇతర ప్రాంతాల్లోనూ చేయాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటులో జాప్యంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, కార్మికులు సహా ప్రతి వర్గ సంక్షేమం కోసం పని చేస్తున్నామన్నారు. అసమానతలు లేని సమాజం, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని హెల్తీ, వెల్తీ, హ్యాపీగా తీర్చిదిద్దడమే తమ సంకల్పమని సిఎం పేర్కొన్నారు. నాటి తీర్పును గౌరవించేలా, ప్రజలు గర్వపడేలా పాలన సాగిస్తున్నామని వినమ్రంగా ప్రకటించారు. మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ 'జై ఆంధ్రప్రదేశ్' అంటూ సిఎం చంద్రబాబు నినదించారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై కువిమర్శలు చేసే వారికి రాష్ట్రంలో జరుగుతున్న గ్రామీణాభివృద్ధి, అమరావతి రాజధానిలో పెట్టుబడులే నిదర్శనమన్నారు. ప్రజల గొంతు నొక్కిన రాక్షస పాలనకు చరమగీతం పాడి నేటికీ రెండేళ్లని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజల ఆశీర్వాదాలు, కేంద్రం సహకారంతో ఎపి మళ్లీ అభివృద్ధి బాటలో పయనిస్తోందని చెప్పారు పరిశ్రమలను తరిమేసిన పాలన మీదని, పరిశ్రమలను తీసుకొచ్చే పాలన మాదని తెలిపారు. సమర్థ నాయకత్వంతో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వెల్లువెత్తుతున్నాయని ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. సుపరిపాలనకు రెండేళ్లయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన. ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం. ఈ ఏడాది చివరినాటికి అందుబాటులోకి 3 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు. చంద్రబాబు సమర్థ, సుస్థిర పాలనతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగింది. రాష్ట్రంలో భయాందోళనలు లేని, ప్రశాంత ప్రజాస్వామ్య పాలనకు రెండేళ్లు పూర్తి. మోదీ, చంద్రబాబు, పవన్ జోడీతో సమగ్రాభివృద్ధి దిశలో ఏపీ పయనిస్తోందనిమంత్రి బీసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి మండలి సమావేశంలో సముద్ర ఆహార ఉత్పత్తులోనూ గణనీయ ప్రగతి సాధించే దిశగా చర్యలు చేపడుతున్నాట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటులో జాప్యంపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ సిటీలో బిజినెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పని చేసుకుంటూ ఉన్నత చదువులు చదువుకునేందుకు వీలుగా యూనివర్సిటీ ఉండాలని సిఎం చంద్రబాబు సూచించారు. సిఎం మంత్రులతో పలు అంశాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి నేటి వరకు ప్రజలకు అందించిన ప్రత్యేక పథకాల ఫలాలను అందరికీ చేరేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

# టిడిపి-3, జనసేన-1

>> మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తోపాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీచైర్మన్ నాదెండ్ల మనోహర్ భేటీలో పాల్గొన్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక, సర్, రెండేళ్ల పాలన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై భేటీలో ప్రధానంగా చర్చించారు. అలాగే రాష్ట్రంలో త్వరలో నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపైనా చర్చ జరిగింది. అందులో భాగంగా మూడు రాజ్యసభ స్థానాలను టిడిపి, ఒక స్థానాన్ని జనసేన తీసుకోవాలని నిర్ణయించారు. బిజెపి తమకు సీటు కేటాయించాలని సమావేశంలో అభ్యర్ధన చేసింది. అయితే పార్టీల పరంగా కాకుండా రాజ్యసభలో కూటమికి ప్రాతినిధ్యం పెంచుకుందామని సిఎం వ్యాఖ్యానించారు. ఇప్పటికే రాజ్యసభకు ఇద్దరు బిజెపి సభ్యులను పంపించామని, ఈ పారి జనసేన ప్రాతినిధ్యం కల్పిద్దామని సిఎం స్పష్టం చేసారు. నిర్ణయానికి సిఎంకే వదిలేసినట్లు బిజెపి చెప్పడంతో మూడు సీట్లకు టిడిపి, ఒక సీటుకు జనసేన పోటీ చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం తరువాత అంతర్గతంగా చర్చించుకుని రాజ్యసభ అభ్యర్థుల పేర్లను టిడిపి, జనసేన త్వరలో ప్రకటించనున్నాయి. వైఎస్సార్సీ హయాంలో ఆ పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికైన పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీతో పాటు, కూటమి అధికారంలోకి వచ్చాక టిడిపి తరఫున రాజ్యసభకు వెళ్లిన సానా సతీష్‌ల పదవీ కాలం త్వరలో ముగుస్తోంది. శాసనసభలో ఉన్న మెజారిటీ దృష్ట్యా ఈ నాలుగు స్థానాలూ కూటమికే దక్కనున్నాయి. ఈ నేపథ్యంలో టిడిపి, జనసేన ఈ స్థానాలను పంచుకున్నాయి. గతంలో వైఎస్సార్సీ తరఫున రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, విజయసాయిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ కూటమి అధికారంలోకి వచ్చాక తమ పదవులకు రాజీనామా చేశారు. ఆ నాలుగు స్థానాల్లో రెండు బిజెపికి కేటాయించి, టిడిపి రెండు స్థానాలు తీసుకుంది. ఆర్.కృష్ణయ్య బిజెపి నుంచి రాజ్యసభకు వెళ్లారు. విజయసాయిరెడ్డి ఖాళీ చేసిన స్థానంలో బిజెపి నాయకుడు పాకా సత్యనారాయణను ఎంపిక చేశారు. బీద మస్తాన్‌రావు టిడిపిలో చేరగా, ఆ స్థానాన్ని మళ్లీ ఆయనకే కేటాయించారు. మోపిదేవి వెంకటరమణ స్థానంలో సానా సతీష్ రాజ్యసభకు ఎంపికయ్యారు.

**రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా పలు కీలక నిర్ణయాలు- పల్లా**

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఈ సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని పల్లా శ్రీనివాస్ తెలిపారు. మరికొన్ని కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు. ఎన్డీయే కూటమి నేతల భేటీ అనంతరం నాదెండ్ల మనోహర్, పివిఎన్ మాధవ్‌తో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పాలనా విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తాం మన్నారు. సంక్షేమ కార్యక్రమాలపై ఈనెల 9నతిరుపతిలో, పరిపాలనపై 12న అమరావతిలో, అభివృద్ధిపై 15న విశాఖపట్నంలో బహిరంగసభలు నిర్వహిస్తా మన్నారు. జిల్లాల అభివృద్ధిపైనా కార్యక్రమాలుచేపడతాం. దీనికి సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిర్వహించే కార్యక్రమాల్లో కేంద్ర మంత్రులు కూడా పాల్గొంటారని చెప్పారు. 24 నెలల పాలనలో చేపట్టిన 24 ప్రధాన కార్యక్రమాలతోపాటు పథకాలపై ప్రచారం చేస్తామని వివరించారు. ఈ కార్యాచరణ ద్వారా ప్రజల ఆశీస్సులను మరోసారి కోరతామన్నారు. జనసేన రాజ్యసభ అభ్యర్థి ఎవరనేది పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రకటిస్తారన్నారు.

## వారం - వర్జ్యం

**05-06-2026, శుక్రవారం**
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
పంచమి రా. 1.18, శ్రవణ పూర్తి
వర్జ్యం : ఉ.8.04-ఉ.9.50
దు.ఉ.8.10-ఉ.9.02,
2) మ.12.31-మ.1.23
శుభసమయం : ఉ.7.00-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబసభ్యుల విషయముల మీద మీ దృష్టిని కేంద్రీకరిస్తారు. ఉద్యోగులకు స్థానచలనం ఉంటుంది.

**వృషభం:** చర్చలకు, గోష్ఠులకు సహోద్యోగులతో కలిసి హాజరౌతారు. ఇతర భాషలపట్ల విదేశాలపట్ల ఆకర్షణ కలుగుతుంది.

**మిథునం:** అప్రయత్నంగా అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగ విద్యావకాశాలు లభిస్తాయి. ఆర్థికపరిస్థితి మెరుగవుతుంది.

**కర్కాటకం:** సన్నిహితుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది. కీలక వ్యవహారాలు పూర్తి చేస్తారు.

**సింహం:** కార్యాలయంలో ప్రతికూల వాతావరణం నెలకొంటుంది. షేర్లుభూముల క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కన్య :** వాహనాలు, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి విదేశీపర్యటనం.

**తుల :** ఋణాలు తీరే మార్గం దొరికినందుకు ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో స్వంతఆలోచనలు శ్రేయస్కరం.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు సోదరుల సహకారంతో పూర్తి చేస్తారు. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** కీలక వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**మకరం:** కొత్త పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది. వివాదాలకు దూరంగా ఉండండి. బంధువుల కలయిక ఉంటుంది.

**కుంభం:** ముఖ్యమైన పత్రాలు, వస్తువుల భద్రతపట్ల జాగ్రత్తలు వహించండి. కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతుంది.

**మీనం:** క్రయ విక్రయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం శ్రేయస్కరం. అకాలభోజనం, అలసట ఇబ్బంది కలిగిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎసిబి వలలో అటవీ అధికారి

## రూ. 2 లక్షల లంచం కేసు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల అటవీశాఖ కార్యాలయంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నిర్వహించిన ట్రాప్ ఆపరేషన్ స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటూ ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాం మొయినుద్దీన్ పట్టుబడటం అటవీశాఖ వర్గాల్లో సంచలనంగా మారింది. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం టేకు చెట్ల నరికివేతకు అనుమతి, రవాణా పర్మిట్ జారీ కోసం సంబంధిత అధికారి భారీగా రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే రూ.1 లక్ష తీసుకున్నారని, మిగిలిన మొత్తాన్ని రూ.80 వేలుగా తగ్గించి గురువారం మధ్యాహ్నం కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో స్వీకరిస్తుండగా ఏసీబీ కరీంనగర్ యూనిట్ అధికారి ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తమ అధికారుల సమన్వయంతో పక్కా ప్రణాళికతో వల పన్ని పట్టుకున్నారు. అధికారి కూర్చున్న టేబుల్ డ్రా నుంచి రూ.80 వేల కలుషిత లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అధికారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరుచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోంది. కొడిమ్యాల అటవీశాఖ కార్యాలయంలో చరిత్రలో తొలిసారి ఇలాంటి ఏసీబీ ట్రాప్ జరగడం అధికార వ్యవస్థలో పారదర్శకత, బాధ్యత, ప్రజా విశ్వాసంపై మరోసారి చర్చకు కారణమైంది. ప్రభుత్వ శాఖల్లో అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చిన ప్రతిసారి ప్రజల్లో పనులు చేయించుకోవాలంటే లంచం తప్పదా..అనే ప్రశ్న మళ్లీ ముందుకు వస్తోంది. ఏసీబీ అధికారులు ప్రజలకు సూచిస్తూ ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064 ద్వారా ఫిర్యాదు చేయాలని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ కోరారు.




గురువారం పంచాయతీ రాజ్ సాధించిన అవార్డులను సిఎం చంద్రబాబు సమక్షంలో ప్రదర్శిస్తున్న దృశ్యం

# పంచాయతీరాజ్ శాఖకు వచ్చిన కేంద్ర అవార్డులు కేబినెట్‌లో ప్రదర్శన

## డి. సిఎం పవన్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీరాజ్ శాఖ సాధిస్తున్న విజయాలపట్ల ఆ శాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను సిఎం చంద్రబాబునాయుడు అభినందించారు. మంత్రివర్గ భేటీలో పంచాయతీరాజ్ శాఖకు వచ్చిన కేంద్ర అవార్డులను ప్రదర్శించారు. ఈ క్రమంలో పవన్‌కల్యాణ్, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకించి కేంద్ర అవార్డులపై పవన్‌కల్యాణ్‌కు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.. అన్ని శాఖలు అత్యుత్తమ పనితీరు కనబరిచేందుకు ఈ అవార్డులను స్ఫూర్తిగా తీసుకోవాలని చంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అందజేస్తున్న సహకారంతో పంచాయతీరాజ్ శాఖ నిబద్ధతతో ముందుకు వెళ్తూ, మంచి ఫలితాలను సాధిస్తుందని ఈ సందర్భంగా డీసీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

# ఏడు దశల్లో 'సర్'

>> కేంద్రాలను ఏర్పాటు చేస్తారన్నారు. నాల్గవదశలో జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ముద్రిత, సాఫ్ట్ కాపీలను అందజేస్తారు. ఐదవ దశలో జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరిస్తారు. ఆరవదశలో వచ్చిన అభ్యర్థనలు, అభ్యంతరాలను విచారించి నిర్ణయాలు తీసుకోవడం. ఏడవ దశలో అన్ని ప్రక్రియలు పూర్తయ్యాక తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. గురువారం ఉదయం తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)-2026 కార్యక్రమం అమలుపై ఉప కార్యదర్శి సంజయ్ కుమార్, తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపడుతోందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉప కార్యదర్శి సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన 7 దశల అంశాలపై కార్యక్రమానికి హాజరైన వారికి పిపిటి ద్వారా వివరించారు.

ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, పరిశీలన, ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ఓటర్ల వివరాలు మాత్రమే జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. డూప్లికేట్ నమోదులు, అనర్హమైన మార్పులు లేదా వివరాల లోపాలు లేకుండా ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో ధృవీకరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు లేదా ఇతర వర్గాలు సమర్పించే సమాచారం విషయంలో స్వతంత్రంగా పరిశీలన చేపట్టి, అవసరమైతే సంబంధిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

పారదర్శకమైన, తప్పులేని ఓటరు జాబితాను రూపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. జూలై 14 నాటికి ఇంటింటి సర్వే పూర్తి చేసి సమగ్ర ముసాయిదా ఓటరు జాబితాను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఢిల్లీ నుంచి విచ్చేసి కార్యక్రమ పురోగతిని సమీక్షి ంచి సూచనలు సలహాలు తెలిపిన భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, ఉప కార్యదర్శి సంజయ్ కుమార్‌కి జిల్లా యంత్రాంగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల సంయుక్త కలెక్టర్లు ఆర్. గోవిందరావు, ఆదర్శ్ రాజేంద్రన్, శివ్ నారాయణ్ శర్మ, తిరుపతి, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాల రెవెన్యు అధికారులు, జి.నరసింహులు, విజయ్ కుమార్, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసియులో అగ్నిప్రమాదం

>> లోపల ఉన్న వారిని బయటకు తీసుకువచ్చారు. వీరిలో ఇద్దరు అక్కడే చనిపోయారు. మిగిలిన వారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి చనిపోయాడు. దీంతో మృతుల సంఖ్య మూడుకు చేరింది. ఇక, ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అగ్నిమాపక శాఖ అధికారి రామ్ నివాస్ పాండే మాట్లాడుతూ ఐసీయూ నుంచి 15 20 మందిని కాపాడామని, వారిలో ఇద్దరు అక్కడే చనిపోయారు. మిగిలిన వారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించాము. వారి ఆరోగ్య పరిస్థితి గురించి మాకు అప్‌డేట్ లేదని తెలిపారు. ఈ సంఘటనపై డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ సుబ్రత్ కుమార్ సేన్ మాట్లాడుతూ అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఐసీయూలో 13 మంది ఉన్నారు. సీసీయూలో మరి కొంతమంది ఉన్నారు. ఇప్పటి వరకు ముగ్గురు చనిపోయారు. దర్యాప్తు ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# రాజ్యసభకు బిజెపి అభ్యర్థులు వీరే

**న్యూఢిల్లీ, జూన్ 4:** రాజ్యసభ ఎన్నికలు, ఒడిశా ఉప ఎన్నికకు సంబంధించి బీజేపీ తన అభ్యర్థుల జాబితాను గురువారం ప్రకటించింది. మొత్తం 11 మంది అభ్యర్థులతో జాబితాను విడుదలచేసింది. రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎంపీ అభ్యర్థులుగా సతీశ్ పూనియా, అల్కా గుర్జర్, మధ్యప్రదేశ్ నుంచి తరుణ్ చుగ్, రజనీశ్ అగ్రవాల్, అరుణాచల్ ప్రదేశ్ నుంచి తాయ్ తాగాక్, మణిపూర్ నుంచి శారదా దేవిని బరిలోకి దింపింది. గుజరాత్ నుంచి రాజూభాయ్ శుక్లా, ముకేశ్‌భాయ్ రాఠ్వా, మాన్‌సింగ్ పర్మార్, జితేంద్రసింగ్, మేఘ్‌జీభాయ్ కంజారియా బరిలో నిలిచారు. ఇక ఒడిశా రాజ్యసభ ఉపఎన్నికలో దేబాశిష్ సామంతరాయ్‌ను రంగంలోకి దించింది. జూన్ 18న ఎగువ సభకు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

# నలుగురు చిన్నారుల మునక

>> చారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాలూకా సిఐ విజయ్ కృష్ణతో పాటు ఇతర అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రాష్ట్ర సామాజిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. వేసవి సెలవుల నేపథ్యంలో చిన్నారులు స్నేహితులతో కలిసి ఈత కోసం నీటి కుంట వద్దకు వెళ్లినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నీటి లోతు ఎక్కువగా ఉండటం, భద్రతా ఏర్పాట్లు లేకపోవడం ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఒకరిని కాపాడేందుకు మరొకరు ప్రయత్నించే క్రమంలో నలుగురూ నీటిలో చిక్కుకుని ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు. చిన్నారులు చదువుతున్న పాఠశాలల్లో విషాద వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు, సహవిద్యార్థులు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలోని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి చిన్నారులకు నివాళులర్పించాయి. పలువురు ప్రజాప్రతినిధులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదకరమైన నీటి కుంటలు, చెరువుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. చిన్నారులు ఒంటరిగా నీటి వనరుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ ఘటన చెరువుకొమ్ముపాలెం గ్రామంతో పాటు జిల్లావ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనపై స్పందించిన మంత్రి బాల వీరాంజనేయ స్వామిఒంగోలు నగర పరిధిలోని చెరువు కొమ్ముపాలెం వద్ద నీటి కుంటలో పడి నలుగురు చిన్నారులు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి స్పందించారు విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీతో మంత్రి మాట్లాడారు గాలింపు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

05-06Pg3exHMNWJQE.qxd:05-06Pg3exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-6-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 125 పేజీలు: 16 వెల: 6.50



తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు రాజ్యసభ సీటు 2లో

మహాకుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు 5లో


# కృష్ణా తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు



గురువారం ఉండవల్లిలో జరిగిన ఎన్డీయే కూటమి సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల, బిజెపి అధ్యక్షుడు మాధవ్

## టిడిపి - 3 జనసేన - 1

### రాజ్యసభ సీట్ల పంపకం

### త్వరలో పేర్లు ప్రకటన

### ఎన్డీయే సమావేశంలో నిర్ణయం

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ 3, జనసేన పార్టీ ఒక స్థానం కేటాయించాలని సిఎం చంద్రబాబు నేతృత్వంలో గురువారం సాయంత్రం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి ఎన్‌డిఎ కూటమిలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రెండేళ్లపాలనపై ఉమ్మడి కార్యాచరణ, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలో బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశం అనంతరం ఆయా పార్టీల నేతలు విలేకర్లతో >>2

### మంత్రిమండలి సమావేశంలో ఆమోదం

### ప్రభుత్వరంగ సంస్థలు, గురుకులాల్లో రిటైర్మెంట్ 62 యేళ్లకు పెంపు

### కొత్త ఏవియేషన్ పాలసీ, ఎక్సైజ్ పాలసీ మార్గదర్శకాలను ఆమోదించిన కేబినెట్

### అవయవ మార్పిడి చట్టం అమలుకు నిర్ణయం



గురువారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం దృశ్యం

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఏవియేషన్, ఉపాధి, మత్స్యరంగం, పోలవరం, పారిశ్రామికపార్కులు, పోర్టులు, పర్యాటకం వంటి అంశాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రిజర్వాయర్ల కేజ్ కల్చర్ పాలసీ 2025 ముసాయిదాను ఆమోదించింది. మద్దువలస, యేలేరు రిజర్వాయర్లలో ఫిషిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు కేజ్ కల్చర్ యూనిట్ల ఏర్పాటుకు కేబినెట్ అనుమతించింది. నేడు సిఎం చంద్రబాబు అధ్యక్షతన మూడు గంటల పాటు కేబినెట్ భేటీ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ పాలసీ2026కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేటాయించిన భూమి రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపునను ఆమోదించింది. మానవ అవయవ మార్పిడి చట్టం అమలుకు ఆర్డినెన్స్ జారీ చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. చీరాల, విశాఖపట్నంలో బీచ్ షాక్స్ ఏర్పాటుకు ఎక్సైజ్ పాలసీ మార్గదర్శకాలకు కేబినెట్ ఆమోదించింది. జలవనరుల శాఖలో పోలవరం సహా వివిధ ప్రాజెక్టుల పనులకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. అగ్రిగోల్డ్ తదితర డిపాజిటర్ల కేసుల పరిష్కారం కోసం 21 పోస్టుల మంజూరుకు >>2

## జూన్-4 చరిత్రలో మిగిలే రోజు

### మళ్లీ అభివృద్ధి బాటలో ముందుకు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో జూన్ 4, 2024 చిరస్థాయిగా నిలిచిపోయే రోజని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపించాలని ప్రజలు అపూర్వమైన తీర్పు ఇచ్చిన చారిత్రక దినానికి నేటితో రెండేళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఆ విజయం తమకు అధికారం కాదని, రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు అప్పగించిన మహోన్నత బాధ్యత అని సిఎం స్పష్టం చేశారు. ఆ బాధ్యతనుగౌరవిస్తూ ప్రతి క్షణం ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేబినెట్ భేటీలోను, ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో సిఎం చంద్రబాబు చర్చించారు. ప్రభుత్వం చేస్తున్న >>2

## వానలొచ్చేశాయ్..

### కేరళంలోకి రుతుపవనాలు ప్రవేశం

### రెండు రోజుల్లో రాయలసీమలోకి



**తిరువనంతపురం / న్యూఢిల్లీ, జూన్ 4:** ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు కేరళంలోకి అధికారికంగా ప్రవేశించాయి. దీంతో కేరళంలో విస్తృతంగా వర్షాలు కురుస్తుండగా, రానున్న రోజుల్లో ఇవి దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించనున్నాయి. దీంతో భారతదేశపు అత్యంత ముఖ్యమైన వర్షాకాలం ప్రారంభమైంది. >>2

## సిఎం పర్యావరణం స్పెషల్

### నేడు సైకిల్‌పై ప్రయాణించనున్న చంద్రబాబు



**విజయవాడ, జూన్4, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నేతలు, ఉద్యోగులు ఈ నెల 5న సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకోవాలని సిఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో పిలుపునిచ్చారు. పచ్చదనం పెంచేలా ప్రతీ ఒక్కరూ ఒక మొక్క నాటాలని సిఎం చంద్రబాబు కోరారు, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం. భూమి మన ఇల్లు.. ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన >>2

## ఎపికి 5 జాతీయ పంచాయతీ అవార్డులు

**విజయవాడ జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా శృంగవరానికి గుడ్ గవర్నెన్స్ అవార్డు రూ.కోటి నగదుబహుమతి దక్కింది. గుడ్ గవర్నెన్స్ విభాగంలో జాతీయ స్థాయిలో శృంగవరం గ్రామానికి మొదటిస్థానం లభించింది. ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో మొదటిస్థానం లభించింది. ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో తిరుపతి జిల్లా బొక్కసం పాలేనికి మొదటి స్థానంతో పాటు రూ.కోటి నగదు బహుమతి దక్కింది. పేదరిక నిర్మూలన విభాగంలో కడప జిల్లా చెమ్ముల్లపల్లికి రెండో స్థానంతోపాటు రూ.75 లక్షలునగదు బహుమతి లభించింది. స్వయం సమృద్ధి విభాగంలో ప్రకాశం జిల్లా గుండమాలకు మూడో స్థానం దక్కడంతోపాటు రూ.50 లక్షలు నగదు బహుమతి లభించింది. సుస్థిరాభివృద్ధి విభాగంలో కుప్పం మండలానికి మూడో స్థానంతో పాటు కోటి 50 లక్షలు నగదు బహుమతి దక్కింది.

# రాష్ట్రానికి ఇఎఫ్ స్టీల్ ప్లాంట్!

### సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో నోవోస్టల్-ఎం చైర్మన్ ఇవాన్ డెమ్చెంకోతో మంత్రి లోకేష్ చర్చలు

### వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో సమావేశం

### ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తిదారులకోసం వ్యవస్థీకృత రుణాలు అందించాలని లోకేష్ వినతి



గురువారం సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో నోవోస్టల్-ఎం, వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైన మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** రష్యాకు చెందిన ప్రముఖ మెటలర్జికల్ హోల్డింగ్ కంపెనీ నోవోస్టల్ - ఎం సంస్థ చైర్మన్ ఇవాన్ డెమ్చెంకోలతో ఐటి శాఖా మంత్రి లోకేష్ సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో కీలక సమావేశమయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూలతలను లోకేష్ ఆయనకు వివరించారు. రష్యాలో పర్యటిస్తున్న విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు. ఈ క్రమంలోనే తన మూడవ రోజు పర్యటనలో భాగంగా మెటలర్జికల్ హోల్డింగ్ కంపెనీ నోవోస్టల్ - ఎం సంస్థ చైర్మన్ ఇవాన్ డెమ్చెంకో భేటీ అయ్యారు దేశంలో వేగవంతమైన పర్యావరణ అనుమతులు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల మార్కెట్ మద్దతుతో భారత్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతోందని ఆయన పేర్కొన్నారు.

ఉన్నత శ్రేణి రీబార్, వైర్ రాడ్‌లను తయారుచేసే ఒక అత్యాధునిక ఇఎఫ్ స్టీల్ ప్లాంట్‌ను ఎపిలో నిర్మించాలని డెమ్చెంకోకు లోకేష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూలతలను లోకేష్ వివరించారు. దేశంలో వేగవంతమైన పర్యావరణ అనుమతులు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల మార్కెట్ మద్దతుతో భారత్ దూసుకుపోతోందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉన్నత శ్రేణి రీబార్, వైర్ రాడ్‌లను తయారుచేసే ఒక >>2

## పవన్‌పై వైఎస్ కేసులు పెట్టారా?

### ఆరోపణలు అసత్యం..

### పోలీసు అధికారికి లైడిటెక్టర్ టెస్ట్ చేయాలి..

### డి. సిఎంకు కెవిపి ఘాటు లేఖ

**విజయవాడ జూన్4 ప్రభాతవార్త ప్రతినిధి:** పవన్ కల్యాణ్‌కు కేవీపీ ఘాటు లేఖ రాశారు. కాంగ్రెస్ అనగానే వైఎస్ గుర్తొచ్చినందుకు ధన్యవాదాలు, వైఎస్సార్ విషయంలో మీ వ్యాఖ్యలను ఖండిస్తున్నా వైఎస్సార్‌కు వైసీపీకి ఎలాంటి సంబంధం లేదు. వైఎస్ సిఎంగా ఉన్నప్పుడు మీపై ఎలాంటి కేసులు పెట్టలేదు. వైఎస్ కేసులు పెట్టమన్నారన్న పోలీస్ అధికారికి లై డిటెక్టర్ టెస్ట్ చేయాలి. పోలీసు అధికారి చెప్పింది నిజమైతే సిఎం రిలీఫ్‌ఫండ్‌కు లేదా స్వచ్ఛంద సంస్థకు రూ.10 కోట్లు ఇస్తా. వైఎస్ చనిపోయిన 17 ఏళ్ల తర్వాత కూడా ఆయనపై ఆరోపణలు చేయడం అవివేకం తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ బలంగా ఉందని అన్నారు.

## బీహార్‌లోని ఆస్పత్రి ఐసియులో అగ్నిప్రమాదం

### ఐదుగురు మృతి, పలువురికి తీవ్రగాయాలు

**పాట్నా, జూన్ 4:** బీహార్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ఆస్పత్రి ఐసీయూలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా 20 మంది వరకూ తీవ్రంగా గాయ పడ్డారు. గురువారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ముజఫర్‌ఫూర్ జిల్లాలోని ఓ ఆస్పత్రి ఐసీయూలో గురువారం తెల్లవారుజామున 3.55 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో ఐసీయూలో 20 మంది దాకా పేషంట్లు ఉన్నారు. వారందరూ మంటల్లో చిక్కుకుపోయారు. ఆస్పత్రి సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. >>2



నీటికుంటవద్ద పరిస్థితిని పరిశీలిస్తున్న పోలీసులు, స్థానికులు

## నీటికుంటలో నలుగురు చిన్నారుల మునక

### ఒంగోలు పరిధిలోని చెరువుకొమ్ముపాలెం గ్రామంలో దుర్ఘటన

**ఒంగోలు క్రైమ్, జూన్ 4, ప్రభాతవార్త:** ఒంగోలు నగర పరిధిలోని చెరువుకొమ్ముపాలెం గ్రామంలో గురువారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కరేటి అభిరామ్ (14), కరేటి సుశాంత్ (12), పొదిలి చిన్ను (11), ఇల్లా దినేష్ (10) అనే నలుగురు చిన్నారులు సమీపంలోని నీటి కుంట వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి మృతి చెందారు. చిన్నారులు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. గాలింపు చేపట్టిన సమయంలో నీటికుంట ఒడ్డున వారిదుస్తులు, చెప్పులు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లు సంఘటనా స్థలానికి చేరుకుని విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. తొలుత అన్నదమ్ములు కరేటి అభిరామ్, కరేటి సుశాంత్ మృతదేహాలను వెలికితీయగా, అనంతరం పొదిలి చిన్ను, ఇల్లా దినేష్ మృతదేహాలను కూడా నీటి కుంటలో గుర్తించి బయటకు తీశారు. చిన్నారుల మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిం >>2

# ఏడు దశల్లో 'సర్'

### 14వ తేదీలోగా శిక్షణ కార్యక్రమాలు పూర్తి

### రెండో దశలో ఇంటింటి సర్వేలు

### మూడో దశలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

### ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ వెల్లడి



గురువారం తిరుపతిలో 'సర్' అమలుపై సమీక్ష నిర్వహిస్తున్న భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ తదితరులు

**తిరుపతి,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ తెలిపారు. ఎన్నికల సంఘం 2026 మే 14న 20 రాష్ట్రాల్లో ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రకటించిందన్నారు. ఈకార్యక్రమం మొత్తం ఏడుదశల్లో నిర్వహించబడు తుందన్నారు. మొదటిదశలో శిక్షణ కార్యక్రమాలు, ఫారాల ముద్రణ వంటి సన్నాహక చర్యలు చేపట్టి జూన్ 14 నాటికి పూర్తి చేయనున్నారని, రెండో దశలో బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఒలు) ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను సేకరిస్తారని, ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందిని బదిలీ చేయరాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. మూడో దశలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపడతారని, ఒక పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా కొత్త >>2


గాదె సాయికృష్ణను కోర్టులో హాజరు పర్చండి

హెబియస్ కార్పస్ పిటిషన్‌లో ఆదేశాలిచ్చిన హైకోర్టు 6లో

వార్త

క్షమించడం, క్షమాపణ పొందడం ఒకే నాణేనికి రెండు వైపులు. వాటి మధ్య సమన్వయం సాధించడమే ముఖ్యమైన కర్తవ్యం.

- న-ఇ. గిబ్బన్

# నిర్లక్ష్యానికి పరాకాష్ట!

దేశ రాజధాని ఢిల్లీలో మెడికల్ టూరిజానికి ఏమాత్రం భద్రత ఉండదని అనుమానించే దుర్ఘటనకు బుధవారం రాజధానిలో జరిగిన అగ్నిప్రమాదం 21 మంది ప్రాణాలను బలితీసుకోవడం సాక్షీభూతమైంది.'అభివృద్ధి, సాంకేతిక పురోగతి గురించి గర్వంగా మాట్లాడుకునే సమాజంలో ఇప్పటికీ ప్రాథమిక భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యమే ఇలాంటి దుర్ఘటనలకు కారణమవడం విచారకరం. దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లోని 'ఫ్లోరిష్ స్టే' అనే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ హోటల్‌లో బుధవారం ఉదయం 8:50 గంటలకు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గ్రౌండ్ ఫ్లోర్‌లోని 'లెమన్ గ్రీన్'రెస్టారెంట్ నుంచి మొద లైన మంటలు ఆరు అంతస్తులకు వ్యాపించాయి. ఎంతో మంది ప్రాణాలు సజీవ దహనమయ్యాయి. వారిలో ఎక్కువ మంది వైద్య సేవలు కోసం భారత్‌కు వచ్చిన విదేశీ అశ్రితులే. తీవ్రమైన మంటల మధ్యన భయంతో పైఅంతస్తు నుంచి కిందకు దూకుతున్న వీడియోలు అందరికీ ఎంతో హృదయ విదారకంగా అనిపించాయి. వారిని ఏ విధంగానూ రక్షించలేని పరిస్థితుల్లో ప్రత్యక్ష సాక్షులు కూడా విలవిల్లాడిపోయారు. ప్రమాద సమ యంలో లాడ్జిలో ఉన్న వారంతా గాఢనిద్రలో మునిగి ఉన్నందున మృత్యువునుంచి తప్పించుకోలేకపోయారు. ఈ ఘటనలో అనేక మంది పొగతో ఉక్కిరిబిక్కిరై మరణించగా, కొందరు ప్రాణాలను కాపాడుకోవడానికిభవనంపై అంతస్తుల నుంచి దూకాల్సిన పరిస్థితి ఏర్పడింది. అత్యవసర పరిస్థితుల్లో బయటపడేందుకు ఒక్క దారీ సరైనదిలేకపోవడం,ప్రత్యామ్నాయ మార్గమే ఏర్పాటులో లేకపోవడం, భవన యజమానులు భద్రతా నిబంధనలను పాటించకపోవడం, నిరంతర తనిఖీలలో లోపాలు ఉండటం వంటి అంశాలు ఈ విషాదానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. భవనానికి ఫైర్ డిపార్ట్‌మెంట్ అనుమతి లేదు. ఇన్‌హౌస్ ఫైర్ ఫైటింగ్ వ్యవస్థ లేదు. పై అంతస్తులకు ఒకేదారిలో సాధారణ మెట్లు నిర్మితం, ఒకే ప్రవేశ నిష్క్రమణ ద్వారం మాత్రమే. ప్రాథమిక నివేదికల ప్రకారం భవనంలో సరైన అగ్నిమాపకభద్రతా ఏర్పాట్లు లేకపోవడం, ఒకే ప్రవేశ నిష్క్రమణ మార్గం ఉండటం వంటి అంశాలు ప్రాణనష్టాన్ని పెంచినట్లు తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తులో భవనంలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు తగిన స్థాయిలో లేవని వెల్లడైంది. మృతుల్లో బంగ్లాదేశ్, నైజీరియా,మొజాంబిక్, లైబీరియా, తుర్క్‌మెనిస్తాన్ వాసులు ఉన్నారు. వారు దగ్గరలోని ఆస్పత్రిలో చికిత్స కోసం ఉండేవారు. అంటే ఈ ప్రాంతం 'మెడికల్ టూరిజం' కోసం వచ్చేవారికి ఆశ్రయం కల్పిస్తోందన్న జిజ్ఞాసఉంది. కానీ అక్కడ భద్రత శూన్యమనీ,అక్రమ నిర్మాణాలకు ఆశ్రయం ఇచ్చేవ్యవస్థలో మార్పురాకపోతే,మాలవియా నగర్‌లో ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరగవనే గ్యారంటీ ఏమీ లేదు. విచిత్రమే మిటంటే ఆ భవనానికి అగ్ని నుండి భద్రత కలిగించే ఒక్క జాగ్రత్త కూడా తీసుకోలేదు.మరి ఏలినవారు ఏమి చేస్తున్నారో. తిలపాపం తలో పిడికెడు అన్నట్లు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ వారి భాగస్వామ్యమూ ఈ హోటల్ అనుమతులలో నిర్లక్ష్యం ఉంది. ఆ హోటల్‌లో 20 గదులున్నాయి. కానీ కేవలం 6 గదులకు మాత్రమే అనుమతులున్నాయి. భవనయజమాని లోకేష్ బజాజ్‌ని అరెస్ట్ చేశారు. ఎంతోమంది బలైపోయిన ఒక సంఘటనలో భవన యజమానిని అరెస్ట్‌తోపోలీసుశాఖ, బాధ్యులైన ఇతర అధికారుల బాధ్యత తీరుతుందా.? ఇలాంటి ప్రమాదాల్లో ఒక అరెస్ట్ చేసేసి పోలీసులు చేతులుదులుపుకుంటారని మనకు తెలిసిందే.ఢిల్లీ అగ్నిప్రమాదం కేవలం ఒక ప్రమాదం కాదు, ఇది భద్రతా వ్యవస్థల్లో ఉన్న లోపాలపై ఒక హెచ్చరిక. పోయినప్రాణాలు తిరిగిరావు. అయితే వారి మరణాలు అధికారిక సమాజాన్ని తట్టి లేపాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, భద్రతపై రాజీ పడిన ప్రతి చోట మరో విషాదం పొంచి ఉందని ఈ ఘటన ప్రభుత్వాలకు గుర్తుచేస్తోంది. అగ్నిమాపకభద్రత నిబంధనలు ఉల్లంఘించే అన్ని గెస్ట్‌హౌస్‌లు, హోటళ్లను సీల్ చేయాలి. బాధ్యులపై ఢిల్లీ ప్రభుత్వం క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అన్ని వాణిజ్య భవనాలకు ఏటా ఫైర్ సేఫ్టీ ఆడిట్ చేయాలి. సర్టిఫికేట్ లేకపోతే కరెంట్ కట్, లైసెన్స్‌రద్దు. అంతస్తుల పైన ఉన్న ప్రతి భవనానికి కనీసం 2వైపులా మెట్లు, ఫైర్ ఎస్కేప్ తప్పనిసరి చేయాలి.లేకపోతే అనుమతినీయకుండా నిబంధాలను రూపొందించుకోవాలి.ఫైర్ ఆఫీసర్ అనుమతిలేకుండా హోటల్ నడిపితే యజమానితో పాటు సంబంధిత అధికారిని కూడా బాధ్యులను చేయాలి.ఢిల్లీ టూరిజం, ఆస్పత్రులు విదేశీ రోగులకు భద్రత చెక్‌లిస్ట్ ఇవ్వాలి. అన్ని గెస్ట్ హౌస్‌లలో ఆటోమేటిక్ స్ప్రింక్లర్, స్మోక్ డిటెక్టర్ తప్పనిసరి. నానోసెన్సార్ల ద్వారా రియల్‌టైమ్ మానిటరింగ్. షార్ట్ సర్క్యూట్‌లు, విద్యుత్ లోపాలు అనేకఅగ్నిప్రమాదాలకు కారణమవుతున్నందున నిరంతర తనిఖీలు అవసరం. భవనం భద్రతా నిబంధనలు పాటించకపోతే, అవి ముందుగానే గుర్తించాల్సిన బాధ్యత తనిఖీ అధికారులపై కూడా ఉంటుంది. ఫైర్ సేఫ్టీ తనిఖీలు క్రమం తప్పకుండా జరిగి ఉంటే ప్రమాదం తీవ్రత తగ్గే అవకాశం ఉండేది.దేశంలో అనేకప్రాంతాల్లో భవననియమాలు, అగ్నిమాపక నిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు తరచుగా వినిపిస్తుంటాయి. ఈ ఘటన కూడా అమలు లోపాలను బహిర్గతం చేసింది.



తరచూ అబద్ధాలు చెప్పినందువల్ల ఒక్కోసారి నిజం చెప్పి కూడా ఎదుటి వారిని నమ్మించలేని పరిస్థితి తెచ్చుకుంటాం.

- బైరన్



జ్ఞానం ఉపదేశాల వల్ల, ఉపన్యాసాలు వినడం వల్ల రాదు. అనుభవపూర్వకంగా మాత్రమే తెలిసేది.

- మార్షల్

## ప్రజావాక్కు



### పతనమవుతున్న విలువలు

మనదేశంలో వినోదమే ప్రధానంగా సాగే టీవీ ఛానళ్లలో ప్రసారం అయ్యేసీరియళ్లలో విలువలు పతనమవుతున్నాయి. దేశంలోని అన్ని భాషలలో వచ్చే సీరియళ్లు దాదాపుగా ఒకే మూస పద్ధతిలో ఉంటున్నాయి.ఈ సీరియళ్లు ప్రముఖంగా పగ, ప్రతీకారం,ఈర్ష్య, ద్వేషం, మోసం, దగా, కుయుక్తులు, కుట్రలు, హత్యలు, దొంగవేషాలు, నమ్మించి మోసగించటం వంటికథాంశాలతో ఊదరగొడుతున్నాయి.వృద్ధులు,మహిళలు,పనీపాట లేనివారు ఇత్యాది వర్గాలు వీరి టార్గెట్. ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరపి లేకుండా, ఆ ఛానల్ ఈ ఛానల్ అని లేకుండా అన్ని ఛానళ్లలో వినోదరంగం ప్రజలను టీవీలకు అతుక్కుపోయేంతగా బానిసలను చేస్తోంది.టీవీ సీరియళ్లలోని వివిధ భావోద్వేగాలు ప్రజలను ప్రభావితం చేస్తూ వారిని దుష్ట మార్గంలోకి లాగుతున్నాయి. ప్రజలు మానసిక రుగ్మతలు కలిగించే టీవీ సీరియళ్ల జోలికి పోకుండా పుస్తక పఠనమో లేక కొత్త అభిరుచులను పెంచుకుంటూ వాటిలో నిమగ్నమై సమాజానికి తోడ్పాటు కాగలగాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### ప్రైవేట్ విద్యా సంస్థలు ఆగడాలు

ఈ ఏడాది మా విద్యాసంస్థలో మీ సర్వీసులు కొనసాగించాలంటే ఒక్కొక్కరూ ఖచ్చితంగా 20అడ్మిషన్లు చేయాలి. లేదంటే మీ సేవలు మాకు అవసరం లేదు అని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఆయా యాజమాన్యాలు లక్ష్యాలు నిర్దేశిస్తున్నాయని ప్రచారం కొనసాగుతుంది. దీంతో గ్రామాల్లో అడ్మిషన్ల వేటమొదలైంది.మా స్కూల్‌లో కాలేజీలో చేర్పించండి. మీ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతాం. ఫీజు రాయితీలు కూడా కల్పించి నాణ్యమైన విద్య నందిస్తామంటూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకాలేజీల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం వేస్తున్నారు.

- కె. సతీష్, వరంగల్‌జిల్లా

### ఖాళీ సీట్లను భర్తీ చేయాలి

గురుకులాల్లో పనిచేస్తున్నలెక్చరర్స్,టీచర్స్,నాన్ టీచింగ్ స్టాఫ్, పిల్లలకు కూడా గురుకులాల్లో మిగిలిన సీటు, ఖాళీ సీట్లు భర్తీ చేయాలి. ప్రతి గురుకులం ప్రతి తరగతిలో సంవత్సరం మొత్తం సీట్లు మిగిలి ఉంటున్నాయి. వృథాగా ఉండే కంటే గురుకులాల్లో పని చేస్తున్న వారి పిల్లలకు ఇవ్వాలి.ఈసంవత్సరం మొత్తం భర్తీ చేయాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### శిశు అక్రమ విక్రయాలు

రెండు తెలుగు రాష్ట్రాలలో దత్తత పేరిట యధేచ్ఛగా సాగుతున్న శిశు విక్రయాలను అడ్డుకోవడం అత్యవసర సామాజిక బాధ్యతగా మారింది. ఇటీవలి కాలంలో వెలుగుచూస్తున్న అక్రమ దత్తతలు,మధ్యవర్తుల మోసాలు,అంతరాష్ట్ర శిశు విక్రయ ముఠాల ఉదంతాలు ఈ సమస్య తీవ్రతకు అద్దం పడుతున్నాయి.సంతానం లేని దంపతుల ఆరాటాన్ని, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని దళారులు రూ.లక్షల్లో వ్యాపారం చేస్తున్నారు. సాంకేతికతను వాడుకుంటూ రహస్య సంప్రదింపుల ద్వారా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు.పిల్లల దత్తతకు చట్టబద్ధమైన మార్గం ఒక్కటే. కేంద్ర ప్రభుత్వ సంస్థ కారా మహిళా, శిశుసంక్షేమ శాఖల ద్వారానే ఈ ప్రక్రియ జరగాలి. అక్రమ దత్తతలను అనుమతిస్తే బాలల అక్రమ రవాణా విపరీతంగా పెరిగిపోతుందని అత్యున్నతన్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఈ ముఠాల ఆటకట్టించడానికి ప్రభుత్వాలు, పోలీస్ యంత్రాంగం, ఫెర్టిలిటీ కేంద్రాలు, అంగన్వాడీలు సమన్వయంతో పనిచేయాలి. ప్రైవేటు ఆసుపత్రులలో జనన రికార్డులను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద కేసు లపై గట్టి నిఘా పెట్టాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### జీతాలలో కోత విధించాలి

ఈ మధ్య కొన్ని ఐటీ దిగ్గజ సంస్థలు సైతం తమకు లాభాలు తగ్గిపోతున్నాయని వేల మంది ఐటీ ఉద్యోగుల్ని ఆగమేఘాల మీద తొలగించి వేస్తున్నాయి. వారికి తగిన పరిహారం కూడా చెల్లిస్తున్నామని సంస్థలు ప్రకటిస్తున్నాయిగాని, సంవత్సరాల తరబడి ఆ కంపెనీ వృద్ధికి సేవచేసి జీవితంలో స్థిరపడుతున్న వేళయుజ్ అండ్‌త్రో అన్నవిధంగా వున్న పళంగా వారి ఉద్యోగాలు తొలగించటం అన్యాయం.గొప్పలకోసం పెద్ద వేతనాలు ఇస్తున్న ఈ సంస్థలు తమ నష్టాలను తొలగించుకోవాలని భావిస్తే ఉద్యోగులను తొలగించే బదులు వారి వేతనాలపై కోత విధించవచ్చు.

- టి. సాంబశివరావు, గుంటూరు

### గందరగోళానికి గురి చేయొద్దు

ఇటీవల ప్రతి విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడం సర్వసాధారణమైపోయింది.నూతన పెన్షన్లు, దరఖాస్తులు అంటూ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినప్పటికీ మీసేవ, నెట్ సేవ సెంటర్లు ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తూ గందరగోళానికి గురి చేస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి విధానాలను అరికట్టితేనె మేలు జరిగే అవకాశం.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# తరుముతున్న పర్యావరణ సంక్షోభం!

**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అభివృద్ధిని కేవలం ఆర్థిక వృద్ధిగా చూడలేదు. ఆయన దృష్టిలో అభివృద్ధి అంటే సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ అని చెప్పారు. అడవులను కోల్పోయేది ఎక్కువగా గిరిజన సమాజాలే. లాభాలు పొందేది ప్రధానంగా పెద్ద పెట్టుబడిదారులు.ఈ అసమానత అంబేద్కర్ ఊహించిన ప్రజాస్వామ్య అభివృద్ధి నమూనాకు విరుద్ధం. అభివృద్ధి అవసరమే కానీ ప్రకృతిని నాశనం చేసే అభివృద్ధి చివరికి సమాజాన్నే నాశనం చేస్తుంది. కార్పొరేట్ పెట్టుబడులు రావాలి, పరిశ్రమలు రావాలి, ఉద్యోగాలు పెరగాలి. అయితే ఇవన్నీ ప్రకృతి పరిరక్షణ, గిరిజన హక్కులు,పర్యావరణ న్యాయం అనే మూడు సూత్రాలపై ఆధారపడి ఉండాలి. పర్యావరణ సంక్షోభం అనేది చెట్లకొరత సమస్య కాదు, అది రాజకీయ సంకల్పం, కార్పొరేట్‌ల బాధ్యత, ప్రజల అవగాహన, యువత చైతన్యం, భవిష్యత్ తరాల మనుగడకు సంబంధించిన సమస్య.**




డాక్టర్ ఎ. భాగ్యరాజ్

ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచం పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. పాఠశాలల్లో మొక్కలు నాటడం, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రమాణాలు చేయడం, రాజకీయ నాయకులు ఫోటోలు దిగడం, కంపెనీలు ప్రకటనలు విడుదల చేయడం వంటి ఆర్భాటాలతో జరుగుతున్నాయి. అయితే దేశంలో పర్యావరణం నిజంగా రక్షించబడుతోందా? అని చూస్తే దేశంలో వాయుకాలుష్యం పెరుగుతోంది, నదులు, సరస్సు లు కలుషితమవుతున్నాయి. క్రమంగా అడవులు తగ్గుతున్నా యి, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి, వాతావరణ మార్పుల కారణంగా తీవ్ర ఉష్ణోగ్రతలు, వరదలు,కరవులు, అకాల వర్షాలు పెరుగుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ నేడు ప్రకృతి సమస్య కాదు. ఇది దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక, ఆరోగ్య, జాతీయ భద్రత సమస్యగా మారింది. భారతదేశం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభం ప్రము ఖంగా, భారత్ గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేని వేడి తరంగాలను ఎదుర్కొంటోంది. ఢిల్లీ, రాజస్థాన్ ప్రాంతాల్లో 50 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి, ప్రతి సంవత్సరం వేలాదిమంది వడదెబ్బలతో బాధపడుతున్నారు, వ్యవసాయ దిగుబడులు తగ్గిపోతున్నాయి. భారత్ ప్రపంచ జనాభాలో 18 శాతం కలిగి ఉన్నా, ప్రపంచ మంచినీటి వనరుల్లో కేవలం 4 శాతం మాత్రమే ఉంది. ఇప్పటికేఅనేక నగరాలలో నీళ్లలేని పరిస్థితిని చూస్తున్నాము. పలు అధ్యయనాల ప్రకారం 2030 నాటికి మరింత ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నాయి. ఇక వాయు కాలుష్యానికి వస్తే ప్రపంచంలో అత్యధిక కాలుష్య నగరాల జాబితాలో అనేక భారత నగరాలు ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా రాజకీయ నాయకుల పాత్రని చుస్తే ప్రతి ఎన్నికల సమయంలో అభివృద్ధి పేరుతో భారీ ప్రాజెక్టులు ప్రకటిస్తారు. కానీ ఎన్ని ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సక్రమంగా తీసుకుంటున్నారు? ఎన్ని అడవులు నాశనం అవుతున్నాయి? ఎన్ని నదులు పారిశ్రామిక కాలుష్యానికి బలవుతున్నాయి? ఇలా చూస్తుంటే చాలా సందర్భాల్లో రాజకీయ వ్యవస్థకు పర్యావరణం కంటే తక్షణ ఎన్నికల లాభాలే ముఖ్యమవుతున్నాయి. ప్రస్తుతం అండమాన్, నికోబార్ దీవులలో అడవుల విధ్వంసానికి ప్రధాన కారణం, వివాదాస్పదమైన రూ. 72,000-81,000 కోట్ల 'గ్రేట్ నికోబార్ ఐలాండ్ ప్రాజెక్టు' ఈ భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టు 160 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఇది రాబోయే రెండు దశాబ్దాలలో, దీని కారణంగా సుమారు 7 నుండి 10 లక్షల చెట్లు నరికివేయబడతాయని అంచనా. అలానే ఛత్తీస్గఢ్, మణిపూర్ రాష్ట్రాలలో కూడా అటవీ ప్రాంతం గనులకోసం కనుమరుగుకాబోతున్నాయి. పర్యావరణ పరిరక్షణ కంటే 'వ్యాపారం చేసే సౌలభ్యం'కు ప్రాధాన్యతనిచ్చినందుకు, ముసాయిదా పర్యావరణ ప్రభావ అంచనా (ఈ.ఐ.ఏ) నోటిఫికేషన్ 2020 పర్యావరణవేత్తలు పౌరసమాజం నుండి తీవ్రవిమర్శలను ఎదుర్కొంది. ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ రాజకీయాలు అభివృద్ధి పేరుతో విధ్వంసము సృష్టిస్తోంది. ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ రాజకీయాలు అభివృద్ధి పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నాయి.





కార్పొరేట్ రంగం ఆర్థికాభి వృద్ధి దేశానికీ అవసరం. కానీ నియంత్రణ లేకుండా జరిగే అభివృద్ధి పర్యావరణానికి ముప్పుగా మారుతుంది. ప్రధానంగా గనుల తవ్వకాలు, అడవుల విధ్వంసం,గిరిజనుల నిర్వా సనం, భూగర్భ జలాల కలుషితం, పారిశ్రామిక కాలుష్యం, నదుల్లో వ్యర్థాల విడుదల చేయడం, భూమిని,గాలిని కలుషితం చేస్తున్నారు. అనేక కంపెనీలు 'గ్రీన్, సస్టైనబుల్'అనే ప్రచారం చేస్తాయి. కానీ వాస్తవంలో అధిక కర్బనఉద్గారాలు విడుదల చేయడం, అధిక నీటి వినియోగం, ప్లాస్టిక్‌వ్యర్థాలు ఇలా కొనసాగుతూనే ఉంటాయి. నేటి జెన్ జి (భవిష్యత్తు తరం) అంటే 1997-2012 మధ్య జన్మించిన వారు,భారత జనాభాలో కీలక శక్తి వారే. భవిష్యత్ ఓటర్లు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విధాన నిర్ణేతలు వారే. సోషల్ మీడియా ద్వారా పర్యావరణ అవగాహనను, ప్రజా ఒత్తిడిని, సమా చార వ్యాప్తి వేగంగా చేయగలరు.వినియోగదారులు ఏ ఉత్పత్తులు కొనాలి? ఏ కంపెనీలను బహిష్కరించాలి? అనేది భవిష్యత్తు తరం నిర్ణయించగలదు. ఉదాహరణకు కాక్రోచ్ పార్టీ సోషల్ మీడియాలో చేసిన సవాలునుచూశాం. భవిష్యత్తులో యువత పర్యావరణ విధానాలను వాతావరణ చర్యలను ప్రభావితం చేయగల స్థితికి రావాలి. చాలామంది యువత డి.పిలు మార్చడం, హ్యాష్ట్యాగ్ పోస్టులు పెట్టడం వరకే పరిమితం అవుతున్నారు. కానీ అసలు అవసరం ఏమిటంటే స్థానిక ఉద్యమాలు, చెరువుల పరిరక్షణ, చెట్ల సంరక్షణ, సమాచార హక్కువినియోగం, ప్రజా సమస్యల్లో, విచారణలో పాల్గొనడం అవసరం. భారత రాజ్యాంగం ఆర్టికల్ 48ఎ ప్రకారం రాష్ట్రం పర్యావరణాన్ని రక్షించాలి. ఆర్టికల్ 51ఎ(జి)ప్రకారం ప్రతి పౌరుడు ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత కలిగి ఉంటాడు.అంటే పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. ప్రజలరాజ్యాంగ విధి కూడా. అభివృద్ధి, పర్యావరణంపై చర్చ సందర్భాలలో అభివృద్ధి కావాలంటే కొంత పర్యావరణ నష్టంతప్పదుఅనేది కొంత వరకు నిజం. కానీ సరైన ప్రశ్న ఏంటంటే ఏ అభివృద్ధి? ఎవరి కోసం? ఎంత నష్టం? ఒక పరిశ్రమ 1000 ఉద్యోగాలు ఇస్తే, లక్షల మందికి నీటిసమస్య తెస్తే, ఆరోగ్య సమస్యలు తెస్తే,అది నిజమైన అభివృద్ధి కాదనిప్రశ్నించాలి. 2047 నాటికీ భారతదేశంలో ఇప్పటిలాగే కొనసాగితే నీటి కొరత, తీవ్ర ఉష్ణోగ్రతలు,ఆహారసంక్షోభం, కాలుష్య వ్యాధులు పెరుగుతాయి. దేశం సుస్థిరమైనఅభివృద్ధి కోసం పునరుత్పాదక ఇంధనం, వర్షపు నీటిసంరక్షణ, పట్టణ ప్రణాళిక, అడవుల విస్తరణ వైపువెళితే గ్రీన్ ఉద్యోగాలుపెరుగుతాయి. మనదేశంలో పర్యావరణ రక్షణకు పర్యావరణ నేరాలకుకఠిన శిక్షలు విధించడం, అడవుల సంరక్షణకు రాజకీయ ప్రమేయం లేకుండా స్వతంత్ర కమిషన్ ఏర్పాటుచేయడం, కాలుష్య పరిశ్రమలపై కఠిన నియంత్రణ, పర్యావరణ డేటాను ప్రజలకు అందుబాటు ఉంచడం, పాఠశాలల్లో పర్యావరణ విద్యను ఆచరణాత్మకంగా చెయ్యడం,యువతకు గ్రీన్ వాలంటీర్ కార్యక్రమాలు స్థానిక సంస్థలకు అధిక అధికారాలు ఇవ్వడం, క్లైమేట్ బడ్జెట్ ప్రవేశపెట్టడం, పాశ్చాత్య దేశాలలో లాగా సమాజంలో సామూహిక సేవలు పెంచి, సామాజిక పర్యావరణ స్పృహను పెంచడం అవసరం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభివృద్ధిని కేవలం ఆర్థిక వృద్ధిగా చూడలేదు. ఆయన దృష్టిలో అభివృద్ధి అంటే సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ అని చెప్పారు. అడవులను కోల్పోయేది ఎక్కువగా గిరిజన సమాజాలే. లాభాలు పొందేది ప్రధానంగా పెద్ద పెట్టుబడిదారులు.ఈ అసమానత అంబేద్కర్ ఊహించినప్రజాస్వామ్య అభివృద్ధి నమూనాకు విరుద్ధం. అభివృద్ధి అవసరమే కానీ ప్రకృతిని నాశనం చేసే అభివృద్ధి చివరికి సమాజాన్నే నాశనం చేస్తుంది. కార్పొరేట్ పెట్టుబడులు రావాలి, పరిశ్రమలు రావాలి, ఉద్యోగాలు పెరగాలి. అయితే ఇవన్నీ ప్రకృతి పరిరక్షణ, గిరిజన హక్కులు,పర్యావరణ న్యాయం అనే మూడు సూత్రాలపై ఆధారపడిఉండాలి. పర్యావరణ సంక్షోభంఅనేది చెట్ల కొరత సమస్య కాదు,అది రాజకీయ సంకల్పం, కార్పొ

# తెలంగాణలో మరో విస్మృత యోధుడు



కొదాటి ప్రదీప్

'తెలంగాణ షైనింగ్" అనే పదం ఈరోజు హైదరాబాద్లో ఎక్కడ చూసినా కనిపిస్తుంది. అయితే, ఈ దక్షిణ భారత నగరంలోని 70 లక్షల జనాభాలో చాలా మందికి, ఈ ప్రాం తానికి రాష్ట్ర హోదా అంత సులభం గా రాలేదనే విషయం మసకబారిపోయింది. 1960 చివరి దశలో, 1970 ప్రారంభంలో చదువులు పూర్తిచేసిన హైదరాబాద్ యువతకు 'తెలంగాణ ఆందోళన ఇప్పటికీ గుర్తుండే ఉంటుంది. ఆ కాలంలో ఉపవాస దీక్షలు,హింస, పోలీసుల కాల్పులు ఎన్నో ప్రాణాలను బలితీసుకున్నాయి. అప్పటి ప్రజాదరణ పొందిన నేత ఎం. చెన్నారెడ్డి పేరు కాలక్రమేణా ప్రజల మదిలో మసకబారిపోయినా, తెలం గాణ ప్రజల అసంతృప్తి మాత్రం ఆగలేదు. ప్రత్యేక తెలం గాణ కోసం ఉన్న న్యాయమైన డిమాండ్ ఎంతోకాలం కలగానే మిగిలింది. 2000లో ఉద్యమం మళ్లీ ఊపందుకున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రం 2014జూన్లోనే నిజమైంది. ప్రత్యేక తెలంగాణ కోసం దశాబ్దాలపాటు సాగిన పోరాటానికి అనేకప్రముఖుల పేర్లు అనుబంధమయ్యాయి.అయితే, అందులో ఒక ముఖ్యమైన పేరు మాత్రం విస్మరించబడింది దివంగత ఎం. కమాలుద్దీన్ అహ్మద్.తెలంగాణ ఆర్థిక వెనుకబాటుతనాన్ని మొదటగా ప్రస్తావించిన స్వరాల్లో ఆయన ఒకరు.రాజకీయ కేంద్రంగా ఉన్న హైదరాబాద్ నుంచిఉద్యమం నడిపిన చాలామందికి భిన్నంగా, కమాలుద్దీన్‌గ్రామీణ తెలంగాణ మట్టిలో పెరిగిన వ్యక్తి. అదే ఆయనకుప్రజలతో బలమైన అనుబంధాన్ని ఇచ్చింది. 1960 ప్రారంభంనుంచి 1990 వరకు కమాలుద్దీన్ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేశారు. ఆయన 1962,1967లో తెలియాల్ జనగామ నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1980, 1989, 1991-96 మధ్య వరంగల్/హన్మకొండ నుంచి ఎంపీగా సేవలందించారు. అనంతరం కేంద్రంలో పౌర సరఫరాలు, ప్రజాపంపిణీ శాఖల సహాయ మంత్రిగా, అలాగే వాణిజ్య శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. 1985-89 మధ్య నాఫెడ్ చైర్మన్గా ఉన్నప్పుడు, స్థానిక సమస్యలకు కేంద్ర స్థాయిలో ప్రాధాన్యం కల్పించారు. 1994లో అప్పటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితుల య్యారు. తెలంగాణ ఎండబారిన భూములకు సాగునీటి ప్రాజెక్టులపై కమాలుద్దీన్ ప్రత్యేక దృష్టి పెట్టారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ద్వారా కరీంనగర్ వరంగల్ ప్రాంతం పచ్చదనాన్ని సంత రించుకోవడంలో ఆయన కృషి ఎంతో ఉంది. అత్యంత ముఖ్యంగా, భారత స్వాతంత్ర్య 50వ వార్షికోత్సవ సందర్భంగా 1997సెప్టెంబర్ 1న లోక్‌సభలో జరిగిన చర్చల్లో, 'నిజమైన తెలంగాణ' వెనుకబాటుతనాన్ని కమాలుద్దీన్ బలంగా ప్రస్తావించారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతంతో పోలిస్తే తెలంగాణ ఎలా అన్యాయానికిగురైందో వివరించారు. ఇది అవకాశవాది రాజకీయ నాయకుడి స్వరం కాదు. తెలంగాణ నేల కొడుకుది. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రత్యేక తెలంగాణ కోసం పిలుపునివ్వడానికిదాదాపు పదేళ్ల ముందే ఆయన ఈ స్వరాన్ని వినిపించారు.అయితే, పార్లమెంటులో చేసిన ఆ బహిరంగ ప్రస్తావన ఆయనకు చేదు అనుభవాలను తెచ్చింది. తెలంగాణ కోసం పోరాడిన చరిత్రలో ఆయన పాత్రను గుర్తించకపోవడమే కాకుండా, ఆయనను అవమానించే ప్రయత్నాలు జరిగాయి. 1997 తర్వాత ఆయనకు దగ్గరగా ఉన్నఅనేకమంది సహచరులు, మిత్రులు ఆయనను దూరం పెట్టారు. చాలామంది ప్రత్యేక తెలంగాణ వ్యతిరేక వాదనకు మద్దతు పలికారు.1998/99 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓటమి ఈ నిరాశకు ప్రతిబింబం. సన్నిహితుల ప్రవర్తనతో తీవ్రంగా కలత చెందిన కమాలుద్దిన్ రాజకీయాల నుంచి ముందుగానే విరమణ చేశారు. తెలంగాణలో ఆయనకు తగిన గుర్తింపు తగ్గినా, 2001లో ఆయన ప్రణాళికా సంఘం సభ్యుడయ్యారు. రాజకీయ దూరదృష్టితో పాటు, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో పాండిత్యం కలిగిన పండితుడిగా కూడా ఆయన పేరు పొందారు. ఆయన సరళ స్వభావం రాజకీయ వర్గాలన్నింటికీ ఆయనను దగ్గర చేసింది.మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి ఆయనను 2002-04 మధ్య సౌదీ అరేబియాకు భారత రాయబారిగా నియమించారు. తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ఇలాంటి నాయకుడికి జరిగిన అన్యాయం మాటల్లో చెప్పలేనిది. కీర్తి రావలసిన చోట దక్కకపోవడం సాధారణమే అయినా, ఇంతటి సేవ చేసిన నాయకుడిని చరిత్ర నుంచి చెరిపేయాలనే ప్రయత్నం మాత్రం కక్షసాధింపుగా భావించాల్సిందే. 2018 సెప్టెంబర్లో కమాలుద్దీన్ మరణించినప్పుడు జరిగిన ఘటన మరింత బాధాకరం. హైదరాబాద్లో ఆయనకురాష్ట్ర అంత్యక్రియలు నిర్వహించలేదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి జీవితాంతం పోరాడిన నేతకు కనీస గౌరవం కూడా ఇవ్వలేదు. మరింత విచారకరం ఏమిటంటే, ఈ నిర్లక్ష్యం పెద్దగా ఎవరినీ కదిలించలేదు. ఇప్పుడు తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఈ సమయంలో, కమాలుద్దీన్ అహ్మద్‌కు తగిన గౌరవం,గుర్తింపు ఇవ్వడానికి మంచి అవ కాశం ఉంది. తెలంగాణ ఉద్యమ చరిత్ర ఆయన పేరు లేకుండా అసంపూర్ణంగానే మిగులుతుంది. ప్రాంతీయ గుర్తింపు



ఎం. కమాలుద్దీన్ అహ్మద్

# ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్న యుద్ధాలు

ఫిరోజ్ ఖాన్

అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు కేవలం రెండు దేశాల మధ్య ఘర్షణగా మాత్రమే కాకుండా, ప్రపంచ శక్తి సమీకరణాలను ప్రభావితం చేసే కీలక పరిణామంగా మారుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం, మధ్యప్రాచ్య అస్థిరత, ఇండోపసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న పోటీ వంటి అంశాల మధ్య ఈ పరిణామాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికా తన సాంకేతిక ఆధిక్యంతో ఆధిపత్యం సాధిస్తుందని భావించినప్పటికీ, ఇరాన్ అనుసరిస్తున్న వ్యూహాలు పరిస్థితులను క్లిష్టతరం చేస్తున్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. అమెరికా సైన్యం గర్వకారణంగా భావించే స్టెల్త్ ఫైటర్ జెట్ల సామర్థ్యం ఈ ఘర్షణలో చర్చనీయాంశంగా మారింది. కొన్ని అంతర్జాతీయ నివేదికల ప్రకారం, ఇరాన్ తన వద్ద ఉన్న పాత తరహా క్షిపణి వ్యవస్థలతో కూడిన వ్యూహాల ద్వారా స్టెల్త్ టెక్నాలజీకి సవాళ్లు విసురుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్లు వంటి ప్రత్యా మ్నాయ గుర్తింపు పద్ధతుల ప్రాముఖ్యత పెరుగుతోందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. అయితే, ఇలాంటి సంఘటన లపై అధికారిక ధృవీకరణలు పరిమితంగానే అందుబాటులో ఉన్నాయి.అయినప్పటికీ, స్టెల్త్ టెక్నాలజీ పూర్తిగా అజేయం కాదన్న అభిప్రాయం రక్షణ వర్గాల్లో వినిపిస్తోంది. ఇరాన్ తన పరిమిత వనరులతో కూడిన సమన్వయ వ్యూహాల ద్వారా అమెరికా వైమానిక ఆధిపత్యాన్ని సవాలు చేస్తోం దన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలు భవి ష్యత్తులో వైమానిక యుద్ధ స్వరూపం మారే అవకాశాన్ని సూచిస్తున్నాయి.ఆధునిక యుద్ధాల్లో మానసిక ఒత్తిడి కూడా ఒక కీలక ఆయుధంగా మారుతోంది. 'డర్టీ బాంబ్' వంటి ముప్పుల గురించి వినిపించే హెచ్చరికలు ప్రత్యర్థి సేనలపై భయాన్ని సృష్టించగలవని నిపుణులు భావిస్తున్నారు. ఇవి వాస్తవ వినియోగం కంటే వ్యూహాత్మక ఒత్తిడిని పెంచే సాధనాలుగా పరిగణించబడతాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవడం మరింత క్లిష్టంగా మారుతుంది. రక్షణ వ్యవస్థలు ఈ తరహా ముప్పులను ఎదుర్కొనేందుకు



సిద్ధంగా ఉన్నప్పటికీ, పూర్తిస్థాయిలో అడ్డుకోవడం సవాలుగా మారుతుందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భయం కూడా యుద్ధ వ్యూహంలో భాగమవుతున్నట్లు కనిపిస్తోంది. ఇరాన్ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పబడుతున్న హైపర్‌సోనిక్ క్షిపణి వ్యవస్థలు ప్రపంచ రక్షణ రంగంలో చర్చకు దారితీస్తున్నాయి. ఈ క్షిపణులు అధిక వేగంతో ప్రయాణిస్తూ లక్ష్యానికి చేరుకునే సమయంలో దిశ మార్చుకునే సామర్థ్యం కలిగి ఉంటాయని నివేదికలు సూచి స్తున్నాయి. అమెరికా రక్షణ వ్యవస్థలు ఈ తరహా సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో కొత్త పరిస్థితులను ఎదుర్కొంటున్నా యని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పూర్తిస్థాయి సమర్థతపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. వేగం, మెన్యువరబిలిటీ కలయిక భవిష్యత్తు యుద్ధాల్లో కీలకంగా మారుతుందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. పరిణామాలు ప్రపంచ రక్షణ వ్యూహాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఆధునిక యుద్ధాల్లో ఆర్థిక అంశం కీలకంగా మారు తోంది. కొన్ని ప్రాథమిక అంచనాల ప్రకారం,తక్కువ ఖర్చు తో రూపొందించే డ్రోన్లు, క్షిపణులు ఖరీదైన రక్షణ వ్యవ స్థలకు సవాళ్లు విసురుతున్నాయి. అధిక వ్యయంతో కూడిన ఇంటర్‌సెప్టర్ మిస్సైళ్లను ఉపయోగించి తక్కువ విలువ గల లక్ష్యాలను అడ్డుకోవాల్సిన పరిస్థితి ఆర్థిక ఒత్తిడిని పెంచు తోందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఇరాన్ అనుసరిస్తున్న తక్కువ ఖర్చు, గరిష్ట ప్రభావం వ్యూహం ఈ సందర్భంలో ప్రాధాన్యం పొందుతోందని నిపుణులు చెబుతున్నారు. గల్ఫ్ ప్రాంతంలోని పరిణామాలు అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయని నివేదికలు సూచి స్తున్నాయి. అయినప్పటికీ, ఖచ్చిత గణాంకాలు అధికారికం గా వెలువడే వరకు అంచనాలను జాగ్రత్తగా పరిగణించాల్సి ఉంటుంది. యుద్ధం ఇప్పుడు కేవలం సైనిక పోరాటమే కాకుండా ఆర్థిక పోటీగా కూడా మారుతోంది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు యుద్ధాలు కేవలం సైనిక శక్తి తోనే నిర్ణయించబడవని స్పష్టంగా సూచిస్తున్నాయి. వ్యూహా త్మక చాతుర్యం, మానసిక ప్రభావం, ఆర్థిక సమర్థత కలిసి ఫలితా లను ప్రభావితం చేస్తున్నాయి. ఇరాన్ తన వ్యూహాలతో కొంత మేర పైచేయి సాధించిందన్న అభిప్రాయం

# తిరుమల సమాచారం



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.20 లక్షలు విరాళం

తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:
ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న అన్నప్రసాదం ట్రస్ట్‌కు గురువారం రూ.20లక్షలు విరాళాలందాయి. హైదరాబాద్‌కు చెందిన దాతల్లు సంజయ్ బాబు రూ.10 లక్షలు, హోమి పెట్స్ అధినేత హర్షవర్ధన్ బాబు మరో రూ.10 లక్షలు విరాళంగా అందించారు. విరాళ చెక్కులను తిరుమలలో టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. శ్రీవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు



## టిటిడి ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.20 లక్షలు విరాళం


**తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రాణరక్షక వైద్యసేవలు అందిస్తున్న వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన శ్రీకాంత్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి పల్లమాల సుధాకర్, కులశేఖర్ ఇద్దరూ రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళానికి సంబంధించిన డిడిని తిరుమలలో గురువారం దాతలు టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడుకు అందించారు. సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకుని టిటిడి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఉదారంగా విరాళం అందించడంతో దాతను అభినందించారు. తిరుపతికి చెందిన బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులు రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆయన మనవరాలు కుప్పాల దర్శన పేరుతో అందించిన ఈ విరాళానికి సంబంధించిన డిడిని తిరుమలలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి గురువారం అందించారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ చిన్నారి దర్శనను ఆశీర్వదించి, సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకుని టిటిడి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఉదారంగా విరాళం అందించిన కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులను అభినందించారు. టిటిడి చేపడుతున్న వైద్య, మానవతా సేవలకు భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం మరెందరికో ప్రాణదానంగా నిలుస్తోందన్నారు.



## 26నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకం

తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:
నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్ మాసంలో జ్యేష్టా నక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారు కవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు ఈనెల 26వ తేదీ మంగళవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు.ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవ రోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 28వ తేదీ గురువారం విశేష పూజలు, అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారు కవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్ నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## తిరుమలలో కర్ణాటక విశ్రాంతి గృహాల సముదాయాలకు గౌరవాధ్యక్షుడుగా దివాకర్‌రెడ్డి



తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:
టిటిడి బోర్డు సభ్యుడు, తుడ చైర్మన్ సి.దివాకర్‌రెడ్డిని తిరుమలలోని కర్ణాటక గెస్ట్ హౌస్, కర్ణాటక కళ్యాణ మండపాల సముదాయాల ఉద్యోగస్తులు కలిశారు. జనసేన పార్టీ నాయకుడు కిరణ్ రాయల్‌తో కలిసి వెళ్లిన ఉద్యోగులు, తుడా చైర్మన్‌కి పుష్పగుచ్ఛం అందించారు. తిరుమలలోని కర్ణాటక గెస్ట్ హౌస్ కళ్యాణ మండపాలకు సంబంధించిన ఉద్యోగస్తుల నివాస సముదాయాలకు, ఉద్యోగ సంఘానికి గౌరవాధ్యక్షుడుగా వ్యవహరించాలని దివాకర్ రెడ్డిని కోరారు. తమకు అండగా ఉంటూ, ఉద్యోగుల సంక్షేమానికి తమ సము దాయం అభివృద్ధికి తగిన సహకారం అందించాలని ఈ సందర్భంగా వాళ్ళు తుడా చైర్మన్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక గెస్ట్ హౌస్ కళ్యాణ మండపాల ఉద్యోగస్తులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంకు సిఎం చంద్రబాబు నివాళి

విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:
ప్రముఖ గాయకుడు, పద్మవిభూషణ్ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. "తన మధుర గాత్రంతో కోట్లాది మంది హృదయాలను గెలుచుకుని, సంగీత ప్రపంచానికి స్వరాభిషేకం చేసిన ఆయన చిరస్మరణీయుడు. తెలుగు భాష ఉన్నంతకాలం ఆయన జీవించే ఉంటారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన పాడిన వేలాది పాటల రూపంలో ఎప్పటికీ మన గుండెల్లో జీవించే ఉంటారు. ఆ గాన గంధర్వుడికి మరొక్క మారు నివాళి అర్పిస్తున్నాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ పోస్టులో పేర్కొన్నారు.

# మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం

- తక్షణమే పుష్కరాల ఏర్పాట్లకు దేవాదాయ శాఖ బ్లూప్రింట్ సిద్ధం చేయాలి
- ఆరు జిల్లాల్లో నది పరీవాహక ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం
- మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- అధికారులకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిశానిర్దేశం



విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:
రానున్న గోదావరి పుష్కరాలను దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచే విధంగా, మహా కుంభమేళా తరహాలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ విభాగ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పుష్కరాల నిర్వహణకు సంబంధించిన సమగ్ర బ్లూప్రింట్‌ను అత్యవసరంగా సిద్ధం చేసి ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల కోసం చేపట్టాల్సిన అన్ని అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల్లోని పుష్కర ఘాట్ల నిర్మాణపు పనులు, మరమ్మతులు, విస్తరణ, పరిశుభ్రత, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధం, భక్తుల వసతి, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. త్వరలోనే ఆయా జిల్లాల కలెక్టర్లు, స్థానిక శాసనసభ్యులు, సంబంధిత అధికారులతో కలిసి పుష్కర ఘాట్లను స్వయంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. ఆరు జిల్లాల దేవాదాయ శాఖ అధికారులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని ఆలయాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో స్థానిక శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు సాంప్రదాయ, ఆధ్యాత్మిక సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు పిండప్రదాన కార్యక్రమాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆనం సూచించారు. ఇందుకు అవసరమైన వేద పండితులు, అర్చకులు, బ్రాహ్మణుల సంఖ్యపై అంచనాలు రూపొందించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

అలాగే శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆరు జిల్లాల్లోని ఆలయాల నిర్మాణం, అభివృద్ధికి సంబంధించి స్థానిక శాసనసభ్యుల నుంచి ప్రతిపాదనలు స్వీకరించి వాటిని ప్రాధాన్యత ఆధారంగా అమలు చేయాలని సూచించారు.

గోదావరి నది రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్న మంత్రి, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మరియు అధికారులతో త్వరలో సమావేశమై పరస్పర సహకారంతో ఉభయ రాష్ట్రాల్లో గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పుష్కరాల నిర్వహణలో పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, రోడ్లు భవనాలు, విద్యుత్, పర్యాటక తదితర శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ మహత్తర ఆధ్యాత్మిక వేడుకలను విజయవంతం చేయడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రతి నెలా గోదావరి పుష్కరాల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. చేపడుతున్న పనుల పురోగతిపై అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

గోదావరి పుష్కరాలు రాష్ట్ర ప్రతిష్టకు అద్దం పట్టే మహత్తర ఆధ్యాత్మిక ఉత్సవంగా నిలిచేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతోందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి హరిజవహర్ లాల్, దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, రాష్ట్ర దేవాలయ పరిపాలన సంస్థ (శిక్షణ సంస్థ) ముక్తేశ్వరరావు, అదునపు కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్, దేవదాయ చీఫ్ ఇంజనీర్ శేఖర్, దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా నివారణపై దృష్టి

**ఎన్‌సి, ఎస్‌టి చైర్మన్ అంతర్‌సింగ్ ఆర్య**





విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త:
గిరిజన ప్రాంతాల్లో తీవ్రంగా ఉన్న సికిల్‌సెల్ అనీమియా నివారణపై ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ (ఎన్‌సిఎస్‌టి) చైర్మన్ అంతర్‌సింగ్ ఆర్య తెలిపారు. గురువారం విజయవాడలోని ఓహోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ తనతోపాటు కమీషన్ సభ్యులు రాష్ట్రంలోని పలు గిరిజన ప్రాంతాల్లో పర్యటించి సంక్షేమ కార్యక్రమాల అమలు, రాజ్యాంగపరమైన రక్షణలు, ఉద్యోగుల సమస్యలపై ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. గిరిజనుల హక్కులను పరిరక్షించటం, అభివృద్ధి సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయటం లక్ష్యంగా తాము పర్యటనలు చేసినట్లు పేర్కొన్నారు. సమీక్షలకు ముందు మూడురోజులపాటు రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో పర్యటించి ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా గిరిజన ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు, ప్రజలతో సమావేశం అయినట్లు వివరించారు. గిరిజన ప్రాంతాల్లో తీవ్రంగా ఉన్న సికిల్‌సెల్ అనీమియా నివారణకు అవగాహనా సదస్సులు నిర్వహించటంతోపాటు, కళాశాలల్లో విద్యార్థులతో యువసంవాద్ కర్యాక్రమాలు నిర్వహిస్తూ యువతలో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాము సేకరించిన ప్రజాభిప్రాయాలను సమగ్ర నివేదిక రూపంలో ముఖ్యమంత్రికి అందచేస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి అధ్యక్షతన జరుగబోయే రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో గిరిజనుల సమస్యలు, పెసా చట్టం అమలు, సికిల్‌సెల్ అనీమియా నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చిస్తామని చైర్మన్ అంతర్‌సింగ్ ఆర్య తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి యం.యం.నాయక్, డైరెక్టర్ భార్గవి, కమీషన్ సభ్యులు జటోతు హుస్సేన్, నిరుపమ్ చక్మా, కమీషన్ కార్యదర్శి ప్రశాంతకుమార్‌సింగ్, డైరెక్టర్ డాక్టర్ పి.కళ్యాణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 'నవచేతన' బాల్యారంభ అభివృద్ధి స్క్రీనింగ్ షురూ!

**ప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**తొలి 1,000 రోజులు చిన్నారి భవిష్యత్తును నిర్ణయించే స్వర్ణావకాశం : మంత్రి సంధ్యారాణి**



విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:
ప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాల్యారంభ అభివృద్ధి, అభివృద్ధి స్క్రీనింగ్‌పై రాష్ట్రవ్యాప్త సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ, గర్భధారణ నుండి రెండేళ్ల వయస్సు వరకు ఉండే తొలి 1,000 రోజులు చిన్నారి జీవితంలో అత్యంత కీలకమైన కాలమని పేర్కొన్నారు. ఈ సమయంలో పిల్లల మెదడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రతి సెకనుకు దాదాపు 10 లక్షల న్యూరల్ కనెక్షన్లు ఏర్పడతాయని తెలిపారు. పిల్లల మెదడు అభివృద్ధిలో 80శాతం మూడు సంవత్సరాల వయస్సులోపు, 90శాతం ఆరు సంవత్సరాల వయస్సులోపు పూర్తవుతుందని వివరించారు. ప్రారంభ సంవత్సరాల్లో అందే పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, స్పందనాత్మక సంరక్షణ, ప్రారంభ అభ్యసన అవకాశాలు, భద్రత, ప్రేరణ పిల్లల భవిష్యత్తు విద్య, ఆరోగ్యం, ఉత్పాదకత, శ్రేయస్సుపై గణనీయ మైన ప్రభావం చూపుతాయని మంత్రి పేర్కొ న్నారు. బాలల అభివృద్ధిలో ఆలస్యాలను ముందుగానే గుర్తించి సకాలంలో జోక్యాలు చేపట్టేందుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంగా "నవచేతన" అనే మొబైల్ ఆధారిత అభివృద్ధి స్క్రీనింగ్ సాధనాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సాధనం 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల అభివృద్ధిని అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. నవచేతన వేదిక ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలలో స్థూల చలన నైపుణ్యాలు, సూక్ష్మ చలన నైపుణ్యాలు, భాషా అభివృద్ధి, జ్ఞానవికాసం, సామాజిక-భావోద్వేగ అభివృద్ధి వంటి ఐదు ప్రధాన అభివృద్ధి రంగాలను వ్యవస్థీకృతంగా పరిశీలించగలరని తెలిపారు. దీని ద్వారా అదనపు మద్దతు లేదా ముందస్తు జోక్య సేవలు అవసరమయ్యే పిల్లలను త్వరగా గుర్తించవచ్చని చెప్పారు. "ప్రతి చిన్నారి విలువైనవాడు" అనే నమ్మకంతో ప్రభుత్వం బాల్యారంభ అభివృద్ధిలో పెట్టుబడి పెడుతోందని, నవచేతన కార్యక్రమం ద్వారా అభివృద్ధి సంబంధిత సమస్యలు ఉన్న ఏ చిన్నారి కూడా గుర్తించబడకుండా మిగలకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. "పిల్లలే మన గొప్ప సంపద. తొలి 1,000 రోజులు జీవితంలో ఒక్కసారి మాత్రమే వస్తాయి. ఈ రోజు ముందస్తు గుర్తింపు, పోషణాత్మక సంరక్షణ, తల్లిదండ్రుల సాధికారతలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆరోగ్యవంతమైన, బలమైన, అభివృద్ధి చెందిన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి పునాది వేస్తున్నాము" అని మంత్రి గుమ్మిడి

# తిరుమలలో తరుముకొస్తున్న నీటి సమస్య!

**తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లు 90రోజులకు సరిపడే నీటి నిల్వలు**



తిరుమలలోని గోగర్భమ్ డ్యామ్ తాజా పరిస్థితి

తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి
కలియుగ వైకుంఠం తిరుమలకు ప్రతి రోజూ లక్షమంది వరకు భక్తుల తాకిడి.. పెరిగిన నీటి వినియోగం... వెరసి వర్షాభావ పరిస్థితులతో తిరుమలలోని జలాశయాల్లో 90 రోజులకు సరిపడే నీరునిల్వ ఉంది. ఇప్పుడు వేసవితో బాటు భక్తుల సంఖ్య కూడా పెరగడంతో వర్షాలు కురవకపోతే రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే ప్రభావం ఉందనేది తెలుస్తోంది. ప్రతిరోజూ కొండపై 45 లక్షల గ్యాలన్ల వరకు నీరు వినియోగిస్తున్నారు. ఇందులో 18లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాల డ్యామ్‌ల నుండి లభ్యమవుతుండగా మిగిలిన నీరు చంద్రగిరిలోని కల్యాణిడ్యామ్ నుండి సరఫరా అవుతోంది. తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాల్లో 14,304లక్షల గ్యాలన్ల నీటిసామర్థ్యం కాగా ప్రస్తుతం నాలుగువేల లక్షల గ్యాలన్లనీరు పైగామాత్రమే అందుబాటులో ఉంది. ఈ నీరు కేవలం 90 రోజులు మాత్రమే అవసరాలకు సరిపోతుందనేది టిటిడి వర్గాల సమాచారం. వరుణదేవుడు దయతో వర్షాలు కురవకపోతే తాగునీటికి ప్రత్యామ్నాయ పరిస్థితులపై ఆలోచన చేయాల్సిన అవసరం వస్తోంది.

**వర్షాభావ పరిస్థితుల్లోనే వెదుక్కుంటారా!?:**
నిత్యం లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమల క్షేత్రానికి నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం బాలాజీ రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు తయారుచేసి పనులు మొదలుపెట్టినా 2019లో మళ్ళీ ఆగిపోవడంతో "బాలాజీ రిజర్వాయర్" కలగానే మారింది. నాలుగుసంవత్సరాల క్రిందట తిరుమలలో నీటి సమస్య ఎదురైనపుడు బాలాజీ రిజర్వాయర్ నిర్మాణంపై గత ఐదేళ్ళలో అప్పటి టిటిడి పాలకమండలి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, అప్పటి తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, ఈ రిజర్వాయర్ పనులు వేగవంతం చేయడానికి సుముఖత చూపారు. అయితే పనులు మాత్రం చేపట్టలేదు. 2019లోనే బాలాజీ రిజర్వాయర్ పరిస్థితిని టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రభుత్వ నీటిపారుదల శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా 1టిఎంసి నీటిని తిరుమల తాగు నీటి అవసరాలకు వినియోగించుకోవాలనేది బాలాజీ రిజర్వాయర్ ప్రధానమని భావించారు. అయితే దీనికి గ్రహణం వీడలేదు. తిరుమలలో తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు, పాపవినాశనం 697.14అడుగులు, ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యం. రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు.

ఈ రెండు జలాశయాల్లో పసుపుధార 2,833లక్షల గ్యాలన్ల నీటి సామర్థ్యం, కుమారధార తీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం. అడపాదడపా వర్షాలు కురిసినా నీరు చేరలేదు.

# రైతులకు నూతన బిటి పత్తి విత్తనాలు

- విత్తన వ్యయాన్ని తగ్గించి అధిక దిగుబడులు అందించే సరికొత్త పత్తి రకం
- ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలకు మంత్రి అభినందనలు

విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:
ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఆంగ్రూ) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన నూతన బీటీ పత్తి రకం 'లాం బీజీ టూ2208 (ఆదిత్య బీజీ 2)' విత్తనాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించి రైతులకు పంపిణీ చేశారు. విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంగ్రూ ఉపకులపతి డా. పాలడుగు వెంకట సత్యనారాయణతో కలిసి మంత్రి ఈ విత్తనాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రైతులు ప్రతి సంవత్సరం ప్రైవేట్ కంపెనీల నుంచి అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు చేపడుతున్న పరిశోధనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. పత్తి విత్తనాల్లో కల్తీ సమస్యల వల్ల రైతులు నష్టపోతున్న నేపథ్యంలో, ఆంగ్రూ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ఈ నూతన రకం రైతులకు భరోసానిచ్చేలా ఉందన్నారు. బీటీ సాంకేతికతపై పేటెంట్ హక్కులు ముగిసిన అనంతరం సుమారు తొమ్మిదేళ్లపాటు శాస్త్రీయ పరిశోధనలు, అఖిల భారత స్థాయి పరీక్షలు నిర్వహించి ఈ రకాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. జాతీయ విత్తన విడుదల కమిటీ ఆమోదంతో విడుదలైన ఈ రకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగంలో అభివృద్ధి చేసిన తొలి బీటీ పత్తి రకం కావడం గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా సాగుకు అనుకూలంగా ఈ రకాన్ని సిఫారసు చేసినట్లు తెలిపారు.

# మన బడి పిలుస్తోంది.. మనబడి గెలుస్తోంది

- పాట ఆవిష్కరించిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్

విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "బడి పిలుస్తోంది" ప్రవేశాల ప్రచార కార్యక్రమంలో భాగంగా రూపొందించిన "మనబడి పిలుస్తోంది" పాటను కమిషనరేట్లో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ విద్య, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, విద్యా రంగంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న పలు సంస్కరణలను ఈ పాట ద్వారా ప్రజల్లోకి చేరేలా చక్కగా వివరించారని కమిషనర్ ఈ పాటను రాసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు చల్ల మధుసూదనరావుని, పనిచేసిన బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా కార్యక్రమాలు, విద్యా ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలల సంక్షేమం, బాలల వికాసానికి సంబంధించిన అన్ని కార్యక్రమాల్లో కమిషన్ తనవంతు పాత్ర పోషిస్తుందని చెప్పారు. విద్యా మంత్రి ఓఎస్డీ ఆకుల వెంకటరమణ, విద్యాశాఖ అధికారులు, సాంకేతిక బృంద సభ్యులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం. 28/2026-27 తేది: 30.05.2026
అనకాపల్లి (R&B) డివిజన్‌లో 01 పని కొరకు రూ.4.86 లక్షల మొత్తానికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్‌లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ కొరకు తేది: 05.06.2026 మ.3.00గం. నుండి 08.06.2026 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అనకాపల్లి.
DIPR.NO. 20539/CL/ADVT/1/1/2022-23 తేది: 04.06.2026




GOVERNMENT OF INDIA
MINISTRY OF STATISTICS & PROGRAMME IMPLEMENTATION
NATIONAL STATISTICS OFFICE (FIELD OPERATIONS DIVISION)
OFFICE ACCOMMODATION REQUIRED
Accommodation is required for the Sub-Regional Office, NSO (FOD) for immediate occupancy at a centrally located area within the **Greater Visakhapatnam Municipal Corporation** limits on a rental basis. **The required area is 4000 Square Feet, including non-functional utilities like Toilets, Corridors, etc. The internal partitioning shall be carried out by the party/ owner.** The age of the building must be clearly indicated in the proposal. The premises should also have adequate parking facilities and essential amenities.
Interested parties are requested to submit their offers within **30 (thirty) days** from the date of publication of this advertisement to **the Assistant Director, NSO (FOD), D.No. 39-27-3/2/4, Sri Yaduvamsi Complex, Marripalem, Visakhapatnam-530018** with full details such as approved plan copy, copy of Property Tax paid, quoting minimum acceptable rent with an undertaking to accept the rent assessed by Central Public Works Department or rent quoted by the party whichever is lower.
Dated: 05.06.2026
Phone No. 08912550466
Mobile No. 9490452328, 9618224639
Email: fodsro.vsp@gmail.com
(P. Rajasekhar)
Assistant Director
SRO- Visakhapatnam

5-6Pg6exHMNWJQE.qxd:5-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:23 AM Page 1



# మహానాడు నిర్వహణలో కోవూరు అగ్రస్థానం



కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**కోవూరు (నెల్లూరు), జూన్ 4 ప్రభాతవార్త:** మహానాడు కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా కోవూరు నియోజకవర్గానికి ప్రథమస్థానం వచ్చిందని, ఇందుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు ఐటిడిపి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని టిడిపి కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ మహానాడులో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, ప్రతి కుటుంబంలోని మహిళలను స్థానిక సంస్థలకు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా ఆమె పార్టీ నాయకులను పిలుపు నిచ్చారు. రెండు రోజుల పాటు జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమంలో 20 లక్షల పైగా పాల్గొని టిడిపి సత్తా చాటారన్నారు. 33 సంవత్సరాలుగా కదలిక లేని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో కదలిక తీసుకు వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ, పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో కంపెనీ రావడం జరిగిందన్నారు. మొత్తం 13 వేల కోట్ల రూపాయలతో రానున్న రోజుల్లో పరిశ్రమలు రానున్నాయన్నారు. కోవూరు నియోజకవర్గంలో 600 కోట్లతో రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా మరో 10 కోట్లు పనులు మంజూరు అయ్యాయని, త్వరలో వాటితో అభివృద్ధి కార్యక్రమా లను చేపట్టడం జరుగుతుందన్నారు. టిడిపిలో కార్యకర్తనే అధినేత అన్నారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతూనే ఉన్నాయన్నారు. అసలు వెన్నుపోటు కార్యక్రమాన్ని ఎందుకుచేస్తున్నారో ప్రతిపక్ష పార్టీకే తెలియదన్నారు. ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి ప్రస్తుతం ప్రజల మెప్పు పొందేందుకు ఇటువంటి నాటకాలు ఆడుతున్నారన్నారు. 16 వేల మందికి పైగా నిరుద్యోగ యువతకు డిఎస్సీ ద్వారా ఉపాధి కల్పిస్తే దానిని కూడా మోసం అని చెప్పడం ఆ పార్టీకే తగుదన్నారు.

**ఎస్ఐఆర్‌పై ప్రత్యేక దృష్టి:** కోవూరు నియోజకవర్గంలో ఈనెల 14నుండి ఎస్ఐఆర్ కార్యక్రమంపై బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందజేస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకుని నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లు సమిష్టిగా ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు. ఎక్కడ కూడా దొంగ ఓట్లు ఉండడానికి వీలు లేదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఇంటింటికీవెళ్లి ఓటర్లను వ్యక్తిగతంగా పరిశీలించాలని పిలుపునిచ్చారు. కోవూరు నియోజకవర్గంలో 324 పోలింగ్ బూత్ ఏజెంట్లు తప్పనిసరిగా ఈ ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన ఛైర్మన్ ఆశోక్‌రెడ్డి, మాజీ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కాటంరెడ్డి కృష్ణారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పార్టీ నేతలు సీహెచ్ పెంచలయ్య, శ్రీనివాసులు నాయుడు, బాల రవి, రాధాకృష్ణ, ఎన్. వెంకట్, సుధాకర్, మాజీ సర్పంచ్‌విజయ, ఆదాల శివారెడ్డి, సుబ్బానాయుడు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# పాత కక్షలతో యువకులపై బీర్ బాటిళ్లతో దాడి

● 10 మంది నిందితుల అరెస్ట్

**నెల్లూరు (క్రైం), జూన్ 4 ప్రభాతవార్త:** పాత కక్షల నేపథ్యంలో ఒక యువకులను అంతమొందించాలనే ఉద్దేశంతో సమూహం గా ఏర్పడి, బీర్ బాటిళ్లతో తల, శరీరంపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేసును పోలీసులు ఛేదించారు. ఈ హత్యాప్రయత్నం కేసుకు సంబంధించి 10 మంది నిందితు లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘట నకు సంబంధించిన వివరాలను గురువారం రూరల్ డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి వెల్లడించారు. కుడితిపాలెం గ్రామానికి చెందిన షేక్. నాగూర్ బాబు అనే యువకుడు 2024లో స్నైలీ అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే, ఆమె 2025లో ఆత్మహత్య చేసుకోగా, ఆ విషయమై నాగూర్ బాబుపై కేసు నమో దైంది. ఆ తర్వాత అతను బెయిల్‌పై విడుద లయ్యాడు. అప్పటి నుండి స్నైలీ సోదరులైన మనూరి బన్నీ, మనూరి చక్రిలు నాగూర్ బాబుపై కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల రెండో తేదీ రాత్రి నాగూర్ బాబు తన సోదరుడు షఫీతో కలిసి ఇందుకూరు పేట మండలం, ముదివర్తిపాలెం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమానికి వెళ్లి తిరిగొస్తూ, శివాలయం సమీపంలోని పెన్నా నది ఒడ్డుకు వెళ్లారు. అక్కడ అప్పటికే పొంచివున్న నింది తులు నాగూర్ బాబును హత్య చేయాలనే ఉద్దేశంతో బీర్ బాటిళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అడ్డుకోబోయిన అతని సోదరుడు షఫీపై కూడా దాడి చేశారు. షఫీ గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు రావడం గమనించి నిందితులు బైక్‌లపై పరారయ్యా రు. ప్రస్తుతం బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి సోద రుడు షఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇందు కూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల ఆదేశాలమేరకు, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సాంకేతిక ఆధారాలు, సమా చార సేకరణతో నిందితులను గుర్తించారు. గురువారం మధ్యాహ్నం 3.00 గంటలకు నెల్లూరు రూరల్ మండలం, కొత్తూరు అంబాపురం ట్రెడ్కో గృహసముదాయాల సమీపంలో 10 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. మనూరి బన్నీ, మనూరి చక్రి, బందారు మహేష్ బాబు, పార్వతాల కార్తీక్, పాపకారి నాని, పోలేపల్లి జశ్వంత్, పచ్చిగళ్ల భాను, కొమ్మూరు వెంకట ద్వారక శైలేష్, జక్కుల మణికంఠ, షేక్ సలాలు అరెస్ట్ వారిలో ఉన్నారు. నేరానికి ఉపయోగించిన 3 మోటారు బైకులు, 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే వారిపై, వ్యక్తిగత కక్షలతో హింసాత్మక మార్గాల్లో వివాదాలను పరిష్కరించుకోవాలని చూసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అటువంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని నెల్లూరు జిల్లా పోలీసులు స్పష్టం చేశారు.





# ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్టు

● రూ.38 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం: డిఎస్పీ వెంకటనారాయణ వెల్లడి

**చిత్తూరు, జూన్ 4 ప్రభాతవార్త:** చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు 38 లక్షల రూపాయల బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో గురువారం డిఎస్పీ వెంకట నారాయణ విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరులోని మిట్టూరు ప్రాంతంలోని ఓ ఇంట్లో జరిగిన భారీ దొంగతనం కేసును వన్‌టౌన్ పోలీసులు విజయవంతంగా చేధించి ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి రూ.38 లక్షల విలువైన బంగారు, వెండి నగలను స్వాధీనం చేసుకున్నారన్నారు. మిట్టూరులోని ఎన్‌పి గౌతమ్ కిరణ్ ఇంట్లో సభ్యులు ఎవరులేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను దొంగలించుకెళ్ళారన్నారు. ఈ కేసుకు సంబంధించి తన ఆధ్వర్యంలో టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పద్దతుల్లో దర్యాప్తు న్విహించారన్నారు. నేరస్థలంలో లభించిన సాక్ష్యాధారాలు, సాంకేతిక సమాచారం, ఇతర ఆధారాల విశ్లేషణ ద్వారా తమిళనాడు రాష్ట్రంకు చెందిన పెరుమాళ్ళకృష్ణ అలియాస్ పి.కృష్ణ, అతని కుమారుడు కృష్ణ సంతోష్‌కుమార్‌లు ఈ దొంగతనంకు పాల్పడినట్లు గుర్తించడం జరిగిందన్నారు. చిత్తూరు నగరంలోని కట్టమంచి ప్రాంతంలో నిందితులు వున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో గురువారం వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు విచారిస్తే నిందితులు నేరంను అంగీకరించడంతో వారి నుండి రూ.28 లక్షల విలువైన బంగారు నగలు, రూ.10 లక్షల విలువైన 3.75 కిలోల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారన్నారు. పోలీసుల దర్యాప్తులో నిందితులు తాళాలు వేసిన ఇళ్ళను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. వీరిపై కర్నాటక రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 17 కేసులు, తిరుపతి పరిసరాల్లో 3 కేసులు నమోదైనట్లు డిఎస్పీ వెంకట నారాయణ వెల్లడించారు. ఈ కేసు చేధించడంలో ప్రతిభ కనబరచిన వన్‌టౌన్ ఎస్ఐ కె.శివశంకర్, ఎఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, పోలీసు సిబ్బందిని డిఎస్పీ వెంకట నారాయణ అభినందిస్తూ రివార్డులు ప్రకటించారు.

## అదుపుతప్పిన ఐచర్... డివైడర్‌ను దాటి కారును ఢీ

# ఆగివున్న లారీని ఢీకొట్టిన మరో లారీ

● ఒకరు దుర్మరణం.. ఇద్దరికి తీవ్రగాయాలు







**చంద్రగిరి, జూన్ 4 ప్రభాతవార్త:** నిద్రలేమితో వాహనాన్ని నడిపి మరో వ్యక్తి ప్రాణాలను హరించిన దుర్ఘటన బుధవారం అర్ధరాత్రి తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఐతేపల్లి సమీపంలో చోటుచుకున్నది. వివరాలను పరి శీలిస్తే విజయవాడ నుండి బెంగుళూరుకు వెళు తున్న ఐచర్ (మినీలారీ) వాహనం డ్రైవర్ నాగేశ్వర్‌రావు(50) పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారి ఐతేపల్లి సమీపంలో నిద్రలేమి, అతివేగం కారణంగా వాహనాన్ని అదుపు చేయలేని దుస్థితిలో డివైడర్‌ను అధిగ మించి అటువైపు ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బెంగళూరు నుండి తిరుపతి వస్తున్న జీవకోనకు చెందిన కారు డ్రైవర్ రాజ్‌కుమార్(35), కారులోని వెంకటేష్ నాయుడు(52) తీవ్ర గాయాలపాలయ్యారు. అదేవిధంగా ఐచర్ డ్రైవర్ తన వాహనంలో చిక్కుకుపోయి తీవ్రగాయాల పాలయ్యాడు. ఈ ప్రమాదంతో వాహనాలు ఆగిపోయిన నేపథ్యంలో వేగంగా వచ్చిన లారీ ఆగివున్న మరో లారీని ఢీకొట్టింది. దీంతో వరుసగా వాహనాలు ముందున్న వాహనాలను ఢీకొట్టాయి. ప్రమాద సమాచారం అందుకున్న ఎస్ఐ మురళీమోహన్, ఇతర సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని ప్రమాదానికి గురైన కారులోని, ప్రమాదానికి కారణమైన లారీలలోని క్షతగాత్రు లను స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించారు. యుద్ధప్రాతిపదికన క్రేన్ తెప్పించి ప్రమాదానికి గురైన వాహనాలను రోడ్డుపై తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. 108 ద్వారా తిరుపతి రుయాకు తరలిస్తుండగా మార్గ మధ్యలో కారు డ్రైవర్ రాజ్‌కుమార్ మృతి చెందాడు. ఎస్ఐ మురళీమోహన్ రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గాదె సాయికృష్ణను కోర్టులో హాజరుపర్చండి

● హెబియస్ కార్పస్ పిటీషన్‌లో ఆదేశాలిచ్చిన హైకోర్టు



అదృశ్యమైన గాదె సాయికృష్ణ ఫైల్ ఫొటో

**విజయవాడ (క్రైం), జూన్ 4 ప్రభాతవార్త:** విజయవాడ కృష్ణలంక పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత అదృశ్యమైన సస్పెక్ట్ షీటర్ గాదె సాయికృష్ణను కోర్టులో హాజరుపర్చాలని జస్టిస్ హరిహార నాథ శర్మ, జస్టిస్ సుబ్బారెడ్డిలతో కూడిన హైకోర్టు ధర్మాసనం పోలీసులను ఆదేశించినట్లు తెలియ వచ్చింది. గాదె సాయికృష్ణ పోలీసు కస్టడీలో హింసించడంతో చని పోయి ఉంటాడని బెజవాడ బార్ అసోసియేషన్ లాయర్లు కోర్టుకు ఫిర్యాదు చేయడంతో 15వ తేదీ లోగా సాయికృష్ణను కోర్టులో హాజరుపర్చాలని, కస్టోడియల్ టార్చర్ నేపథ్యంలో గాదె సాయికృష్ణకి ప్రాణ హాని తలెత్తి ఉండొచ్చని న్యాయవాదులు అనుమానం వ్యక్తం చేయడంతో హైకోర్టు ధర్మాసనం పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. గాదె సాయికృష్ణను గత నెలలో కృష్ణలంక పోలీసులు మార్కాపురం నుండి స్టేషన్‌కు తీసుకువచ్చారు. అయితే అతని తల్లి విజయలక్ష్మి పలు సార్లు స్టేషన్‌కు వెళ్ళి తన కుమారుని చూపించమని అడిగినప్పటికీ విధి నిర్వహణలో ఉన్న సిఐ నాగరాజు 'నీ కుమారునిపై ఆశ వదులుకో, అతనిని చంపేస్తామని' తనతో పేర్కొన్నట్లు విజయలక్ష్మి బెజవాడ బార్ అసోసియేషన్ మానవహక్కుల కమిటీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొంది. ఈ నేపథ్యంలో తన కుమారుడిని సదరు కృష్ణలంక పోలీసులు చంపేసి ఉంటారని సదరు ప్రెస్‌మీట్‌లో అనుమానం వ్యక్తం చేసింది. గాదె సాయికృష్ణపై పలు కేసులు నమోదయ్యాయని పోలీసులు పేర్కొంటున్న నేపథ్యం లో పాత కేసుల విచారణలో భాగంగా గత నెలలో మార్కాపురం నుండి విజయవాడ పోలీసులు గాదె సాయికృష్ణను బలవంతంగా అదుపులోకి తీసుకుని, స్టేషనుకు తరలించారని అతని తల్లి విజయలక్ష్మి పేర్కొంది.

ఈ నేపథ్యంలో గాదె సాయికృష్ణ అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు బార్ అసోసియేషన్‌ను ఆశ్రయించారు. నిందితునికి పోలీసుల కస్టడీలో ప్రాణ ప్రమాదం జరిగి ఉండవచ్చని బెజవాడ బార్ అసోసియేషన్ ప్రతినిథులు డివిజన్ బెంచ్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. నిందితుడు సాయికృష్ణ తమ అదుపులో లేదని పిపి న్యాయస్థానానికి సమా చారం ఇవ్వడంతో 15వ తేదీ లోపు అతడిని కోర్టులో హాజరుపర్చాలని ధర్మాసనం ఆదేశించి నట్లు సమాచారం.

**నలుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు:** ఈ కేసులో బెజవాడ బార్ అసోసియేషన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి మరికొన్ని నిజా నిజాలు వెలికి తీయడానికి నలుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తూ బిబిఎ అధ్యక్షులు వి.లక్ష్మీనారాయణ, వి.కిరణ్‌కుమార్‌లు నిర్ణయం తీసుకున్నారు. కమిటీ సభ్యులుగా సీనియర్ న్యాయవాదులు ఎఎస్ఎస్ రాంప్రసాద్, బిబిఎ మాజీ అధ్యక్షులు సంపర దుర్గా శ్రీనివాసరావు, బిబిఎ ఉపాధ్యక్షులు బండారుపల్లి లెనిన్, సప్పా రమేష్‌లను నియమించారు.

# నెల్లూరులో భారీ దొంగతనం

## 210 గ్రాములు బంగారం చోరీ

**నెల్లూరు (క్రైం), జూన్ 4 ప్రభాతవార్త:** నమ్మకంతో ఇంటి తాళాలను బయట దాచడం ఓ కుటుంబానికి భారీ నష్టాన్ని మిగి ల్చింది. దుండగులు అదను చూసి బీరువా లో ఉన్న సుమారు 210 గ్రాముల బంగారు ఆభరణాలను అపహరించుకు పోయిన ఘటన నెల్లూరు నగరంలోని కుమ్మరివీధిలో చోటుచేసుకుంది. కుమ్మరి వీధికి చెందిన షఫీ పండ్ల వ్యాపారం చేస్తూ జీవనోపాధి పొందు తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లలను ట్యూషన్‌కు తీసుకెళ్లే సమయంలో ఇంటి తాళాలను బయట ఉన్న వాషింగ్ మెషీన్ కవర్‌లో ఉంచడం షఫీ భార్యకు అలవాటు. ఇదే అలవాటును కొన సాగిస్తూ, ఆ రోజు కూడా తాళాలను అక్కడే ఉంచి కుటుంబ సభ్యులంతా బయటకు వెళ్లారు. పిల్లలను ట్యూషన్ నుంచి తీసుకుని తిరిగి ఇంటికి వచ్చిన షఫీ భార్యకు లోపలి దృశ్యం చూసి షాక్ కు గురైంది. ఇంటి తలు పులు తీసి ఉండటంతో పాటు, బెడ్‌రూమ్‌లో ఉన్న బీరువా తెరిచి ఉంది. లోపల వెతకగా, 210గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించ లేదు. దుండగులు ఇంటితాళం తీసి లోపలికి ప్రవేశించి, ఎవరూ లేని సమయం చూసి బీరువాను పగలగొట్టి నగలను దోచుకున్నా రని ప్రాథమికంగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న చిన్నబజార్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించారు. ఇంటి బయట తాళాలు ఉంచే విషయం ఎవరికి తెలుసు? లేదా దొంగలు నిఘా పెట్టి ఈ పని చేశారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

# ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్ పిటిషన్ డిస్మిస్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూన్ 4 ప్రభాతవార్త:** వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఏసీబీ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. బెయిల్ కోసం అనంతబాబు వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. అనంతబాబుకు బెయిల్ ఇవ్వొద్దని ప్రత్యేక పీపీ ముప్పాళ్ల సుబ్బారావు కోర్టుకు తెలిపారు. సాక్షులను చంపుతానని అనంతబాబు బెదిరించారని పిపీ వివరించారు. కేసు విచారణ కీలకదశలో ఉన్నందున బెయిల్ ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పీపీ వాదనతో ఏకీభవించిన జడ్జి, అనంతబాబు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసుకు సంబంధించి సాక్షుల విచారణ అనంతరం గురువారం జిల్లా కోర్టులో బెయిల్ పిటిషన్ పై వాదోపవాదములు జరిగాయి. ఈ పిటిషన్ పై ఇరువర్గాలు తరఫున ప్రాసిక్యూషన్ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న ఏసీబీ ఇంచార్జ్ కోర్ట్ న్యాయమూర్తి వెంకటేశ్వరరావు బెయిల్ తిరస్కరిస్తూ ఆదేశాలు ఇచ్చారు. జిల్లా జడ్జి స్పెషల్ కోర్టు వెకేషన్ లో ఉన్నారు కాబట్టి ఈ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీన కోర్టులో మరల వాదనలు ప్రారంభమైతాయని ఆయన వివరించారు.

# జనసేన పార్టీ నిర్మాణ సమాచార సేకరణ కమిటీల నియామకం

**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ నిర్మాణ సమాచార సేకరణ కమిటీలను ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నియమించారు. జనసూనికుల నుంచే భవిష్యత్తు నాయకత్వాన్ని తీర్చిదిద్దే వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసే దిశగా కసరత్తు చేస్తున్నామని పవన్ వ్యాఖ్యానించారు. కేడర్ ఆధారిత నాయకత్వ వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలను సూచించారు. క్షేత్రస్థాయి సమాచారాన్ని పరిశీలించి పార్టీ భాధ్యత కేటాయింపుపై తుది నిర్ణయం తీసుకుంటామని పవన్ పేర్కొన్నారు.

# ప్రతి పాటలో కొత్త భావాన్ని పంచిన మహాగాయకుడు ఎస్‌పి బాలు: వైఎస్ జగన్



**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ గాయకుడు, పండితారాధ్యుల ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నివాళుల ర్పించారు. సామాజిక మాధ్యం ఎక్స్ వేదికగా స్పందిస్తూ సంగీతానికి భాష, ప్రాంతీయ సరిహద్దులు లేవని తనగాత్రంతో ప్రపంచానికి చాటిపెప్పిన గాన గంధర్వుడు, పద్మవిభూషన్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అని కొనియాడారు. ప్రతి పాటలో కొత్త భావాన్ని పంచిన మహాగాయకుడు ఎస్పీబీ అని జగన్ అన్నారు. సంగీతానికి భాష, ప్రాంతీ సరిహద్దులు లేవని తన అమృత గాత్రంలో ప్రపంచానికి చాటిచెప్పిన గాన గంధర్వుడు పద్మవిభూషన్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం. వేలాది పాటలు ఆలపించినా ప్రతి పాటలో కొత్త భావాన్ని కొత్త అనుభూతిని పంచిన మహాగాయకుడు ఆయన, తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా నివాళులు అంటూ జగన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# కట్టా ప్రణయ్ ప్రకాశ్‌ను జైలులో ప్రశ్నిస్తామని సిట్ అధికారుల పిటిషన్

**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణంలో కీలక నిందితుల్లో ఒకడైన కట్టా ప్రణయ్ ప్రకాశ్‌ను జైలులో ప్రశ్నిస్తామని విజయవాడ ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ వేశారు. పిటిషన్‌పై విచారణ చేపట్టి కోర్టు తీర్పు 8కి వాయిదా వేసింది.

మద్యం కుంభకోణంలో గుంటూరు జిల్లా జైలులో ప్రణయ్ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇటీవల సిట్ మద్యం కుంభకోణంపై ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన తాజా చార్జిషీటులో ప్రణయ ప్రకాశ్‌పై కీలక ఆరోపణ చేసింది. ఆయన చేసిన పలు ఆర్ధిక నేరాలను ప్రస్తావించింది.

## పోక్సో కోర్టులో విచారణకు మాజీ ఎంపి మాధవ్ గైర్హాజరు



**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యాచారానికి గురైన బాలిక వివరాలను మీడియాలో వెల్లడించిన కేసు పోక్సో కోర్టులో విచారణకు వైఎస్సార్సీపీ మాజీ ఎంపీ మాధవ్ గైర్హాజరయ్యారు. గోరంట్ల మాధవ్ తరఫున న్యాయవాదులు గైర్హాజరు పిటిషన్ వేశారు. పోక్సో న్యాయస్థానం తదుపరి విచారణ జులై 13కు వాయిదా వేసింది.



నెల్లూరులో ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు

# నెల్లూరులో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ

**నెల్లూరు(వైద్యం), జూన్ 4 ప్రభాతవార్త:** అమర స్వర గాయకుడు పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం 80వ జయంతి సందర్భంగా నెల్లూరులో ఆయన కాంస్య విగ్రహాన్ని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం సంగీతార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, "ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం జీవితం సినీ సంగీత చరిత్రలో ఓ మైలురాయి. తెలుగు సినిమా సంగీతానికి ఘంటసాల - బాలూ ద్వయం స్వర్ణయుగం తీసుకొచ్చారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. వీరిద్దరూ తెలుగు పాటలకు పట్టాభిషేకం చేసి.. ప్రేక్షకుల హృదయ సింహాసనంపై కూర్చోబెట్టారు. రోజూ నిద్రలేచి మిగతా దినచర్య ప్రారంభించే ముందు శ్రీఅన్నమాచార్యుల కీర్తనలు, ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం పాటలు విని ఇతర కార్యక్రమాలు ప్రారంభిస్తాను. అంతగా వారి గాత్రం నా జీవితంలో అంతర్భాగం అయ్యింది. తాను మాత్రమే కాదు, ఎందరో తెలుగు ప్రజల జీవితాల్లోనూ, ఆలయ సుప్రభాత సంగీత నివేదనల్లోనూ ఆయన స్వరం నిత్యం ధ్వనిస్తూనే ఉంది. బాలసుబ్రహ్మణ్యం పేరు స్మరించుకోగానే దేవరకొండ బాలగంగాధర్ తిలక్ రాసిన అమృతం కురిసిన రాత్రిగుర్తుకు వస్తుంది" అని అన్నారు. మన భాషను, సంస్కృతిని పరిరక్షించుకోవడమే బాలూ లాంటి వారికి ఇచ్చే నిజమైన నివాళి. వారు సమాజం నుంచి కోరుకున్నది కూడా అదేనని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# సైబర్ నేరాలు, మహిళల భద్రతపై శ్రీవారి సేవకులకు అవగాహన



**తిరుమల, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సేవల వినియోగంపై తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుమల ఆస్థాన మండపంలో శ్రీవారి సేవకులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిరుమల టూ టౌన్ సీఐ, టిటిడి విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవకులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, ఆన్‌లైన్ మోసాల నివారణ, సోషల్ మీడియా విని యోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. యాత్రికులకు సేవలందించే సమయంలో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, ఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారమందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్112 సేవలు, సైబర్ నేరాల ఫిర్యాదు విధానం, మహిళల రక్షణకు అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థల గురించి వివరిం చారు. శ్రీవారి సేవకులు భక్తులకు సేవలందించడం తో పాటు భద్రతా పరిరక్షణలో కూడా కీలక పాత్ర పోషించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ రాముడు, ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, టిటిడి ఏవీఎస్ఓ శివకుమార్, శ్రీవారి సేవకుల కోఆర్డినేటర్ శ్రీధర్, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం 5, జూన్ 2026






## స్వర్ణపుష్పార్చన మహోత్సవం నేపథ్యంలో
# శని, ఆదివారాల్లో అంతరాలయ దర్శనాల సమయ మార్పు

సింహాచలం, జూన్ 4, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం, శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి సన్నిధిలో మే 23వ తేదీ నుండి అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైన స్వర్ణపుష్పార్చన సేవకు భక్తుల నుండి విశేష ఆదరణ లభిస్తోంది. స్వామివారి దివ్యానుగ్రహాన్ని పొందే దుకు వేలాది మంది భక్తులు ఈ మహోత్కృష్ట సేవలో పాల్గొంటూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు. స్వామివారి అంతరాలయంలోని భోగమండపంలో ప్రతి శని, ఆదివారాల్లో స్వర్ణపుష్పార్చన నిర్వహించబడుతున్న నేపథ్యంలో, ఆ సేవా కార్యక్రమాల నిర్వహణకు అనుగుణంగా ఉదయం నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అంతరాలయ దర్శనాలు అందుబాటులో ఉండవు. స్వామి వారి సేవలు, ఆరాధనలు అత్యంత శాస్త్రోక్తంగా, వైభవంగా నిర్వహించేందుకు చేపట్టిన ఈ ఏర్పాట్లను భక్తులు అర్థం చేసుకుని దేవస్థానానికి సహకరించాలని దేవస్థానం అధికారులు విజ్ఞప్తి చేశారు.

# విశాఖ వీధుల్లోకి సైకిల్‌పై సీఎం చంద్రబాబు



## పర్యావరణ దినోత్సవానికి సరికొత్త సందేశం

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా, శుక్రవారం విశాఖపట్నంలో జరిగే అధికారిక కార్యక్రమానికి తాను సైకిల్‌పై వెళ్లనున్నట్లు ముఖ్యమంత్రి గురువారం ప్రకటించారు. ఇంధన వనరుల పొదుపు, పర్యావరణ రక్షణే ధ్యేయంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు అందరూ శుక్రవారం సైకిళ్లు, ఈ-సైకిళ్లపై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం పూనాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. అంతేకాకుండా 8వ పేజీలో

# 6న విశాఖకు ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్



## కార్యక్రమాలకు హాజరు

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఈ నెల 6న విశాఖపట్నంలో పర్యటించనున్నారు. భీమునిపట్నం మండలం, సంగివలసలోని ప్రసిద్ధ ఎన్ఆర్ఐ వైద్య విజ్ఞాన సంస్థ 6వ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. గవర్నర్‌తో పాటు ముగ్గురు ఉన్నతాధికారుల సిబ్బంది ఈ పర్యటనలో పాల్గొంటున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు రాజ్‌భవన్ అధికారులు గవర్నర్ పర్యటన షెడ్యూల్‌ను విడుదల చేశారు. 6వ తేదీ ఉదయం 10:40 గంటలకు గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్ నుంచి 8వ పేజీలో

## ఆసుపత్రిలో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం

## నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధిపై
# స్పీకర్ అయ్యన్నపాత్రుడి ప్రత్యేక దృష్టి





విశాఖపట్నం-ప్రభాతవార్త

గత ఐదు సంవత్సరాలుగా కుంటుపడిన నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి ఇప్పుడు కొత్త పుంతలు తొక్కుతోంది. రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఆసుపత్రి 8వ పేజీలో

# ఆంధ్రాకు నైరుతి రుతుపవనాలు

విశాఖపట్నం, జూన్ 4 ప్రభాతవార్త

వేడి ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణం చల్లని కబురు తీసుకువచ్చింది. కేరళ, తమిళనాడులోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. దీంతో ఆయా తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వారం రోజుల్లోపే ఈ రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించనున్నాయి. అయితే, గతంతో పోలిస్తే ఈసారి నైరుతి రుతుపవనాలు కాస్త ఆలస్యంగా కేరళలోకి ప్రవేశించాయి. వాస్తవానికి మే 26వ తేదీనే ఇవి కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని తొలుత వాతావరణ విభాగం (ఐఎండీ) 8వ పేజీలో



మరో రెండు రోజుల్లో ..

## విశాఖపట్నం పోర్ట్‌కు
# ఎల్-2 గ్రీన్ పోర్ట్ గుర్తింపు



సుస్థిర అభివృద్ధి ప్రయాణంలో మరో కీలక మైలురాయి

ప్రధాన పోర్టులలో పూర్తిగా సౌర విద్యుత్తుతో కార్యకలాపాలు

విశాఖపట్నం-ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ తన సుస్థిర అభివృద్ధి ప్రయాణంలో మరో కీలక మైలురాయిని చేరుకుంది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ ఈఎస్‌జి సర్క్యులా రిటీ సంస్థ నుంచి ఎల్-2 గ్రీన్ పోర్ట్ గుర్తింపును పొందింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, సామాజిక సంక్షేమం రంగాల్లో పోర్ట్ చేస్తున్న విశేష కృషికి తగిన గుర్తింపు లభించింది. గ్రీన్ పోర్ట్ సర్టిఫికేషన్ అనేది ఇంధన సామర్థ్య పెంపు, పునరుత్పాదక ఇంధన వినియోగం, వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ, సుస్థిర మౌలిక వసతుల అభివృద్ధి, ఉద్గారాల తగ్గింపు, పర్యావరణహిత సాంకేతికతల ప్రోత్సాహం వంటి అంశాల్లో విశిష్ట పనితీరు కనబరిచిన పోర్టులకు ప్రదానం చేస్తారు. పర్యావరణ పనితీరు, సుస్థిర అభివృద్ధి, సామాజిక బాధ్యత వంటి ప్రధాన అంశాల ఆధారంగా నిర్వహించిన మూల్యాంకనంలో వీపీఏ కఠిన ప్రమాణాలను విజయవంతంగా పూర్తి చేసింది. పోర్ట్ సాధించిన ప్రధాన విజయాల్లో, భారతదేశంలోని ప్రధాన పోర్టులలో పూర్తిగా సౌర విద్యుత్తుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తొలి ప్రధాన పోర్టుగా నిలవడం విశేషం. 100 శాతం గ్రీన్ పవర్ వినియోగాన్ని సాధించింది. అలాగే పర్యావరణ పరిరక్షణను మరింత బలోపేతం చేసేందుకు 2024-2027 మధ్య ఒక మిలియన్ మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. పర్యా వరణ నిర్వహణలో భాగంగా పోర్ట్ 10 ఎంఎల్డీ సామర్థ్యంతో కూడిన మురుగునీటి శుద్ధి కేంద్రం, రెండు 400 కేఎల్డీ సామర్థ్యం గల ఎఫ్లూయెంట్ 8వ పేజీలో

# నేడు విశాఖలో సీఎం చంద్రబాబు పర్యటన

## సీఫుడ్ ఎక్స్ పోర్ట్స్ ఎగుమతులపై సదస్సుకు హాజరు -విశాఖ ఎకనమిక్ రీజియన్‌పై అధికారులతో సమీక్ష

విశాఖపట్నం, జూన్ 04, ప్రభాతవార్త

సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై విశాఖలో నిర్వహించే జాతీయ సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. ఈ మేరకు సీఎం విశాఖ నగరంలో శుక్రవారం పర్యటించనున్నారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయం నుంచి ఉదయం 8.30 గంటలకు ముఖ్యమంత్రి విశాఖకు బయల్దేరనున్నారు. 10.00 గంటలకు విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజి గ్రౌండ్స్ కు చేరుకుని ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెట్ జీరో కార్యక్రమంలో భాగంగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం వద్ద మొక్కను నాటుతారు. అనంతరం సైకిల్ పై ప్రయాణించి బీచ్ రోడ్ లోని నోవోటెల్ హోటల్ లో జరుగనున్న నేషనల్ సీఫుడ్ ఎక్స్ పోర్ట్స్ వర్క్ షాప్ కు సీఎం హాజరవుతారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, చిరాగ్ పాశ్వాన్, రాజీవ్ రంజన్ సింగ్, జార్జ్ కురియన్, ఎస్పీ సింగ్ భగేల్ తదితరులు హాజరు కానున్నారు. ఆక్వా కల్చర్, మత్స్య రంగంలో స్టార్టప్ లు , సీఫుడ్ ఎక్స్ పోర్టు అసోసియేషన్లు, మెరైన్ ఆక్వా కల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు సంబంధించిన వివిధ భాగస్వాములు ఈ వర్క్ షాప్ కు హాజరు కానున్నారు. సమావేశంలో సముద్ర ఆహార ఎగుమతుల ప్రస్తుత పరిస్థితులు, వివిధ ప్రత్యామ్నాయ మార్కెట్లు, మెరైన్ ఫిషరీస్ లో అవకాశాలు, మత్స్యరంగ అభివృద్ధి తదితర అంశాలతో పాటు యూరోపియన్ యూనియన్ సహా ఇతర అంతర్జాతీయ మార్కెట్లకు ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసే అంశాలపై చర్చించనున్నారు. అలాగే ట్రేసబిలిటీ వ్యవస్థలను బలోపేతం చేయడం, ఆక్వా కల్చర్‌లో 8వ పేజీలో

## ప్రాథమిక విద్యలో నార్వే అనుభవాలు ..
# భారత విద్యా వ్యవస్థకు స్ఫూర్తిదాయకం




ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం-ప్రభాతవార్త

ప్రాథమిక విద్యలో పెట్టుబడి పెట్టడం అనేది కేవలం విద్యా రంగానికే పరిమితం కాకుండా దేశ భవిష్యత్తులో పెట్టుబడి పెట్టినట్లేనని శ్రీభరత్ పేర్కొన్నారు. సమాన అవకాశాలు, సామాజిక సమగ్రత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సన్నద్ధమైన పౌరులను తీర్చిదిద్దడంలో ప్రారంభ విద్య కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. భారత్- నార్వే నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్ టూర్‌లో భాగంగా మూడవ రోజు నార్వే రాజధాని ఓస్లోలో నిర్వహించిన పలు విద్యా, సామాజిక సంక్షేమ కార్యక్రమాలను విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓస్లోలోని సీల్డుకెన్ కిండర్‌గార్టెన్‌ను సందర్శించిన ప్రతినిధి బృందం, 1 నుంచి 6 సంవత్సరాల పిల్లల కోసం నార్వే అమలు చేస్తున్న ప్రాథమిక విద్యా విధానాన్ని పరిశీలించింది. భారత్-నార్వే నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్ టూర్ ద్వారా విద్య, సామాజిక సంక్షేమం, ప్రజా విధానాల రంగాల్లో పరస్పర అనుభవాలను పంచుకోవడం ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. పిల్లల భద్రత, సమగ్ర అభివృద్ధి, ఆటల ద్వారా అభ్యాసం, సృజనాత్మకత పెంపొందించడం వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నార్వే రూపొందించిన వ్యవస్థ విశేషంగా ఆకట్టుకుందని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. మహిళల ఉద్యోగ అవకాశాలను పెంపొందించడంలో, పని-కుటుంబ సమతుల్యతను సాధించడంలో కిండర్‌గార్టెన్ వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తున్నదని ఆయన అన్నారు. బాల్య దశలోనే నాణ్యమైన సంరక్షణ, విద్య అందించడం ద్వారా సమాజ అభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని 8వ పేజీలో

# సెక్యూరిటీ గార్డులను తొలగించిన టీటీడీ అధికారులు



నక్కపల్లి,ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీ జరిగిన సంఘటనపై విచారణ చేపట్టిన ఆలయ అధికారులు విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డులను తొలగించారు. బుధవారం తెల్లవారు జాము జరిగిన చోరీ సంఘటన పాఠకులకు తెలిసినదే.! సెక్యూరిటీ విధుల్లో ఉన్న లక్ష్మీనారాయణ, చందర్రావులను తొలగించినట్లు సూపర్డెంట్ రమణ స్థానిక విలేకరులకు గురువారం తెలిపారు.

# 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు'



## బాబు వైఖరిపై వైకాపా నిరసన -బీహెచ్‌పీవీ కూడలిలో ధర్నా

గాజువాక,జూన్ 4,ప్రభాతవార్త :

'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' పేరుతో వైకాపా శ్రేణులు గాజువాకలో నిరసన కార్యక్రమం చేపట్టాయి. గురువారం నియోజకవర్గంలోని బీహెచ్‌పీవీ కూడలి వద్ద నిర్వహించిన ఈ నిరసన ప్రదర్శనలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు, సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చంద్రబాబు రాజకీయ వైఖరిని నిరసిస్తూ ఈ సందర్భంగా 8వ పేజీలో

## బ్యాంకు మేనేజర్‌పై దాడి..
# దోపిడీకి యత్నం

## కంచరపాలెంలో కలకలం.. రంగంలోకి దిగిన పోలీసులు -బ్యాంకు ఉద్యోగి నిందితుడు -ఆన్‌లైన్ బెట్టింగ్‌లో అప్పులపాలవ్వడంతోనే చోరీకి యత్నం






విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

బ్యాంకు ఉద్యోగి ఆన్‌లైన్ బెట్టింగ్‌లో అప్పులపాలవ్వ డంతో తాను చేస్తున్న సంస్థ లోనే దోపిడీ చేసి అప్పుల బాధ నుండి బయట పడాలని ఆలోచన చేసి చివరకు జైలు 8వ పేజీలో...

## నమ్మించి మోసం చేసిన నిందితుడ్ని పట్టుకున్న క్రైమ్ పోలీసులు



ఆరిలోవ, జూన్ 4, ప్రభాతవార్త

షేర్ చాట్ యాప్ ద్వారా పరిచయమై ఇంట్లో బంగారం, సెల్ ఫోన్లుతో పరారైన నిందితుడిని ఆరిలోవ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. క్రైమ్ ఎస్ఐ హరికృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆరిలోవ శ్రీకృష్ణాపురంలో నివాసముంటున్న గుండరెడ్డి సుమలత కు సోషల్ మీడియా షేర్‌చాట్‌లో తెలంగాణ రాష్ట్రం, బయ్యారం మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మూల కృష్ణారెడ్డి పరిచయమయ్యాడు. ఈ ఏడాది ఫిబ్రవరి నెల శివరాత్రి రోజున కృష్ణారెడ్డి సుమలత ఇంటికి వచ్చాడు. ఇంటికి వచ్చిన వ్యక్తి చేతికి తాళం ఇచ్చి దగ్గర్లో ఉన్న గుడికి వెళ్లి వస్తామని తన కూతురు లక్ష్మీ పద్మావతితో కలిసి శివాలయంకి వెళ్లారు. కొంతసేపటికి కృష్ణారెడ్డి గుడికి వచ్చి ఇంటి తాళాలు సుమలత కి ఇచ్చి ఫోన్లో మాట్లాడుతూ వెళ్లిపోయాడు. అలా వెళ్ళిన వ్యక్తి ఎంతసేపటికి రాకపోవడంతో ఇంటికి వెళ్లి చూసేసరికి ఇంట్లో దాచుకున్న బంగారు చెవిలీలు, బంగారు ఉంగరం, మూడు ఆండ్రాయిడ్ మొబైల్ అపహరించినట్లు ఆలస్యంగా తెలుసుకున్నారు. అప్పటినుండి కృష్ణారెడ్డికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఆరిలోవ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన క్రైమ్ పోలీసులు డిసిపి లతా మాధురి ఆదేశాలు మేరకు ఏసీబీ భవ్య రెడ్డి ఆధ్వర్యంలో క్రైమ్ సీఐ చక్రధర్ పర్యవేక్షణలో ఎస్సై హరికృష్ణ సిబ్బందితో కలిసి నాలుగు నెలలు శ్రమించి విచారణ చేపట్టి నిందితుడి యొక్క మొబైల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా బయ్యారం పోలీస్ స్టేషన్ దగ్గరలో గల రామాలయం బజార్ వద్ద కృష్ణారెడ్డిని అదుపులో తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి దొంగలించిన సొత్తు అర తులం జత బంగారు చెవిలీలు, బంగారం ఉంగరం, రెండు ఆండ్రాయిడ్ మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. అయితే నిందితుడైన కృష్ణారెడ్డికి బయ్యారం పోలీస్ స్టేషన్‌లో హిస్టరీ షీట్‌తో పాటు వివిధ కేసుల్లో పాత నేరస్థుడని క్రైమ్ పోలీసులు తెలిపారు. ఈ కేసు చేదించడంలో అద్భుతంగా పనిచేసిన క్రైమ్ పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అభినందించారు.

## వీఈఆర్‌లో భాగంగా సిటీ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో సమీక్ష

### వరల్డ్ బ్యాంకు ప్రతినిధులకు నగర అభివృద్ధి, ప్రాజెక్టులను వివరించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త :

విశాఖపట్నం ఎకనామిక్ రీజన్‌లో భాగంగా సిటీ ఎకనామిక్ రీజన్ అభివృద్ధి చేసేందుకు నగర పరిస్థితులు, స్వరూపం అధ్యయనం చేసేందుకు వరల్డ్ బ్యాంకు ప్రతినిధి అభిజిత్ రేతో కూడిన ముగ్గురు బృందంతో గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఈ సమీక్షలో కమిషనర్ ముందుగా జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలను, అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద చేపట్టిన పలు ప్రాజెక్టులను, ఇతర ప్రతిపాదిత ప్రాజెక్టుల వివరాలను వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులకు క్షుణ్ణంగా వివరించారు. విశాఖపట్నం ఎకానమిక్ రీజన్ అభివృద్ధిలో భాగంగా సిటీ ఎకనామిక్ రీజన్ అభివృద్ధికి సంబంధించి విశాఖ నగర పరిస్థితులు, స్వరూపం అధ్యయనం చేసి ప్రాజెక్టుల సమగ్ర రూపం, నీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థ, రోడ్లు, మొబిలిటీ కారిడార్స్, రోడ్డు కనెక్టివిటీ అభివృద్ధి, హౌసింగ్, మురికివాడల అభివృద్ధి తదితర అభివృద్ధి పనులను పరిశీలించుటకు వరల్డ్ బ్యాంక్ ప్రతినిధి అభిజిత్ రే తో కూడిన ముగ్గురు బృందం నగరంలో జీవీఎంసీ రూపాన్ని, అవసరమగు ప్రాజెక్టులకు సంబంధించి అధ్యయనానికి వచ్చిన సందర్భంగా ముందుగా వారితో ఈ సమీక్ష నిర్వహించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. శుక్రవారం కూడా నగరంలో వరల్డ్ బ్యాంకు బృందం పలుచోట్ల అధ్యయనం చేయనుందని కమిషనర్ తెలిపారు. ఈ సమీక్షలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, ప్రధాన ఇంజనీర్ పివివి సత్యనారాయణ రాజు, పర్యవేక్షక ఇంజనీరు ఏడుకొండలు, అడ్వైజర్ కెవిఎన్ రవి, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు పటిష్టమైన భద్రత

### నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



విశాఖపట్నం, జూన్ 4 ప్రభాతవార్త

నగరంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, అన్ని శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ అధికారులు డి.సి.పి-1, డి.సి.పి-2, డి.సి.పి క్రైమ్స్,నగర ట్రాఫిక్ అధికార్లు, ఏ.డి.సి.పిలు, ఏ.సి.పిలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవరోధాలు లేకుండా అన్ని శాఖలను సమన్వయ పరచుకుంటూ బందోబస్తు డ్యూటీ నిర్వర్తించాలని పోలీసు కమిషనర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యం గా పోలీసు బందోబస్తు, భద్రత ముఖ్యమంత్రి, గవర్నర్, మంత్రులతో పాటు ప్రముఖులు పర్యటించు ప్రాంతాలలో బందోబస్తు నిర్వహించు సిబ్బందికి త్రాగునీరు, మజ్జిగ, భోజన సమయానికి అందేలాగా చూడాలని ఆదేశించారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున సిబ్బంది వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్, మజ్జిగ, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి శుక్రవారం నో వెహికల్ డే సందర్భం గా ముఖ్యమంత్రి పర్యటన ఏయూ హెలిపాడ్ నుండి నోవాటెల్ నకు సైకిల్ మీద వచ్చుట ఉంది ఆ ఏర్పాట్లను స్వయంగా పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి, డి.సి.పి-1(లా అండ్ ఆర్డర్) ఏయూ హెలిపాడ్ నుండి నోవాటెల్‌కు సైకిల్ పై పర్యటించి భద్రత చర్యలు పరిశీలించారు.

## ఘనంగా జగన్నాథ స్వామి ట్రస్టు ప్రమాణ స్వీకారోత్సవం

అగనంపూడి, ప్రభాతవార్త



అగనంపూడి జగన్నాథ స్వామి ట్రస్ట్ ప్రమాణ స్వీకారం ఆలయ ఈవో బి.పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్‌గా కరణం పైడిరాజు, సభ్యులుగా ఎం.నాగేశ్వరరావు, జి.సాయి కుమార్, ఎన్.నాగమణి, ఎస్.వరదరాణి, వి.మురళీ కృష్ణ, కే లక్ష్మణరావు, కే కుమారి, వెంకట పద్మావతి ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతుకు వచ్చేస్వామిని తెలిపారు. ఈ పదవికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసరావు, డిసిసి చైర్మన్ తాతారావు, మాజీ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కర్రి శేఖర్ రావు, టీఎన్‌టీసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జున రావు, జనసేన వార్డు అధ్యక్షులు, గవర సోమశేఖరు, మేడిశెట్టి విజయ్, కోసూరు తాతారావు, దొక్కా రమేష్, నార పిన్ని అప్పలరాజు, గల రాజు, సింగిడి సింహాచలం, మామిడి అప్పారావు, గళ్ళ సూరి నారాయణ, గళ్ళ సూర్యనారాయణ అల్లీ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆనందపురం పీహెచ్సీ వేముల వలస సీహెచ్సీల ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంఅండ్ హెచ్ఓ



విశాఖపట్నం జూన్ 4, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వర రావు గురువారం స్థానిక ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వేముల వలస ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఆరోగ్య కేంద్రంలోని రికార్డుల ను క్షుణ్ణంగా పరిశీలించారు శుభ్రతను సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది వైద్యాధి కారులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అనేది అటెన్డెన్స్ లో పరిశీలించారు నార్మల్ డెలివరీలన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. వేసవి కాలం,వచ్చే వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని ఆదేశించారు అన్ని రకాల మందులు ఉన్నవా లేవా అని పరిశీలించారు ప్రయోగ శాల పనితీరును సమీ క్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాపతి,డాక్టర్ అప్పారావు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు డాక్టర్ షబీనా భాను,డాక్టర్ షహనాజ్ తది తరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విశాఖలో సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై జాతీయ వర్క్‌షాప్

### భాగస్వామ్యం కానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు

విశాఖపట్నం, జూన్ 04, ప్రభాతవార్త



కేంద్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో "నేషనల్ వర్క్‌షాప్ ఆన్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్" కార్యక్రమం జూన్ 5, 6 తేదీల్లో విశాఖపట్నంలోని నోవోటెల్ హోటల్‌లో నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్‌లో సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సా హం, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి, అంతర్జాతీయ ప్రమాణాలు, ట్రేసబిలిటీ వ్యవస్థలు, సర్టిఫికేషన్, స్టార్టప్‌లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈలు) పాత్ర తదితర అంశాలపై విస్తృతంగా చర్చలు జరగనున్నాయి. మొదటి రోజు ప్రారంభ సమావేశంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్), కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాస్వాన్, కేంద్ర సహాయ మంత్రులు జార్జ్ కురియన్, ప్రొఫెసర్ ఎస్.పీ. సింగ్ బఘేల్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొననున్నారు. వర్క్ షాప్ లో భాగంగా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంకేఎస్ఎస్వై ), కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ ) పథకాల లబ్ధిదారులకు ప్రయోజనాల పంపిణీ, మత్స్య, ఆక్వాకల్చర్ రంగాలకు చెందిన స్టేక్‌హోల్డర్లు, స్టార్టప్‌లతో పరస్పర చర్చలు నిర్వహించనున్నారు. రెండో రోజు నిర్వహించే సాంకేతిక సమావేశాల్లో సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి, సుస్థిర ధ్రువీకరణ (సర్టిఫికేషన్), ట్రేసబిలిటీ వ్యవస్థలు, ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం, లోతట్టు సముద్ర వనరుల వినియోగం, సముద్ర శైవలాల సాగు, అలంకార చేపల పెంపకం, ముత్యాల సాగు వంటి అంశాలపై నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు చర్చించనున్నారు. అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ పర్యవేక్షణలో పటిష్ట ఏర్పాట్లు చేసింది.

## ప్రాధమిక విద్యలో నార్వే అనుభవాలు

7వ పేజీ తరువాయి ..

అభిప్రాయపడ్డారు. అనంతరం ప్రతినిధి బృందం ఓస్లో మెట్రోపాలిటన్ యూనివర్సిటీను సందర్శించి, ప్రాధమిక విద్య, సంరక్షణకు సంబంధించిన బ్యాచిలర్ డిగ్రీ కార్యక్రమాల గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన ఉపాధ్యాయుల తయారీ, బోధనా ప్రమాణాల మెరుగుదల, విద్యా నాణ్యత పెంపు వంటి అంశాలపై నిపుణులతో చర్చలు జరిగాయి.

## నేడు విశాఖలో సీఎం చంద్రబాబు పర్యటన

7వ పేజీ తరువాయి ..

సర్టిఫికేషన్ లాంటి స్థిరమైన విధానాలకు ప్రోత్సాహం కల్పించటం లాంటి అంశాలపై చర్చ జరగనుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రాజెక్టు లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా విలువ జోడించిన ఉత్పత్తులు, ఎంఎస్ఎంఈలకు మద్దతు కల్పించే అంశాన్ని కూడా ఈ వర్క్ షాప్ ద్వారా వివరించే అవకాశం ఉంది. డీప్ సీ సహా అండమాన్ నికోబార్, లక్ష ద్వీప్ లాంటి ప్రాంతాల్లో అధిక విలువ కలిగిన మెరైన్ ఉత్పత్తుల వినియోగం, సీవీడ్, ఆర్నమెంటల్ ఫిష్, ముత్యాల పెంపకం లాంటి రంగాల అభివృద్ధి తదితర అంశాలపై ఈ వర్క్ షాప్ లో విస్తృతంగా చర్చించనున్నారు. పీఎంకేఎస్ఎస్వై (పీఏంకేఎస్ఎస్ వై ), కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ ) పథకాల లబ్ధిదారులకు ప్రోత్సాహకాలను అందించనున్నారు. అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్ పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. సమీక్ష అనంతరం సాయంత్రం అమరావతికి తిరిగి ప్రయాణం అవుతారు.

## బ్యాంకు మేనేజర్‌పై దాడి..

7వ పేజీ తరువాయి ..

పాలయ్యాడు. వివరాల్లోకి వెళ్తే కంచరపాలెం ఐటీ జంక్షన్ వద్ద ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖలో బుధవారం రాత్రి దోపిడీ యత్నం జరిగింది. అయితే ఈ సంఘటన గురువారం ఉదయం వెలుగులోకి రావడంతో కలకలం రేపింది. బ్యాంకులోకి ప్రవేశించిన ఓ వ్యక్తి బంగారు నగల్ని అపహరించేందుకు ప్రయత్నించగా, అడ్డుకున్న బ్యాంక్ సిబ్బందిపై సుత్తితో దాడికి పాల్పడ్డాడు. అయితే అప్పటికే బ్యాంకు క్లోజింగ్ సమయం కావడంతో పొద్దు పోయేదాకా మేనేజర్, క్యాషియర్ బ్యాంకులో ఉన్నట్టు తెలుస్తోంది. దుండగుడి కదలికల్ని పసిగట్టిన బ్యాంక్ ఆఫ్ బరోడా బార్యకు మేనేజర్ శివరామరాజు, క్యాషియర్ రమేష్ అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిపై సుత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలు కాగా, ఆ ఇద్దరిలో ఒక్కసారిగా భయాందోళన నెలకొంది. రంగంలోకి పోలీసులు ఈ ఘటనపై సమాచారం అందుకున్న కంచరపాలెం పోలీసులు హుటాహుటిన ఆ బ్యాంకుకు చేరుకుని, అప్పటికే పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన మేనేజర్, క్యాషియర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బ్యాంకులో అమర్చిన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుడి వివరాలు, చోరీకి గల కారణాలపై విచారణ కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉంటే బ్యాంకు దోపిడీకి పాల్పడింది అదే బ్యాంకులో ఎలమంచిలి బ్రాంచ్ లో పనిచేసే వ్యక్తి ఎల్లా రవికుమార్‌గా పోలీసులు గుర్తించారు. ఈ మధ్యకాలంలోనే రవికుమార్ శాఖ నుండి ఎలమంచిలికి బదిలీ అయ్యాడు. స్థానికుల ఫిర్యాదుతో సీపీ బగ్చీ ఆదేశాల మేరకు సీఐ రవికుమార్ ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుల్ని కేజీహెచ్‌కు తరలించారు. నిందితుడు ఎల్లా రవికుమార్‌కు ఆన్‌లైన్ బెట్టింగ్స్‌లో రూ.65 లక్షలు అప్పుండడంతో ఈ దోపిడీకి ప్రయత్నించినట్టు పోలీసులు చెబుతున్నారు.

## యువతి కడుపులో భారీ కనితిని తొలగించిన కేజీహెచ్ వైద్యులు

### యూరాలజీ వైద్యులను అభినందించిన సూపరింటెండెంట్


విశాఖపట్నం జూన్ 4 (ప్రభాత వార్త )



విశాఖపట్నం, కింగ్ జార్జి ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్ ను యురాలజీ విభాగాధి పతి డాక్టర్ ఐ.చంద్రశేఖర్ ఆయన వైద్య బృందం విజయవంతంగా నిర్వహించారు.. విజయనగరం జిల్లాకు చెందిన, టి.రజని అనే 37 సంవత్సరాల వయస్సు గల యువతి ఒక సంవత్సరం నుండి కడుపు ఉబ్బి పోవడం, కడుపు నొప్పితో బాధ పడుతున్నది. ఆమె కింగ్ జార్జ్ హాస్పిటల్ యూరాలజి విభాగం లో గతనెల14 వ తేదిన అడ్మిట్ అయ్యారు. ఆమెకు ఆసుపత్రి లో వివిధ రకాల వైద్య పరీక్షల జరపగా ఆమెకు, కడుపులో అడ్రినల్ గ్రంధిలో కుడివైపు 6 సెంటి మీటర్లు, ఎడమవైపు 28 సెంటి మీటర్ల కణితి ఉన్నట్టుగా గుర్తించారు. ఈ రకమైన వ్యాధి ఒక లక్ష మందిలో నలుగురికి మాత్రమె వస్తుందని,. దీనిని బైలాటరల్ అడ్రినల్ మైలోలిపోమా విత్ కంజెనిటల్ అడ్రినల్ హైపర్ ప్లాసియా వ్యాధి అని అంటారని కేజీహెచ్ యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఐ. చంద్రశేఖర్ తెలిపారు. తన నేతృత్యం లో యూరాలజీ వైద్య బృందం గత నెల 19వ తేదిన ఆమెకు శస్త్ర చికిత్సను విజయవంతం గా నిర్వహించమన్నారు . పేషెంట్ ఆరోగ్యం నిలకడ ఉందని భావించిన యూరాలజీ వైద్య బృందం గురు వారం రజని ని డిశ్చార్జ్ చేశారు. ఈ సంధర్భం గా కె జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి, యూరాలజీ,అనస్తీషియా వైద్య బృందాన్ని అభినందించారు. ఈ ఆపరేషన్ లో అనస్తీషియా విభాగం నుండి డాక్టర్ కే. శ్రీలక్షి హెడ్ అఫ్ డిపార్టుమెంటు అనస్తీషియాడాక్టర్ . శరత్ చంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్, యూరాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ అప్పలరాజు, డాక్టర్ వెంకట కృష్ణ, పోస్ట్ గ్రాడ్యూయేట్ డాక్టర్ దత్తాత్రేయ సేవలందించారు. ఈ అరుదైన ఆపరేషన్ కు ముందుగా ఎండోక్రినాలజీ టీం మేనేజ్మెంట్ చేయడం వల్ల ఈ అరుదైన ఆపరేషన్ పూర్తి చేసామని యూరాలజీ హెడ్ ఆఫ్ డిపార్టుమెంటు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు . తనకు తిరిగి జన్మనిచ్చిన వైద్య బృందానికి రోగి రజని ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ఎస్.పీ. బాల సుబ్రమణ్యం జయంతి వేడుకలు

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త:



గాన గంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రమణ్యం 80వ జయంతి పురస్కరించుకొని కోట తమ్మనశాస్త్రి, రాజేశ్వరమ్మ మెమోరియల్ శ్రీ సూర్యతేజ మెలోడీస్ అనకాపల్లి శాస్త్రి మాష్టారు, బాలు స్వరాలు టీం సభ్యుల ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి , జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ రాజు పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఎంతో చక్కని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అనకాపల్లి శాస్త్రి మాస్టర్, బాలు స్వరాల టీం సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన పాటలతో ట్రాక్ సింగింగ్ తో డిజిటల్ వీడియో చిత్ర ప్రదర్శన పాటలతో గాయనీ గాయకులు అలరించారు. గాయని, గాయకులుపాడిన పాటలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఘంటసాల గానామృతం అధినేత గంటి నాగేశ్వరరావు, కే .ఉమామహేశ్వరరావు, కమర్షియల్ టాక్స్ అధికారి కే ఎన్ ఎస్ ప్రకాష్ రావు, రాంబాబు, గాయిని గాయకులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 50వ వార్డులో సమావేశం

### పలు అంశాలపై చర్చించిన సనపల



మాధవధార , జూన్ 4 ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 50 వ వార్డులో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో వార్డు క్లస్టర్ ఇన్చార్జులు యూనిట్ ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు సమావేశం నిర్వహించారు. వార్డులో ( క్రొత్త ఓట్లు లిస్టు) పరిశీలించి వార్డులో ప్రజల సమస్యలపై చర్చించారు. సనపల రామచంద్రరావు, కంచరాపు అజయ్ కుమార్, వి. సన్యాసినాయుడు, మోగసాల నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్చార్జు మణిపూరి శ్రీనివాసరావు వార్డ్ ఉపాధ్యక్షులు యు కూర్మా రావు నంబాల నాగరాజు రామరాజ్యం వార్డు మహిళా అధ్యక్షురాలు వార్డు మహిళా అధ్యక్షురాలు పైడి పుణ్యవతి ప్రధాన కార్యదర్శి పెంటకోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌కు కలెక్టర్ ఆత్మీయ స్వాగతం

### జాతీయ సముద్ర ఆహార ఎగుమతుల వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు విశాఖ చేరుకున్న మంత్రి



విశాఖపట్నం, జూన్ 04 ప్రభాతవార్త

సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటు విశాఖపట్నంలోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించనున్న జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్) గురువారం సాయంత్రం విశాఖపట్నం చేరుకున్నారు. ఈ సందర్భంగా నోవాటెల్ హోటల్ వద్ద జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు.

## నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధిపై

7వ పేజీ తరువాయి ..

అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆసుపత్రిలో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా ఆసుపత్రిలో అభివృద్ధి శూన్యమని, రోగులకు నాణ్యమైన వైద్యం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఇప్పుడు పరిస్థితులను చక్కదిద్ది రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలన్నదే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన ఉద్ఘాటించారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (పీహెచ్‌సీలకు) స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన చేతుల మీదుగా నాణ్యమైన బ్రాండెడ్ డెల్ కంప్యూటర్లు, హెచ్‌పీ ప్రింటర్లను అందజేశారు. వేములపూడి, నాతవరం, గునిపూడి, గొలుగొండ, చీడిగుమ్మల, కేడీ పేట, మాకవరపాలెం, బూరుగుపాలెం మరియు యూపీహెచ్‌సీ బొంతువీధి తదితర పీహెచ్‌సీల అవసరాలకు అనుగుణంగా మొత్తం 14 కంప్యూటర్లను మంజూరు చేసి పంపిణీ చేశారు. ఆసుపత్రులను సాంకేతికంగా బలోపేతం చేయడం ద్వారా వైద్య సేవలు మరింత వేగవంతంగా రోగులకు చేరువవుతాయని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా అందుతున్న సేవల నివేదికను ఈ సమీక్షలో విశ్లేషించారు. 2025, 2026 సంవత్సరాలకు గాను రెండు ఏళ్లలో మొత్తం 13,449 మంది రోగులకు వివిధ విభాగాల్లో ఉచితంగా మెరుగైన చికిత్స అందించారు. 2025లో 6,092 కేసులు నమోదు కాగా, 2026 నాటికి ఆ సంఖ్య 7,357కి పెరగడం ఆసుపత్రి సేవల పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తోంది. ముఖ్యంగా ప్రసూతి (గైనకాలజీ) విభాగంలో అత్యుత్తమ సేవలు అందుతున్నాయి, నెలకు సగటున 270 నుండి 300 వరకు డెలివరీలు జరుగుతున్నాయి. 2025లో గైనకాలజీ విభాగంలో 2,526 మందికి, చిన్నపిల్లల చికిత్స విభాగంలో 1,651 మందికి, జనరల్ మెడిసిన్‌లో 1,086 మందికి సేవలు అందించగా, 2026 నాటికి గైనకాలజీ సేవలు 3,258కి, జనరల్ సర్జరీ సేవలు 786కి, ఆర్థోపెడిక్ సేవలు 303కి పెరిగాయి. వీటితో పాటు చెవి-ముక్కు-గొంతు (ఈఎన్టీ), నేత్ర వైద్యం, చర్మ వ్యాధుల విభాగాల్లో కూడా రోగులకు ఎన్టీఆర్ వైద్య సేవలు విస్తృతంగా అందుతున్నాయి. రోగులకు నిరంతరాయంగా సేవలు అందించేందుకు పీజీ విద్యార్థులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ విశేష కృషి చేస్తున్నారని నివేదిక ద్వారా వెల్లడించారు. అనంతరం ఆసుపత్రిలో భద్రతా లోపాలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సెక్యూరిటీ కాంట్రాక్టర్‌ను పిలిపించి గట్టిగా మందలించారు. తక్షణమే భద్రతాపరమైన లోపాలను సరిచేసుకోవాలని, ఆసుపత్రిలో సెక్యూరిటీ బాగోలేదని మరోసారి రోగుల నుండి లేదా సిబ్బంది నుండి ఫిర్యాదులు వస్తే ఏమాత్రం ఉపేక్షించేది లేదని కఠినంగా హెచ్చరించారు. ఈ ప్రతిష్టాత్మక సమీక్షా సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి, జడ్పీటీసీ రమణమ్మ, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ బి. చంద్రశేఖర్, ఈఈ అచ్చంనాయుడు, ఆసుపత్రి సూపరింటెండెంట్ సుధా శారద, నియోజకవర్గ మెడికల్ ఆఫీసర్లు, మున్సిపాలిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్‌పై విశాఖ వీధుల్లోకి సీఎం చంద్రబాబు

7వ పేజీ తరువాయి ..

రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కనీసం ఒక మొక్కనైనా నాటాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక సందేశమిచ్చారు.

### భూమి మన ఇల్లు.. ప్రకృతి మన జీవనాధారం..

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం ఒక సంకల్పం చేద్దాం. భూమి మన ఇల్లు... ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత అని సీఎం చంద్రబాబు వివరించారు. గాలి, నీరు, నేల కలుషితం కాకుండా కాపాడుకుందాం. పచ్చదనం పెంపు, ఇంధన పొదుపు అవసరం. శుక్రవారం సైకిళ్లపై ప్రయాణిద్దాం, ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం. రేపటి నా విశాఖ పర్యటనలో తాను సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాను. అందరూ సహకరించాలి" అని సీఎం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా సైకిల్ తొక్కి పర్యావరణ సందేశమివ్వనుండటంతో, ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## 6న విశాఖకు ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

7వ పేజీ తరువాయి ..

రోడ్డు మార్గాన గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి బయలుదేరుతారు. ఉదయం 11 గంటలకు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని, అక్కడ ఐదు నిమిషాల పాటు ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లో బస చేస్తారు. అనంతరం ఉదయం 11:05 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నానికి ప్రయాణమవుతారు. మధ్యాహ్నం 12:05 గంటలకు గవర్నర్ ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానం విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది. ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం, మధ్యాహ్నం 12:15 గంటలకు అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి మధ్యాహ్నం 12:45 గంటలకు వరుణ్ బీచ్‌లోని 'హోటల్ నోవోటెల్'కు చేరుకుంటారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 2:35 గంటలకు నోవోటెల్ హోటల్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి సాయంత్రం 3:35 గంటలకు సంగివలస లోని ఎన్ఆర్ఐ వైద్య విజ్ఞాన సంస్థకు గవర్నర్ చేరుకుంటారు. సాయంత్రం 3:45 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించబోయే కాలేజ్ 6వ గ్రాడ్యుయేషన్ డే పట్టాల పంపిణీ మహోత్సవంలో పాల్గొని, కాబోయే యువ వైద్యులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సాయంత్రం 6:10 గంటలకు ఎన్ఆర్ఐ కాలేజీ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి రాత్రి 7:10 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు గవర్నర్ చేరుకుంటారు. రాత్రి 7:20 గంటలకు వైజాగ్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి రాత్రి 8:20 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి 8:30 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 8:50 గంటలకు విజయవాడ లోక్ భవన్‌కు చేరుకుంటారు.

## ఆంధ్రాకు నైరుతి రుతుపవనాలు

7వ పేజీ తరువాయి ..

అంచనా వేసింది. కానీ, ఈసారి ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు మారాయి. కాగా...రుతుపవనాల ప్రభావంతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలుకురుస్తున్నాయి. దీంతో అలప్పుళ, కొట్టాయం, ఎర్నాకుళం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అటు, తమిళనాడులోని 15 జిల్లాల్లోనూ రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. ఇదిలాఉండగా, ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవన కాలంలో (జూన్-సెప్టెంబరు) సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. దీర్ఘకాల సగటుతో పోలిస్తే 90% వర్షమే ఈ సీజన్‌లో కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

## 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు'

7వ పేజీ తరువాయి ..

నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్, నగర యువజన విభాగం అధ్యక్షుడు ఊరుకూటి చందు, అధికార ప్రతినిధి ఇమ్రాన్, నాయకులు పల్లా చిన్నతల్లి, 68వ వార్డు అధ్యక్షుడు సంఠ్రాన నూకరాజు, వార్డు బీసీ విభాగం అధ్యక్షుడు వరద చిట్టిబాబు, పార్టీ నాయకులు ఎం.సత్యవతి, గొంతుని శ్రీనివాసరావు, నేలపాటి సత్యవతి, శ్యాంబాబు, గోలి సునీల్ కుమార్, వార్డు పెద్దలు,వివిధ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## విశాఖపట్నం పోర్ట్‌కు..

7వ పేజీ తరువాయి ..

ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్వహిస్తోంది. శుద్ధి చేసిన నీటిని కార్గో యార్డులు, పోర్టు రహదారులలో దుమ్ము నియంత్రణ కోసం సమర్థవంతంగా వినియోగిస్తోంది. నగర డ్రైన్ల ద్వారా సముద్రంలోకి చేరే 1,398 మెట్రిక్ టన్నుల తేలియాడే వ్యర్థాలను సేకరించి తొలగించింది. రైల్వే కనెక్టివిటీలో 95 శాతం విద్యుదీకరణను పూర్తి చేసింది. గ్రీన్ పవర్ వినియోగం ద్వారా ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహిస్తోంది. తీర ప్రాంత పరిరక్షణలో భాగంగా తీర కోతను అరికట్టేందుకు పోర్ట్ ప్రతి సంవత్సరం సుమారు రూ.20 కోట్ల వ్యయంతో బీచ్ నరిష్‌మెంట్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. అలాగే షోర్-టు-షిప్ పవర్ సప్లై వ్యవస్థలు, బెర్త్‌ల ఆధునీకరణ, దుమ్ము ఉద్గారాలు తగ్గించే కవర్డ్ స్టోరేజ్ షెడ్ల నిర్మాణం వంటి చర్యల ద్వారా ఉద్గారాల తగ్గింపుకు కృషి చేస్తోంది. సామాజిక బాధ్యత కార్యక్రమాల అమలులోనూ పోర్ట్ విశిష్టత కనబరుస్తూ నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య ప్రోత్సాహం రంగాల్లో ప్రతిష్టాత్మక సీఎస్సార్ అవార్డులను అందుకుంది. విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1 కోటి విరాళం అందించింది. అలాగే విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.7.23 కోట్ల సిఎస్సార్ నిధులను మంజూరు చేయగా, అందులో రూ.4.31 కోట్లను ఇప్పటికే విడుదల చేసింది. పోర్ట్ చేపట్టిన సుస్థిరత చర్యలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను స్వతంత్రంగా పరిశీలించిన అనంతరం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ ఈఎస్‌జి సర్క్యులారిటీ సంస్థ గ్రీన్ పోర్ట్ సర్టిఫికేట్ ఆఫ్ అక్రెడిటేషన్‌ను ప్రదానం చేసింది. ఈ గుర్తింపు ద్వారా పర్యావరణహిత, సుస్థిర పోర్టు కార్యకలాపాల్లో విశాఖపట్నం పోర్ట్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది.

CLASSIFIEDS

SITUATION VACANT

★ A leading Construction and Interiors Company is looking for dynamic Sales Professionals. contact 7989580108, hr@ogipl.in
(Ro.No.8896)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## మడగడ వ్యూ పాయింట్ వద్ద యోగాంధ్ర క్యాంపెయిన్‌కు స్థల పరిశీలన



అరకురూరల్, 04 జూన్, ప్రభాతవార్త

అరకులోయలో జాయింట్ కలెక్టర్ పర్యటన, యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యామ్నాయ స్థలం పరిశీలన, కొత్త రేషన్ షాపు ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాణి శ్రీపూజ నేడు అరకులోయ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను, ప్రభుత్వ ప్రతిపాదనలపై ఆమె అధికారులతో సమీక్షించారు. 'యోగాంధ్ర క్యాంపెయిన్ 2026' స్థల పరిశీలన "యోగాంధ్ర క్యాంపెయిన్ 2026" కార్యక్రమానికి సంబంధించి అరకులోయ మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మాడగడ వ్యూ పాయింట్‌ను జాయింట్ కలెక్టర్ సందర్శించారు. మండల స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమ నిర్వహణకు అవసరమైన ప్రత్యామ్నాయ స్థలాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. అక్కడ పరిస్థితి వాతావరణం అనుకూలతపై అధికారులతో సమీక్ష, అనంతరం అక్కడ అందుబాటులో ఉన్న వస తులు, భద్రత ఏర్పాట్లపై అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. అరకులోయ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును జాయింట్ కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. రేషన్ డీలర్‌కు సరుకుల విక్రాలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ దుకాణం ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ అక్కడి డీలర్‌తో రేషన్ పంపిణీ, కచ్చితంగా ఉండాలని ఎలాంటి అవకతవకులు చూసుకోవాలని ఆమె తెలిపారు. నిరుపేదలకు సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు సరుకులను సకాలంలో, పారదర్శకంగా అందించాలని డీలర్‌ను ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక రెవెన్యూ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా ప్రగతికి దిక్సూచి ఎస్.ఎఫ్.ఎస్.

### మేధా తయారీలో మేటిగా గుర్తింపు -నూతన భవన ప్రారంభోత్సవంలో జి.ఎం.సురేష్ బాబు

విశాఖపట్నం, 4 జూన్, ప్రభాతవార్త



సీతమ్మదారులోని ఎస్.ఎఫ్.ఎస్ ఉన్నత పాఠశాల విద్యా,విజ్ఞాన, రంగాల ప్రగతికి దిక్సూచిగా నిలుస్తున్నదని ప్రోవిన్సీఎల్, ఎస్ఎఫ్ఎస్ స్కూల్స్ జనరల్ మేనేజర్ రెవరెండ్ ఫాదర్ బి.సురేష్ బాబు అన్నారు. సీతమ్మధార స్కూల్ ప్రాంగణంలో గురువారం సాయంత్రం నూతన భవనాన్ని ఆయన ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974లో సుమారు 245 మందితో ఆరంభమైన ఎస్ఎఫ్ఎస్ స్కూలు ఎంతోమంది జాతీయ, అంతర్జాతీయ మేధో సంపత్తిని ప్రపంచానికి అందించిందన్నారు. ఎస్.ఎఫ్.ఎస్. స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ మనోజ్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల ఎస్ఎఫ్ఎస్ స్కూల్ పాఠశాల దినదినాభివృద్ధి చెందుతున్నదన్నారు. ఎంతోమంది ఐ.ఏ.ఎస్ అధికారులను, ఇంజనీర్లు, వైద్యాధికారులను, విజ్ఞానవేత్తలను ప్రపంచానికి అందించిన ఘనత ఎస్ఎఫ్ఎస్ స్కూలుదన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శీను బాబు మాట్లాడుతూ ఎక్కడ మెరుగైన సౌకర్యాలు ఉంటాయో అక్కడ సత్ఫలితాలు శతశాతం ఉంటాయన్నారు.విద్యా, సాంస్కృతిక, క్రీడారంగాల్లో ఎస్ఎఫ్ఎస్ ప్రగతి శ్లాఘనీయమైనదన్నారు. నూతన భవన గ్రౌండ్ ఫ్లోర్‌లను సెయింట్ ఆలోసిస్ ప్రెసిడెంట్ థామస్ పెరుమల్లి ప్రారంభించగా, మొదటి అంతస్తును బి.సురేష్ బాబు, రెండవ అంతస్తును రెవరెండ్ ఫాదర్ జోసెఫ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూలు ఐఎస్ఓ సర్టిఫికేట్‌ను ఎస్ఎఫ్ఎస్ జనరల్ మేనేజర్ సురేష్ బాబు స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్‌కు అందించారు. ఫాదర్ జోజి, సీబీఎస్సీ ప్రిన్సిపల్ ఫాదర్ విజయ్,సంఘ సేవకులు దామోదర్, విజయ్ శేఖర్ భాస్కర్ రెడ్డి,వర్గీస్ జిల్లా విద్యా శాఖధికారులు పాల్గొన్నారు.

## మురికికాల్వల్లో మంచినీటి బోర్లా?

### డ్రైనేజీ నిర్వహణ తీరు పట్ల గంటా ఫైర్ -త్వరితగతిన భీమిలి రోడ్ల విస్తరణకు ఆదేశం



విశాఖపట్నం, జూన్ 4,ప్రభాతవార్త

మురికికాల్వల్లో బోర్లు తవ్వి నీరు వినియోగి స్తున్న వారికి భారీ జరిమానాలు విధించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. కలుషితమైన నీటి వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలకు ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. తగరపువలసలో తీవ్రంగా ఉన్న డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలను గురువారం ఆయన పరిశీలించారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీలో సాఫీగా ప్రవహించాల్సిన మురుగు నీటికి అడ్డంగా ఉన్న బోర్లు, మోటర్లు చూసి ఫైర్ అయ్యారు. పాతికేళ్లుగా ఈ బోర్లు వాడకంలో ఉన్నాయని స్థానికులు అధికారుల తీరు పట్ల అసహనాన్ని ప్రదర్శించారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలకు జోనల్ కమిషనర్ ఎం.విజయ్ కుమార్‌ను ఆదేశించారు. మెయిన్ రోడ్డు పై వ్యాపారాల కారణంగా తగరపువలస జంక్షన్ లో నెలకొంటున్న ట్రాఫిక్ జామ్ అంశాన్ని తీవ్రంగా పరిగణించాలని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే నెల నుంచి అందుబాటులోకి రానున్న నేపథ్యంలో భీమిలి- తగరపువలస రోడ్డు కీలకం కానుందని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన మొదలు పెట్టాలన్నారు. అలాగే భీమిలి మెయిన్ రోడ్డు, నరసింహస్వామి ఆలయం రోడ్డు, బీచ్ రోడ్డు, గంట స్తంభం - బీచ్ రోడ్డు విస్తరణ ప్రతిపాదనల తక్షణమే కార్యరూపంలోకి తీసుకురావాలని చెప్పారు. భీమిలి అభివృద్ధి కోసం మంత్రి పి.నారాయణ, కమిషనర్ కేతన్ గార్గ్‌లతో క్షేత్రస్థాయిలో పర్యటిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, ఈఈ వెంకట రావు, కూటమి నాయకులు గాడు చిన్ని కుమారి లక్ష్మి, తమ్మిన సూరిబాబు, దంది వెంకటేష్, గరే సదానంద, పరిమి భువనేశ్వరి, కొప్పల కృష్ణ, నీలాపు శంకర్ రెడ్డి, దొంతల సూర్య, పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు ఎస్పీ బాలసుబ్రమణ్యం



విశాఖపట్నం జూన్ 4 ప్రభాతవార్త

దక్షిణ కోస్తా రైల్వేలో భాగమైన విశాఖపట్నం మర్రిపాలెం రైల్వేక్వార్టర్స్ కాలనీ కేర్ టీం వారి ఆధ్వర్యంలో వనవిహార్ పార్క్ లో ఏర్పాటుచేసిన బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం వద్ద దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 80వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంతాల రాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ పాల్గొన్నారు. ముందుగా బాలు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కొంతాల రాజు ప్రసంగిస్తూ తన మధుర గాత్రంతో ఎందరో హీరోలకు కమెడియన్స్‌కు పాటలు పాడి తెలుగు చలనచిత్ర సీమకు వన్నె తెచ్చిన బాలు సంగీత ప్రపంచంలో నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ మాట్లాడుతూ ఒక తెలుగు భాషలోనే కాకుండా వివిధ భాషలలో సినీ గీతాలను భక్తి గీతాలను లలిత గీతాలను ఆలపించి తెలుగు సినీ పరిశ్రమ ద్వారా తెలుగువారి హృదయాలలో కలకాలం చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కదిలి వీరస్వామి, సిహెచ్ సత్యనారాయణ, ఎం.మస్తాన్ రెడ్డి, వి.ప్రభాకర్, ఎంఎస్ మాధవ్, పుండరీ కుమార్ వివిధ సాంస్కృతిక సంస్థల అధినేతలు కళాభిమానులు బాలు అభిమానులు కాలనీకేర్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వెండర్ జోన్‌కు శంకుస్థాపన

విశాఖపట్నం జూన్ 4 ప్రభాతవార్త



ఎండాడ ఆర్.ఆర్.ఆర్. సెంటర్ దగ్గర జీవీఎంసీ స్మార్ట్ వెండింగ్ జోన్‌కు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో శ్రీకారం చుట్టిన వెండర్ జోన్ విధానం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో రోడ్ల పక్కన తోపుడు బళ్ల వంటి వ్యాపారాల వల్ల ట్రాఫిక్‌కి ఇబ్బంది కలుగుతోందని చెబుతూ వారి జీవనోపాధికి ఇబ్బంది లేకుండా రూ.1.5 కోట్లతో కంటైనర్ వెండర్ జోన్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. 50 నుంచి 70 మందికి వ్యాపారాలకు కేటాయించే అవకాశమున్న ఈ జోన్‌లో టాయ్ లెట్లు, మంచినీరు, లైట్లు, సిటింగ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్కింగ్ వంటి సౌకర్యాలు సహా సోలార్ పవర్ కూడా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఈఈ శాంతిరాజు, కూటమి నాయకులు చెల్లపల్లి సన్యాసిరావు, లొడగల అప్పారావు, చెల్లపల్లి గోపి, దొరబాబు, మంగాదేవి, రవికుమార్, సారిపల్లి శ్రీను, దేవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ డాక్యుమెంట్ సృష్టించిన నిందితుడికి రిమాండ్

ఆరిలోవ, జూన్ 4, ప్రభాతవార్త

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి 222 గజాల స్థలాన్ని కబ్జా చేసే నకిలీ డాక్యుమెంట్ తయారు చేయడంతో ఆరిలోవ పోలీసులు ఆ నిందితుణ్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శాంతి భద్రతల ఎస్సై వై. కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ... ఆరిలోవ ప్రాంతానికి చెందిన పోలవరపు సందీప్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక 13వ వార్డు దారపాలెంలో 222 గజాల స్థలాన్ని కంచర్ల సందీప్ అనే వ్యక్తి కబ్జా చేసేందుకు నకిలీ పత్రాలు సృష్టించడంతో విషయం తెలుసుకున్న స్థలం యజమాని రూపాదేవి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టిన అధికారులు నిందితుడు అయిన సందీప్ నకిలీ పత్రాలు సృష్టించినట్టు ధ్రువీకరించడంతో పోలీసులు సందీప్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన గంటా



పద్మనాభం, జూన్ 4, ప్రభాతవార్త

మండలంలో రేవిడి గ్రామంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపట్టిన రీ సర్వేలో భాగంగా అర్హులైన రైతులకు రాజుముద్రతో కూడిన పట్టాదారు పాసపుస్తకాలను గురువారం గ్రామ సచివాల యం వద్ద భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అందజేసారు. గ్రామంలో 1186 మంది రైతులకు పాసపుస్తకాలు ఇవ్వాల్సి ఉండగా 983 మంది రైతులకు మొదటి విడతగా ఆయన పాస్‌పుస్తకాలను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల హక్కులను పరిరక్షించి, భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. రైతుల సమస్యలను పెడచెవిన పెడితే సహించేది లేదని ఆయన రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. ప్రజోపయోగ ప్రాజెక్టులను తీసుకొచ్చి ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై అర్థం లేని ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన వైసీపీని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చంద్రశేఖర్ ,ఎండిఒ నగేష్, పార్టీ అధ్యక్షులు రమణ,నాయకులు దాము, అప్పలనాయుడు, గంగరాజు, నందీష్, లీలావతి, నందినీ, అచ్చుంనాయుడు, చైర్మనులు గణేష, బార్నాల శ్రీను, పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నివారణకు ప్రజాభాగస్వామ్యం అవసరం

### డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి

ఆనందపురం, జూన్ 4, ప్రభాతవార్త



ఆనందపురం మండల వెలుగు కార్యాలయంలో గురువారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, డీఆర్‌డీఏ, సెర్ప్ సంయుక్త ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందని, ముఖ్యంగా బాలికలు, మహిళలు దీని బారిన పడుతున్నారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామీణ ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా ఈ సమస్యను అరికట్టవచ్చన్నారు. సైబర్ ట్రాఫికింగ్ పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజ్వల ట్రైనింగ్ కోఆర్డినేటర్ అంబర్ సింగ్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ప్రారంభ దశలోనే అడ్డుకుంటే అనేక మంది బాలికలు, మహిళలను రక్షించవచ్చని చెప్పారు. సైబర్ మాధ్యమాల ద్వారా జరిగే మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, సైబర్ ట్రాఫికింగ్, సంబంధిత చట్టాలు, సఖి కేంద్రాలు, భరోసా సేవలు, చైల్డ్‌లైన్, పోలీస్ అత్యవసర సేవల టోల్‌ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాణి, భూపాల్‌తో పాటు మండలంలోని గ్రామ సంస్థల సహాయకులు పాల్గొన్నారు.

## పాండ్రంగి గ్రామంలో మంచినీటి బోరును ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్



పద్మనాభం, జూన్ 4, ప్రభాతవార్త

మండలంలో పాండ్రంగి గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు డి అబ్రహం తన ఏసుక్రీస్తు సంస్థ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరుబావిని గురువారం పాండ్రంగి పిఎసిఎస్ అధ్యక్షులు బార్నాల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్రహంను నాయకులు, మహిళలు అభినందిచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి మహంతి అప్పలరమణ, గ్రామ టీడీపీ అధ్యక్షుడు తాటిపూడి కృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

## భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ తల్లి

### శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ధర్మకర్తల మండలి సభ్యులు సాలాపు రామారావు

గాజువాక,జూన్ 4,ప్రభాతవార్త



విశాఖ పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 80 ఏళ్ల చరిత్ర కలిగిన సింధియా శ్రీశ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మ వారి వార్షిక మహోత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. హిందుస్థాన్ షిప్‌యార్డ్ ఉద్యోగుల ఒక్క రోజు వేతనంతో కొలువుదీరిన అమ్మవారి వేడుకల్లో భాగంగా తొలిరోజు మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ 'పుట్ట బంగారం' కార్యక్రమాన్ని, ఘటాల ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ పెద్దలు కంబాల లక్ష్మణరావు, శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ధర్మకర్తల మండలి డైరెక్టర్ సాలాపు రామారావు ముఖ్య అతిథులుగా హాజరై భక్తిప్రపత్తులతో తొలిగటాలను ఎత్తారు. అనంతరం సాలాపు రామారావు విలేకరులతో మాట్లాడుతూ.. మరిడిమాంబ అమ్మవారు భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి అని కొనియాడారు. వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీ నాడు నిర్వహించే ముగింపు 'పెద్ద పండుగ'కు భక్తులంతా భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వి.రమణ, వరలక్ష్మి, దేవి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వైకాపా అరాచక పాలన అంతమై రెండేళ్లు



### గాజువాకలో టీడీపీ సంబరాలు

గాజువాక,జూన్ 4,ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనను ప్రజలు తిప్పికొట్టి భూస్థాపితం చేసి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గాజువాక నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు గురువారం ఘనంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో గొడ్డలి పార్టీ నాయకులకు ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టినా వారి వైఖరిలో మార్పు రాకపోవడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల ప్రజారంజక పాలన, అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైకాపా నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. వైకాపాకు దమ్ముంటే వారి ఐదేళ్ల అరాచక పాలనపై, కూటమి ప్రభుత్వ రెండేళ్ల ప్రగతిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. నాయకులు దేముడు, పోతన వెంకటేశ్వరరావు, పిన్నింటి భాస్కరరావు, పి.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

### కూర్మన్నపాలెంలో వైకాపా నిరసన



గాజువాక,జూన్ 4,ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలను నిలువునా వెన్నుపోటు పొడిచి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గాజువాక నియోజకవర్గం కూర్మన్నపాలెం జంక్షన్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైకాపా పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఈ ధర్నాలో పాల్గొని ప్రభుత్వ తీరుపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ఈ రెండేళ్లలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను వంచించారని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, వార్డు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరం



### -6న బహుమతుల ప్రధానం

గాజువాక,జూన్ 4,ప్రభాతవార్త

గాజువాక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం గురువారంతో విజయవంతంగా ముగిసింది. శిబిరంలో భాగంగా విద్యార్థులకు కథలు చదవడం, రాయడం, చెప్పడంతో పాటు సృజనాత్మకతను పెంపొందించేలా ఫోటో ఫ్రేముల తయారీపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. తాము స్వయంగా తయారు చేసిన ఫోటో ఫ్రేములను విద్యార్థులు గ్రంథాలయంలో ప్రదర్శించారు. గ్రంథాలయ అధికారిణి బి.సూర్యకళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జాతీయ గీతాలాపనతో ముగిసింది. ఈ వేసవి శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు 6న పెద్దల చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## ఆరిలోవ ఇన్‌చార్జి సిఐగా ఉమామహేశ్వరరావు నియామకం

ఆరిలోవ, జూన్ 4, ప్రభాతవార్త



నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు గురువారం ఆరిలోవ పోలీస్ స్టేషన్‌కు ఇంచార్జ్ సిఐగా జి.ఉమామహేశ్వర రావు నియామితులయ్యారు. 2004 బ్యాచ్‌కు చెందిన ఈయన గతంలో పరవాడ, స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్, శ్రీకాకుళం టూ టౌన్, ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసే అనుభవం ఉంది. ప్రస్తుతం సిటీ విఆర్‌లో ఉండగా ఈయనను ఆరిలోవ సీఐగా సిపి ఎటాచ్మెంట్ ఇచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న హెచ్.మల్లేశ్వరరావు ఇటీవలే డీసీపీగా పదోన్నతి లభించిన విషయం తెలిసినదే.

## సిల్వర్ ఓక్స్ స్కూల్‌లో పోష్ అవగాహన సదస్సులు విజయవంతం



విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

కొమ్మాడి క్యాంపస్‌లోని సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ బోధన, బోధనేతర సిబ్బంది కోసం పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ (పోష్) అంశంపై రెండు అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించారు. విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వీసీఎస్సీ) అసోసియేట్ డైరెక్టర్ సీమా సిక్రి ఈ సదస్సులకు ప్రధాన వక్తగా హాజరై పోష్ చట్టం, మార్గదర్శకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సదస్సుల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ) ఏర్పాటు, దాని విధులు, శారీరక, మానసిక, అశాబ్దిక వేధింపుల స్వరూపం, ఫిర్యాదు నమోదు విధానం, పరిష్కార ప్రక్రియలతో పాటు పలు కేస్ స్టడీలను చర్చించారు. దీంతో పాల్గొన్న సిబ్బందికి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పడింది. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా చర్చల్లో పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశాన్ని కల్పించిన ప్రిన్సిపాల్ ఎ. లక్ష్మీ శోభ, వైస్ ప్రిన్సిపాల్ షీరాజ్ హుస్సేనీ సుల్తానా కి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన వాలంటీర్ కళ్యాణ్ ని ప్రత్యేకంగా అభినందించారు. సురక్షితమైన, గౌరవప్రదమైన మరియు సమ్మిళితమైన కార్యాలయ వాతావరణం ఏర్పాటుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## అంబేద్కర్ భవన్‌లో గ్రూప్ 2 కోచింగ్ ప్రారంభం

### పేద నిరుద్యోగులకు చక్కని అవకాశమన్న ఎమ్మెల్యే కొండ్రు మురళి -ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త



అంబేద్కర్ భవన్‌లో పేద విద్యార్థులను ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దే గ్రూపు-1, 2 కోచింగ్‌ను ప్రారంభించడం ఉత్తరాంధ్ర పేదలకు శుభవార్తని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండ్రు మురళి అన్నారు. గురువారం రామాటాకీస్ దరి అంబేద్కర్ భవన్‌లో ఆయన గ్రూపు 2 కోచింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భవన్, నవీన్ ఐఏఎస్ అకాడెమీలు సంయుక్తంగా ఈ అత్యున్నత కోర్సులు పేదల కోసం అందించడం అసాధారణమైన విషయమన్నారు. ఉత్తరాంధ్ర గ్రామీణ ప్రాంతాల్లో మెరికల్లాంటి విద్యార్థులున్నారని అలాంటి వారిని ఇలాంటి చోట్ల సాన పెడితే కేంద్ర రాష్ట్ర ఉద్యోగాల్లో ముత్యాల్లా రాణిస్తారన్నారు. నవీన్ ఐఏఎస్ అకాడెమీ ద్వారా ఇప్పటికే ఎంతో మంది ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, అలాంటి మంచి సంస్థ ద్వారా అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ వారు కోచింగ్ ఇప్పించడం శుభ పరిణామమన్నారు. సక్సెస్ అనేది ఒక్క రోజులో అయ్యే అదృష్టం కాదని నిరంతరం పుస్తకాలతో కుస్తీ చేస్తేనే ప్రపంచం గర్వపడే అధికారులుగా ఎంపికవుతారని చెప్పారు. కలలతో పాటు వాటిని సాకారం చేసుకునే నిరంతర శ్రమ కూడా ఉండాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ మెమోరిల్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు కళ్యాణరావు, జేవీ ప్రభాకర్‌లు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ ఇవ్వాలన్నదే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే నవీన్ ఐఏఎస్ అకాడెమీతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో పాటు ఆర్థికంగా వెనకబడిన వారందరికీ ఈ కోచింగ్‌లో ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. నవీన్ అకాడెమీ డైరెక్టర్ పి. దివ్య కాంతిమై మాట్లాడుతూ 13 ఏళ్లుగా ఐఏఎస్ కోచింగ్ ఇవ్వడంలో తమ సంస్థకు అనుభవం ఉందన్నారు. తమ సంస్థ ద్వారా ఇప్పటికే వందలాది మంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నత స్థానాల్లో అధికారులుగా ఉన్నారనడానికి గర్వపడుతున్నామన్నారు. ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు రాష్ట్ర గ్రూపు 1, 2 అధికారులే కాకుండా ఎసఎస్‌సీ, సీజీఎల్, తదితర పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు అనేమ మంది ఉన్నట్టు వివరించారు. అంబేద్కర్ మెమోరిల్ సొసైటీ విజ్ఞాన కేంద్రం ఛైర్మన్ డా.గారా సత్యన్నారాయణ మాట్లాడుతూ పేద ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీలకు దూరమవుతున్న ఖరీదైన కోచింగ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ కోచింగ్ ద్వారా భవిష్యత్తులో అనేక మంది గ్రూపు 1, 2 అధికారులయ్యే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ కార్యవర్గ సభ్యులు, నవీన్ ఐఏఎస్ అకాడమీ ఫాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్, టీడీఆర్ మంజూరుల ప్రక్రియలో..

## అవినీతికి పాల్పడితే వహించేది లేదు

### ప్రణాళికాధికారులు, సిబ్బందికి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ హెచ్చరిక

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త :



విశాఖ నగర పరిధిలో గల భవన నిర్మాణాల అనుమతులు, ఎల్ఆర్ఎస్, టీడీఆర్‌ల మంజూరు లపై జాప్యం లేకుండా నిర్ణీత కాలంలో పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, విధుల నిర్వహణలో జాప్యం కనబరిచినా, అవినీతికి పాల్పడినా శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పట్టణ ప్రణాధికా అధికారులకు ఆదేశించారు. గురువారం ఆయన చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు, ఇతర ప్లానింగ్ అధికారులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు తమ భవనాలు నిర్మించుకునేందుకు అనుమతులు కోరుతూ జీవీఎంసీ కి పలు అర్జీలు పెట్టిఉన్నారని వాటిని సకాలంలో పరిష్కరించడంలో చాలా జాప్యం టౌన్ ప్లానింగ్ అధికారులు కనబరుస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా ఎల్ఆర్ఎస్ మంజూరు ప్రక్రియలో కూడా జాప్యం కనపరుస్తున్నారని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్, టిడిఆర్ మంజూరుల ప్రక్రియలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా అధికారులు పనిచేయాలని, అవినీతికి పాల్పడినట్లు తేలినా లేదా ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు. విధుల నిర్వహణలో జాప్యం, నిర్లక్ష్యం, అవినీతి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఏపీ డిపిఎంఎస్ పోర్టల్ ద్వారా నమోదైన బిల్డింగ్ అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలించి రెండు రోజులు కంటే ఎక్కువగా జాప్యం లేకుండా వెంటనే పై అధికారులకు పంపించి భవన నిర్మాణాల మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ లను కూడా ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని, ప్రణాళిక అధికారులు, సర్వేయర్ల విధి నిర్వహణలో, లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్స్ అనుమతుల నమోదు ప్రక్రియలో కూడా జాప్యం, లోపాలు కనిపిస్తున్నాయని ఇకపై జాప్యానికి కనబరిస్తే సహించేది లేదని కమిషనర్ హెచ్చరిస్తూ పరిష్కార దిశగా ప్రణాళికయుతమైన చర్యలను వెంటనే చేపట్టాలని చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్ రావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్షలో సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపిలు మధుసూదనరావు ,రామ్మోహన్, ఏసీపీలు తిరుపతిరావు, రామలింగేశ్వర రెడ్డి, ఝాన్సీ, లక్ష్మి సబ్బం శాస్త్రి, రామకృష్ణ, టిపివోలు, టీపీబివోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ విశాఖే లక్ష్యం

### అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని వీఎంఆర్డిఏ, గ్రీన్ క్లైమేట్ టీం నేతృత్వంలో కైలాసగిరిపై విత్తన బంతులను వెదజల్లిన కమీషనర్ తేజ్ భరత్ -మొక్కలు నాటి పది వేల విత్తన బంతులు విసిరిన కమీషనర్, గ్రీన్ క్లైమేట్ టీం సభ్యులు

విశాఖపట్నం జూన్ 4, ప్రభాతవార్త

విశాఖ నగరాన్ని గ్రీన్ విశాఖగా మార్చడమే అందరి లక్ష్యం కావాలని వీఎంఆర్డీఏ కమీషనర్ ఎన్.తేజ్ భరత్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కైలాసగిరిపై విత్తన బంతులను వెదజల్లే కార్యక్రమాన్ని మెట్రో పాలిటన్ కమీషనర్ ఎన్.తేజ్ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా కైలాసగిరి తెలుగు మ్యూజియం సమీపంలో మొక్కలు నాటారు. అనంతరం విఎంఆర్‌డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ తేజ్ భరత్, త్రిశూల్ వద్ద కొండ పైనుంచి విత్తన బంతులను విసిరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్‌గోపాల్ సూచనలతో పర్యావరణ పరిరక్షణ కోసం విత్తన బంతులను విసిరే కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. అలానే 70 శాతం ఆవు పేడ, 30 శాతం మట్టి, 3 దేశీయ అడవి జాతి విత్తనాలు వినియోగించి ఈ విత్తనాల బంతులు తయారు చేయడం జరిగిందని, ప్రధానంగా ఈ విత్తనాల బంతుల్లో రావి, మర్రి, జువ్వి, వేప,రేల, మారేడు, నేరేడు, అంకుడు, తురాయి, దిరిసెన, గంగరావి, కొంకుడు, చింత, సీమ చింత, శీతాఫలం, రామాఫలం, సపోటా, జామ, దానిమ్మ, నారింజ, పొగడ, పనస, దేవకాంచన, ఏనుగు గురివింద, గంగరావి, తెల్ల మద్ది, నల్ల మద్ది, బాదం, అడివి బాదం తదితర 70 రకాల విత్తనాలు వినియోగించి విత్తనాల బంతులు తయారు చేయడం జరిగింది అన్నారు. వాతావరణ కాలుష్యంతో పర్యావరణంలో పెను మార్పులు సంభవిస్తున్నాయని, తద్వార భూతాపం విపరీతంగా పెరిగి ప్రకృతి వైపరీత్యాలు తరచు సంభవిస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకోవల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను విధిగా నాటాలన్నారు. వీఎంఆర్డీఏ పరిధిలో విరివిగా మొక్కలను పెంచడం కోసం తగిన ప్రణాళికలను రుపొందిస్తున్నామని, మరీ ముఖ్యంగా విశాఖను గ్రీన్ విశాఖగా మార్చటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమన్నారు. వివిధ వృక్షజాతులకు చెందిన విత్తనాలను మట్టితో చేసిన సుమారు 10000 బంతులను గ్రీన్ క్లైమేట్, విశాఖ వారి పర్యవేక్షణలో కైలాసగిరి కొండపై వెదజల్లడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణలో తమవంతు బాధ్యతగా అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, కార్యదర్శి మురళీకృష్ణ, డిఎఫ్ఓ శశిరేష,ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, సీఏఓ హరిప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్లు రాంబాబు, మధుసూదనరావు, ఇతర ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది, గ్రీన్ క్లైమేట్ ఎన్జీఓ సమన్వయకర్తలు జె.రాజేశ్వరి, ఐ.కృష్ణ కుమారి, పి.మాలతి, పి.భాస్కర్ పాల్గొన్నారు.

vsp10:vsp10.qxd 04-06-2026 21:34 Page 1







## ఉపమాక వెంకన్న ఆలయంలో చోరీపై లోతుగా దర్యాప్తు.!

### అన్ని కోణాల్లో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

(నక్కపల్లి, ప్రభాతవార్త):



మండలం లోని ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయంలో చోరీ కేసును జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా తీసుకొని లోతుగా నిందితులను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. వీలైనంత త్వరగా దొంగలను పట్టుకోవడానికి అన్ని కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు తీవ్రతరం చేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో 6 దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సీఐలు జె.మురళీ, రామకృష్ణ, ఎస్ఐలు సన్నిబాబు, విజయ్, మహిళా ఎస్సై సాహిబా అంజుమా నేతృత్వంలో ఆరు టీమ్ల ను ఏర్పాటు ఏర్పాటుచేసి అన్ని ప్రాంతాల్లో దర్యాప్తు మొదలుపెట్టారు. ప్రధానంగా చోరీకి పాల్పడిన నిందితులు ముఖమునకు గుడ్డ కట్టుకోవడం వల్ల వారి ముఖబింబాలను గుర్తించడంలో పోలీసులకు కష్టతరమవుతుంది. ఏది ఏమైనప్పటికీ వారి సిసి ఫుటేజ్ లు చేతి ముద్రలు ఆధారంగా ఇది పాత నేరస్తులు పని లేక ఎక్కడి నుంచైనా వచ్చి ఈ చోరీకి పాల్పడ్డారా అనేది దర్యాప్తు అన్ని కోణాల్లోముమ్మరం చేశారు.వీరితోపాటు జిల్లా కేంద్రంలో నిరంతరం పనిచేసే ఐటీ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) సాంకేతిక బృందాన్ని కూడా నియమించారు. ఈ బృందం మంగళవారం రాత్రి నుంచి బుధవారం వేకువజాము వరకూ దొంగతనం జరిగిన ఆలయ పరిసరాల్లో ఏ సెల్ టవర్ నుంచి మొబైల్ ఫోన్లు వాడారు ? కొత్త నెంబర్లు ఏమైనా వున్నాయా ? అనే కోణంలో నిశితంగా పరిశీలన నిర్వహిస్తున్నారు. ఉపమాక ఆలయం, పరిసరాల్లోనూ, నక్కపల్లి సహా పలు హైవే జంక్షన్లలో సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఉపమాక వెంకన్న ఆలయంలో దొంగతనానికి పాల్పడిన నిందితులు ఆలయానికి వెనుక వున్న తోటలో వెండి, బంగారు వస్తువుల మూటను ఎందుకు వదిలేశారు ? ఆలయంలో దొంగతనానికి ఏ మార్గంలో వచ్చారు ? వారు ఏ వాహనం వాడారనే దానిపై స్పష్టత ఇంకా రాలేదు. దాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేశారు. గురువారం మధ్యాహ్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సీఐలు మురళీ, ఎల్.రామకృష్ణ, తదితరులు మరోసారి ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ పరిసరాలను కూడా గమనించారు. వీలైనంత త్వరగా ఈ కేసు మిస్టరీని చేధించాలన్న సంకల్పంతో పోలీస్ బృందాలున్నాయి. ఏది ఏమైనాప్పటికీ అత్యంత వేగంగా ఈ చోరీ కేసును పూర్తి చేయరు ఉద్దేశంతో పోలీసులు గాలింపు చర్యలు మొదలుపెట్టారు. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో గాలింపు చర్యలు ముమ్మరం చేశామని వేగవంతంగా చోరీకి పాల్పడిన నిందితులను పట్టుకుని తీరుతామని డిఎస్పి శ్రీనివాసరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

## గ్రామాలు పచ్చదనంతో నిండి ఉండాలి : రామ్‌కి

అనకాపల్లి, జూన్ 4, (ప్రభాత వార్త):



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చసి గ్రామాలు పచ్చదనంతో నిండి ఉండాలని అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరిశెట్టి రామ్‌కి పిలుపునిచ్చారు. అనకాపల్లి మండలం వేటజంగాలపాలెం గ్రామం, మాజీ మంత్రి , స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాలు మేరకు గురువారం కూటమి నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కూటమి నాయకులకు దిశ దశ నిర్దేశం చేశారు. గ్రామాల్లో పచ్చదనంతో నిండి ఉండాలని మొక్కలు నాటి కార్యక్రమం చేపట్టారు. గ్రామ కూటమి నాయకులతో సమావేశమై గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలు అడిగి తెలుసుకుని, ఆ సమస్యలను రామకృష్ణకి తెలియ జేయగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్యలను అక్కడే పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు చేశారు. మిగిలిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేసే బ్రాహ్మణ అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వేటజంగాలపాలెం, అనకాపల్లి మండలం కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి



### వైఎస్సార్‌సీపీ నేతలకు బీజేపీ హెచ్చరిక

( అచ్యుతాపురం, జూన్ 4, ప్రభాతవార్త ):

ఎంపీ సీఎం రమేష్‌పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించబోమని ఎలమంచిలి నియోజకవర్గ బీజేపీ నాయకులు హెచ్చరించారు. పంచదారల కొండలో గ్రావెల్ తవ్వకాల అంశంపై పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతే వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొరుపోలు చిన్నారావు సూచించారు. అచ్యుతాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రావెల్ తవ్వకాల చరిత్రను తెలుసుకోకుండా కూటమి నాయకులు, ఎంపీ సీఎం రమేష్‌పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కొన్ని పత్రికలు, టెలివిజన్ చానళ్లలో వచ్చిన కథనాలను ఖండిస్తున్నట్లు తెలిపారు.ఆధారాలు లేకుండా అసత్య ప్రచారం చేస్తే పరువునష్టం దావాలు వేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలను వైఎస్సార్‌సీపీ నాయకులు విరమించుకోవాలని కోరారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే పంచదారల కొండ ప్రాంతంలో భారీ స్థాయిలో గ్రావెల్ తవ్వకాలు జరిగాయని, ఈ అంశంపై విమర్శలు చేసే ముందు మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ వాస్తవాలను తెలుసుకోవాలని చిన్నారావు పేర్కొన్నారు. సమావేశంలో అచ్యుతాపురం మండల బీజేపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డ వైకాపా

### నవరత్నాల హామీ పత్రాలను దగ్ధం చేసిన కార్యకర్తలు.. నక్కపల్లిలో మనోహరం.!

(నక్కపల్లి, ప్రభాతవార్త):



కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి రెండేళ్లు పూర్తి అయినా నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలలో ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం పాయకరావుపేట నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగుల సారథ్యంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో నక్కపల్లిలో నిరసన చేపట్టారు. ఈ మేరకు కాంప్లెక్స్ ఆవరణలో కూటమి ప్రభుత్వ వైఫల్యలపై నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున కార్యకర్తలు మానవహారం నిర్వహించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఇచ్చిన నవరత్నాల హామీల కరపత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ రెండు సంవత్సరాలు కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను అన్ని రంగాలలో మోసం చేస్తూ వచ్చారని, డీఎస్సీ పేరు మీద దగా చేశారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు విషయంలో మోసం చేస్తూ వచ్చిన కార్యక్రమాలపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలు గ్రహించారని, ప్రజలే కాదు అన్ని వర్గాల వారితోపాటు మేధావులు కూడా గుర్తించాలన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జి వీసం రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ఘనత నాయుడుకే దక్కిందని ఆయనన్నారు. టిడిపి ఎన్నికల గత ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత దేశంలో ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అది ఈనాడు ప్రజల గ్రహించారని ఆయన రాక కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో జడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల అధ్యక్షురాలు ఏనుగు పల్లి రత్నం, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం నరసింహమూర్తి, రాష్ట్ర , జిల్లా, నియోజకవర్గ ,మండల అనుబంధ సంస్థల కన్వీనర్లు,నాయకులు అయినంపూడి మణి రాజు, లొడగల చంద్రరావు, గొర్ల బాబురావు,పొడగట్ల పాపారావు, కొప్పిశెట్టి హరిబాబు, ఎలమంచిలి తాతబాబు, ఎల్లేటి సత్యానారాయణ, కాకర వెంకట్రావు, ఎలమంచిలి చందు, వీసం రాజు, దండు బలరామరాజు, అయినంపూడి సురేష్ రాజు, సురకాసుల గోవిందు, అల్లాడ కొండబాబు, ముద్ద శ్రీను, గంటా తిరుపతిరావు, భార్గవ్ , పల్లా చిన్నబ్బాయి, వెలగా రమేష్, అయినంపూడి సురేష్ రాజు, మండల మహిళా నాయకురాలు, తదితరులు ఉన్నారు.





## చంద్రబాబు రెండేళ్ల పాలనలో అంతా శూన్యమే

### కూటమి పాలనపై వైసీపీ నేతల నిరసన

అనకాపల్లి , జూన్ 4, (ప్రభాత వార్త):



సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయినప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఒరిగిందేమీ లేదని అంతా శూన్యం అని అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆరోపించారు. మాజీ సీఎం వైయస్ జగన్ పిలుపుమేరకు వైసిపి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు ఆధ్వర్యంలో చంద్రబాబు రెండేళ్ల పాలన పై శాంతియుత నిరసన కార్యక్రమం గురువారం చేపట్టారు. స్థానిక నెహ్రూ చౌక్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ అధికార దాహంతో ఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం లో నిరుద్యోగులను, మహిళలను ఇలా అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఈ రెండేళ్ల పాలనలో ప్రజలను తీవ్రంగా మోసగించారని అన్నారు. దీక్షా శిబరం నుండి తాసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా తరలి వెళ్లి చంద్రబాబు పాలనపై నినాదాలు చేశారు. సూపర్ సిక్స్ కరపత్రాలు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దంతులూరు దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, జాజుల రమేష్, కె ఎం నాయుడు, కొణతాల మురళీకృష్ణ, మలసాల కుమార్ రాజా, పెద్ద శెట్టి గోవిందా, బొడ్డేడ శివ పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కేంద్రాల నుంచి ఎస్ఆర్‌కెవిఎం కిట్స్ పంపిణీ

ఎలమంచిలి, జూన్ 4, ప్రభాతవార్త:



పట్టణంలోని భవిత సెంటర్ వద్ద ప్రభుత్వ పాఠశాలలోని విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్స్ గురువారం ఎంఈఓ 2 అరుణ్ కుమార్ మండలంలో గల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేస్తున్నారు. ఈనెల 12వ తారీకు నుండి పాఠశాలలో పునర్ ప్రారంభం అవ్వడానికి సిద్ధంగా ఉండటంతో విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజునే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్స్ అందుబాటులో ఉంటాయని మండల విద్యాశాఖ అధికారి 2 అరుణ్ కుమార్ తెలిపారు.

## రేగుపాలెంలో ఎమ్మెల్యే సుందరపు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

ఎలమంచిలి, జూన్ 4, ప్రభాతవార్త:



మండలంలోని రేగుపాలెం గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని అర్హులైన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అర్హులైన రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించడం అభినందనలు తెలిపారు. రైతులు భూ హక్కులు పరిరక్షించడం, భూమి తాలూకా రికార్డులను పారదర్శకంగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, భూ సంబంధిత సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతుందని అన్నారు. రైతులు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని తడి చెత్త-పొడి చెత్త నిర్వహణ కాంపౌండ్ సందర్శించి పర్యావరణ పరిరక్షణ హరిత అభివృద్ధికి ప్రత్యేకగా తన చేతుల మీదుగా కొబ్బరి మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పంపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, జనసేన నాయకులు లాలం సోమనాయుడు, రాజు, చిట్టిబాబు, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నమ్మకానికి సంకెళ్లు .. వెన్నుపోటుకు రెండేళ్లు

ఎలమంచిలి, జూన్ 4, ప్రభాతవార్త:



వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో యలమంచిలి పట్టణంలో నమ్మకానికి సంకెళ్లు -- వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అధ్యక్షతన నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడికి వెళ్లినా ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ) మాజీ ఎమ్మెల్యే, యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లాకు గత రెండు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం ఎలాంటి శాశ్వత ప్రాజెక్టులను తీసుకురాలేదని, వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీలు కూడా అందించలేదని విమర్శించారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో భోగాపురం ప్రాజెక్టు, ఇన్ఫోసిస్, అదానీ డేటా సెంటర్ వంటి ఎన్నో పరిశ్రమలు వచ్చాయని, యలమంచిలి నియోజకవర్గంలోనే సుమారు రూ. 250 కోట్లతో నిధులు కేటాయించి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం రూ. 2,78,000 కోట్లతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ రంగాన్ని నడిపించిందని, డ్వాక్రా రుణాల మాఫీ కోసం వైఎస్సార్ ఆసరా ద్వారా రూ. 25,000 కోట్లు కేటాయించిందని చెప్పారు. ?ప్రస్తుత ప్రభుత్వం మాత్రం గత సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని చెప్పి, సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను వంచిస్తోందని కరణం ధర్మశ్రీ మండిపడ్డారు. ప్రజల సమస్యలను పక్కదారి పట్టించడానికి చంద్రబాబు, లోకేష్ సరికొత్త నాటకాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. గతంలో ఎన్టీ రామారావు హయాంలో మహానాడు తీర్మానాలకు ప్రాధాన్యత ఉండేదని, కానీ ఇప్పుడు కేవలం ప్రతిపక్షాన్ని తిట్టడమే లక్ష్యంగా 'హైబ్రిడ్ మహానాడు' నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. పోలవరం కుడి కాల్వ ద్వారా భూములు కోల్పోయిన నిర్వాసితులకు కనీస పునరావాసం కల్పించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని, గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన భూ సంస్కరణలపై తప్పుడు ప్రచారాలు చేసి వీరు అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కార్పొరేట్ కాలేజీల్లో కల్పించిన 5 శాతం ఉచిత సీట్ల నిబంధనను కూడా చంద్రబాబు ప్రభుత్వం తొలగించిందని ఆరోపించారు. ?రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల పథకం లేదు, నిరుద్యోగ భృతి లేదు, మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి దగా డీఎస్సీగా మార్చారని కరణం ధర్మశ్రీ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణపై మాట తప్పి, నీరు-చెట్టు, ఉపాధి హామీ పథకాల పేరిట కేవలం తమ కూటమి కార్యకర్తలకు బిల్లులు ఇచ్చుకుంటూ దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ అన్యాయాలకు వత్తాసు పలికితే భవిష్యత్తులో అధికారులే బలికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎలమంచిలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా కార్యక్రమాలు అద్భుతంగా విజయవంతం అయ్యాయని, ప్రజా పక్షాన తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ నెంబర్ బొద్దపు గోవిందు, అనకాపల్లి జిల్లా పార్టీ జాయింట్ సెక్రటరీ బొద్దపు ఎర్రయ్య దొర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధరావు, కిషోర్ రాజు, దేశంశెట్టి శంకర్రావు, అచ్చి నాయుడు, మండల యూత్ అధ్యక్షులు దంతులూరి సంతోష్ వర్మ, జడ్పీటీసీలు సేనాపతి సంధ్యారాం, నర్మాల కుమార్, ఎంపీపీలు గొట్టుముక్కల శిరీష, శీను బాబు, కోన బుజ్జి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన కొప్పిశెట్టి

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త):



మండలంలోని ఉపమాక పంచాయతీ పరిధిలో ఉన్న రజక కాలనీ వద్ద మంచినీటి సమస్య పరిష్కారంలో భాగంగా హోం మంత్రి వంగలపూడి అనిత చొరవతో మూడు లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేశారు. ఆ పనులకు సంబంధించి జరుగుతున్న పనులను కాంట్రాక్టర్‌తో కలిసి గురువారం నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి పరిశీలించారు. ఈ సందర్భంగా హోం మంత్రికు కృతజ్ఞతలు తెలిపారు.

## గాజువాక - ఎలమంచిలి రహదారి విస్తరణ పనుల్లో వేగం

### అధికారులతో ఎమ్మెల్యే విజయ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్

( అచ్యుతాపురం జూన్ 4 ప్రభాతవార్త ) :

గాజువాక-ఎలమంచిలి రహదారి విస్తరణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఈ మేరకు అమరావతి నుంచి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆర్‌డీసీ) ఎండీ ఎం.టి. కృష్ణబాబు, ఆర్‌డీసీ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీధర్, డీపీఆర్ (డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) తయారీలో పాల్గొన్న అధికారులు ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమావేశంలో రహదారి విస్తరణ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టు అమలులో ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనా సమస్యలు, అధికారులకు ఉన్న సందేహాలు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ప్రజల దీర్ఘకాలిక అవసరాలు, భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గాజువాక--ఎలమంచిలి రహదారి విస్తరణ పూర్తయితే రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధికి విశేషంగా దోహదపడుతుందన్నారు.

## మత్స్యకారులకు అండగా రూ.20 వేల సాయం

### రాంబిల్లి, అచ్యుతాపురం మండలాల్లో 4,352 కుటుంబాలకు రూ.8.70 కోట్లు

అచ్యుతాపురం , జూన్ 4, ప్రభాతవార్త ):



అచ్యుతాపురం వేట నిషేధ కాలంలో ఉపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తోంది. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న రూ.20 వేల ఆర్థిక సాయాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు నాయకత్వంలో మత్స్యకార కుటుంబాలకు భరోసా కల్పించే పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది చేపల వనరుల సంరక్షణ కోసం అమలు చేసే 61 రోజుల వేట నిషేధ కాలంలో మత్స్యకారులు ఆదాయం కోల్పోతారని, ఆ సమయంలో కుటుంబాలు ఇబ్బంది లు ఎదుర్కోకుండా ఒక్కో కుటుంబానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు వరుసగా రెండో ఏడాది కూడా ఈ పథకాన్ని అమలు చేయడం మత్స్యకార కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తోం దన్నారు. ఎలమంచిలి నియోజకవర్గ పరిధిలోని అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో మొత్తం 4,352 మంది మత్స్యకారులకు రూ.8.70 కోట్ల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడేందుకు సీవీడ్ సాగు వంటి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. వేట నిషేధ కాలంలో అందుతున్న ఆర్థిక సాయం కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాపి నాయుడు, చింతకాయల ఎర్రయ్య, నాని, అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ అవగాహన సదస్సు

( అచ్యుతాపురం, జూన్ 4, ప్రభాతవార్త ) :

మండలంలోని భోగాపురం గ్రామంలో హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెరిటేజ్ డెయిరీ రీజనల్ మేనేజర్ పి. తులసినాయుడు ముఖ్య అతిథిగా హాజరై పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. డెయిరీకి అధికంగా పాలు సరఫరా చేస్తున్న రైతులను ఈ సందర్భంగా సన్మానించి బహుమతులు అందజేశారు. పైలా సతీష్ తొలి బహుమతి, లాలం రమణ ద్వితీయ బహుమతి, పైలా సర్వేశ్వరరావు తృతీయ బహుమతి, రాజాన అప్పలనాయుడు చతుర్థ బహుమతి అందుకున్నారు. పాల నాణ్యత, పాలలో మెలికలు నివారించే విధానాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించినట్లు తులసినాయుడు తెలిపారు. హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న రైతులకు పాడి పశువుల కృత్రిమ గర్భధారణ సేవలను రూ.50కే అందిస్తున్నామని, ఆడ దూడ పుట్టే విధానానికి సంబంధించిన ప్రత్యేక కృత్రిమ గర్భధారణ సేవలను రూ.500కే అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో ఈ సేవలు రైతులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ జిల్లాలోని ఇతర డెయిరీలతో పోలిస్తే హెరిటేజ్ అధిక పాల ధర చెల్లిస్తోందన్నారు. అలాగే డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షలు, సహజ మరణానికి రూ.50 వేల ఆర్థిక సహాయం నామినీకి అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ చి. రాము, సూపర్‌వైజర్ సిహెచ్. గోవింద్, ఆర్. రమణ, కె. అప్పలనాయుడు, డి. మహాలక్ష్మి, డి. చిన్నతల్లి, డి. బాల, పి. దేవుడమ్మ, అప్పారావు, తదితర రైతులు పాల్గొన్నారు.

## ఉపమాక ఆలయంలో చోరీపై హోం మంత్రి ఆరా.!

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త):



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం బుధవారం తెల్లవారు జామున జరిగిన చోరీపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆరా తీశారు. చోరీ జరిగిన సంఘటనపై పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తో పాటు బుజ్జి. అదే విధంగా పోలీస్ అధికారులు మంత్రి అనిత దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ ఇది చాలా దారుణమని, తక్షణమే దర్యాప్తు చేపట్టాలని ఎస్పి సిన్హాతో పాటు డీఎస్పీ శ్రీనివాసరావు, సిఐ మురళితో మాట్లాడారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని ఆదేశించారు.చోరీ జరిగిన పరిస్థితులపై సీఐ మురళి పూర్తిస్థాయి వివరాలను తెలియజేశారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జడ్పీ చైర్‌పర్సన్

ఎలమంచిలి, జూన్ 4, ప్రభాతవార్త:




జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ జల్లి సుభద్ర గురువారం యలమంచిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. దీపిక కార్యాలయ సిబ్బందిని ఛైర్‌పర్సన్ కు పరిచయం చేశారు. అనంతరం ఛైర్‌పర్సన్ సిబ్బందిని ఉద్దేశించి, విధుల నిర్వహణలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## ఎలమంచిలి రహదారి విస్తరణ పనులపై డిపిఆర్

### వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, జూన్ 4, ప్రభాతవార్త:



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గాజువాక-ఎలమంచిలి రహదారి విస్తరణ పనులను వేగవంతం చేసే దిశగా కీలక చర్యలు కొనసాగుతున్నాయి. నేనే పద్యంలో అమరావతి నుండి స్పెషల్ చీఫ్ సెక్రటరీ, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ కృష్ణబాబు, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీధర్, డిపిఆర్ (డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్) తయారీలో పాల్గొన్న అధికారులు ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో గాజువాక-ఎలమంచిలి రహదారి విస్తరణ పనులకు సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టు అమలలో ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలన అంశాలు, అధికారులకు ఉన్న సందిగ్ధం, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాంత ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకునే రహదారిస్తున్న పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడి, పారిశ్రామిక వాణిజ్య అభివృద్ధి మరింత ఓత్రం లభిస్తుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధిగా నిదర్శమని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే గాజువాక-ఎలమంచిలి రాధ రుస్తున్న పనులు మంజూరుకు సంబంధించి శుభవార్త అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉపాధి కూలీలకు జనసైనికులు మజ్జిగ పంపిణీ

(నక్కపల్లి/అడ్డురోడ్డు,ప్రభాతవార్త) :



ఉద్దండపురం గ్రామంలో ఎండ తీవ్రతతో అల్లాడుతున్న ఉపాధి కూలీలకు జనసేన పార్టీ అండగా నిలిచింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెద్దం బుజ్జి సూచనలతో గురువారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.జనసేన పార్టీ యువ నాయకుడు వెలం కాయల శ్రీను నాయకత్వంలో, మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, హై స్కూల్ మాజీ చైర్మన్ వెలంశెట్టి శ్రీను, బొడ్డ రాజు సమక్షంలో వీబీ-జీ రాంజీ ఉపాధి కూలీలకు మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మండుటెండలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు మజ్జిగ అందించి వారికి సేద తీర్చారు.

## యువత కళలు, సంస్కృతిపై ఆసక్తి పెంచుకోవాలి : ఎమ్మెల్యే

ఎలమంచిలి, జూన్ 4, ప్రభాతవార్త:



పట్టణంలోని గుర్రప్ప కళ్యాణమండపంలో గాన గంధరుడు స్వర్గీయ ఎస్పి బాలసుబ్రమణ్యం జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వరఝురి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్.పి బాలసుబ్రమణ్యం తన మధుర గానంతో కోట్లాది మంది సంగీత అభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. సంగీత రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. యువత కళలు సంస్కృతి పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి అన్నారు. అనంతరం బుధవారం ఉదయం నుంచి జరిగిన పాటల పోటీల్లో అద్భుతంగా పాటలు ఆలపించిన గాయకులు కళాకారులను ఎమ్మెల్యే అభినందించి వారి ప్రతిభను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులను అందజేశారు. కలలను ప్రోత్సహించడం ద్వారా మరింతమంది యువత కళారంగం వైపు ఆకర్షితులు అవుతారన్నారు.

## జాతీయ స్థాయి ఉత్తమ ఐటిడిఏగా పాడేరు ఎంపిక

### జాతీయ ఉత్తమ అవార్డు అందుకున్న ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ




పాడేరు,జూన్ 4,ప్రభాతవార్త:

గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పాడేరు ఐటీడీఏ రాష్ట్రంలోనే సరికొత్త రికార్డు సృష్టించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ఐటీడీఏల పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను పాడేరు ఐటీడీఏకు 'బెస్ట్ ఐటీడీఏ' (ఉత్తమ ఐటీడీఏ) జాతీయ స్థాయి అవార్డు దక్కింది. న్యూఢిల్లీలో జరిగిన ఒక ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ డా.అశోక్ కుమార్, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి (సెక్రటరీ) చేతుల మీదుగా పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ, ఏపిఓ (పివిటిజి) ఏం.వెంకటేశ్వరరావు,ఈ అత్యున్నత పురస్కారాన్ని అత్యంత వైభవంగా అందుకున్నారు. ఈ సందర్భం గా నీతి ఆయోగ్ వైస్ చైర్మన్, కేంద్ర కార్యదర్శ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో విద్యా, వైద్యం, మౌలిక వసతుల కల్పనతో పాటు గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో పాడేరు ఐటీడీఏ నిరంతరం సాగిస్తున్న కృషిని, ప్రణాళికాబద్ధమైన విధివిధానాలను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలోని మిగిలిన ఐటీడీఏలకు పాడేరు ఒక ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.



**సమిష్టి కృషికి దక్కిన గౌరవం, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్యవర్మ**

అవార్డు అందుకున్న అనంతరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ మాట్లాడుతూ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. "ఈ అవార్డు పాడేరు ఐటీడీఏ పరిధిలోని అధికారులు, సిబ్బంది, క్షేత్రస్థాయి సిబ్బంది అందరి సమిష్టి కృషి, అంకితభావానికి దక్కిన గౌరవం అని పీఓ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో, గిరిజన సంక్షేమమే ధ్యేయంగా రాబోయే రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు, గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి మరింత పట్టుదలతో పని చేస్తాం" అని పీఓ తెలిపారు. రాష్ట్రంలోనే అత్యుత్తమ ఐటీడీఏగా నిలిచి, జాతీయ స్థాయి అధికారుల నుంచి అవార్డు అందుకోవడం పట్ల జిల్లా యంత్రాంగం, గిరిజన సంఘాలు మరియు ఐటీడీఏ సిబ్బంది ప్రాజెక్ట్ అధికారికి, యావత్ బృందానికి ఘనంగా అభినందనలు తెలియజేస్తున్నారు.

## అత్యున్నత స్థాయి రాష్ట్ర సమీక్షా సమావేశంలో ఆదివాసీల సమస్యలపై గళం

### ఎత్తిన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం



పాడేరు,జూన్4, ప్రభాతవార్త

విజయవాడలోని వివంతా హోటల్‌లో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య, కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌ల ఆధ్వర్యంలో అత్యున్నత స్థాయి రాష్ట్ర సమీక్షా సమావేశంలో గురువారం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆదివాసీల సమస్యలపై 'ఐస్టా'గళమెత్తిశీది. జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య, మెంబర్ జాటోత్ హుస్సేన్‌లకు ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం చైర్మన్ కు అందజేశారు. జీవో నెం.03, జోనల్ వ్యవస్థ, హైడ్రో ప్రాజెక్టులు, ఆశ్రమ పాఠశాలల సమస్యలపై సుదీర్ఘ సమావేశంలో చర్చించారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు మసాడా ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి నేతృత్వంలో గిరిజన ఉద్యోగులు, నిరుద్యోగులు, ఆదివాసి ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై కమిషన్‌కు సమగ్ర నివేదికను సమర్పించారు. జీవో నెం.03 పునరుద్ధరణ, గిరిజన నిరుద్యోగుల ఉపాధిని దెబ్బతీస్తూ సుప్రంకోర్టు రద్దు చేసిన జీవో 03 స్థానంలో, రాజ్యాంగబద్ధంగా గిరిజన ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగాల భర్తీకి అసెంబ్లీలో శాశ్వత చట్టం తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరామణి వారు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్-1 నుండి జోన్-2కి మార్చడం వల్ల గిరిజన యువతకు జరిగే అన్యాయాన్ని వివరించి, దానిని తిరిగి జోన్-1లోనే యధాతథంగా కొనసాగించాలని చైర్మన్‌ను కోరినట్టు తెలిపారు. హైడ్రో పవర్ ప్రాజెక్టుల రద్దు, ఐదో షెడ్యూల్ నిబంధనలను, ఎల్టీఆర్ చట్టాలను ఉల్లంఘిస్తూ ఏజెన్సీ ప్రాంతాల్లో (ముఖ్యంగా హుకుంపేట మజ్జివలస వంటి గ్రామాల్లో) నిర్మిస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్టుల వల్ల ఆదివాసీల ఉనికికే ప్రమాదం ఏర్పడిందని, వీటికి కారణమైన జీవో 2, 13, 51 లను రద్దు చేయాలని కోరారు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ పరిధిలోని ఆదివాసీల హక్కుల రక్షణకు తాము కట్టుబడి ఉన్నామని, ఇక్కడ ప్రస్తావించిన అంశాలపై తక్షణమే స్పందించి నివేదిక ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులను ఆదేశిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారనీ జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, శేషాద్రి పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సెక్రటరీ సాగిన కోటిబాబు, ఇతర ముఖ్య గిరిజన ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైవే రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం విద్యుత్ అంతరాయం

పాడేరు, జూన్ 4, ప్రభాతవార్త

ఈ నెల 5వ తేదీ శుక్రవారం ఉదయం 6గంటల నుండి సాయంత్రం 8గంటల వరకు 516 ఈ హైవే రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం పాడేరు డివిజన్‌లోని 132 కేవీ అరకు- టి బి వర ఫీడర్ సర్క్యూట్ -1 లైన్ క్లియర్ తీసుకుంటారని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీ.వేణుగోపాల్ తెలిపారు. సర్క్యూట్ -2 మాత్రమే సర్వీస్‌లో ఉంటుందని సర్క్యూట్ -2లో ఏదైనా సాంకేతిక కారణం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం వచ్చిన యెడల వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీ.వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రెండేళ్ల కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీలు గాలిలోకి

### జి.కే వీధి వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్

గూడెం కొత్తవీధి,జూన్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలో మండల వైసీపీ శ్రేణులతో కలిసి చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం, మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గిరి ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరి (కూటమి ప్రభుత్వం) కలసి అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీపూర్తిగా నెరవేర్చలేదన్నారు. ఇచ్చిన హామీలలో ఆడబిడ్డ నిధి పథకం ద్వారా ప్రతీ మహిళకు రూ.1500 దీపం పేరుతో ప్రతీ ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతీ రైతుకు ఏడాదికి కేంద్రంతో సంబంధం లేకుండా రూ.20000లు, ఇంటి ఇంటికి మంచి నీరు కుళాయిలు,20 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు, నిరుద్యోగులకు యువ గళం నిధి నుండి నిరుద్యోగ భృతి రూ.3000, పేదరికానికి సంస్కరణలు చేస్తాం, సంపద సృష్టిస్తాం అన్నారు.గ్రామ వాలంటీర్‌లకు నెలకు రూ.10000లు, చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో, సూపర్ సిక్స్‌లో అనేక హామీలు ఇప్పటి వరకు సక్రమంగా అమలు చేయలేని పరిస్థితి. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చెప్పిన హామీలే కాకుండా, మేనిఫెస్టోలో లేని అంశాలు కూడా అమలు చేసిన ఘన చరిత్ర జగన్ మోహన్ రెడ్డి దన్నారు. రాబోయే 2029 ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త సైనికులు వలె కృషి చేసి మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, ప్రజా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారుల నిర్వాకం.. గ్యాస్ వినియోగదారులకు శాపం..!

### ఓటిపిల పేరుతో సామాన్యులకు మెగా దగా..

కొయ్యూరు, జూన్ 4, ప్రభాతవార్త



జిసిసిలోని గ్యాస్ విభాగ అధికారుల నిర్లక్ష్య నిర్వాకం, సామాన్య గ్యాస్ వినియోగదారులకు శాపం గా మారింది. మండలంలో గత కొంతకాలంగా తీవ్ర గ్యాస్ కొరత ఏర్పడిన సంగతి తెలిసిందే. అయితే యాదృచ్ఛికంగా ఏర్పడిన ఈ కొరత కాస్తా, అధికారుల నిర్లక్ష్యంతో సామాన్య గ్యాస్ వినియోగదారులకు మరింత కృత్రిమ కొరత ఏర్పడుతోంది. కొంతమంది పెద్దలకు, నేతలకు అతి సులువుగా లభ్యం అవుతున్న వంటగ్యాస్, సామాన్య వినియోగదారులకు మాత్రం అందని ద్రాక్షలా మారింది. రిజిస్టర్ వినియోగదారులు కూడా ఓటిపిల పేరుతో అధికారులు చేస్తున్న లీలలకు బలైపోయి, వంటగ్యాస్ కు నోచుకోలేకపోతున్నారు. ముందుగా వంట గ్యాస్ కొరకు ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని చెబుతున్న అధికారులు, ఆ సమయానికి వినియోగదారులకు గ్యాస్ అందించకుండా, కొన్ని రోజులు తరువాత మండలానికి గ్యాస్ వ్యాన్ పంపి, ఆ సమయానికి ముందుగా బుక్ చేసుకున్న వినియోగదారులకు ఓటీపీలు చెప్తుంటూ, వాటికి ఇప్పటికే డెలివరీ చేసేసామంటూ కొత్త కథలు చెబుతున్నారు. దీనితో బుకింగ్ చేసుకున్న వినియోగదారులు కూడా, అధికారుల సమాధానంతో అవాక్కై, గ్యాస్‌ను అందుకోలేక పోతున్నారు. అయితే ఇదే సమయంలో కొంతమంది మోతుబరులకు మాత్రం వంట గ్యాసునూ నాసంగా అందడం విచిత్రం. అసలు మండల కేంద్రంలో గ్యాస్ కూడా లేకనే, మండలానికి రావలసిన గ్యాస్ సిలిండర్ సరఫరా కాకుండా, చింతపల్లిలోనే పక్కదారి పడుతోందని వినియోగదారులు భావిస్తున్నారు. ఈ విషయమై స్థానిక నేతలు గాని, ప్రజా ప్రతినిధులు కానీ ఏమాత్రం పట్టించుకోకపోవడం మరిన్ని విమర్శలకు తావిస్తోంది.

## గిరిజన ప్రాంతాల సమస్యలపై జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి



గూడెం కొత్తవీధి, జూన్ 4, ప్రభాతవార్త

జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యను గురువారం విజయవాడలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి చల్లంగి అచ్యుత్ మర్యాద పూర్వకంగా కలిసి గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంచుల పంచాయతీకి సంబంధిం చిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. అదేవిధంగా సిరిబాల గ్రామంలో ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తైతే నాలుగు పంచాయతీల పరిధిలోని ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందడంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు లభిస్తాయని వివరించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, వైద్య సదుపాయాల విస్తరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చల్లంగి అచ్యుత్ జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కోరినట్లు తెలిపారు.

## పిడుగుపాటుకు చీలిన వృక్షం...

గూడెం కొత్తవీధి, జూన్ 4,ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతంలో ప్రస్తుతం పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో జీకేవీధి మండలం మొండి గెడ్డ పంచాయతీ పరిధిలోని మొండికోట గ్రామ శివారులో బుధవారం పిడుగుపాటుకు భారీ సిల్వర్ ఓక్ వృక్షం రెండుగా చీలిపోయింది. పిడుగు తీవ్రతకు వృక్షం పూర్తిగా చీలిపోయి ముక్కలు చెక్కలై చెల్లా చెదురుగా పడినట్లు స్థానికులు తెలిపారు. ఘటన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. ఈ ఘటనతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. అధికారులు, ప్రజలు వర్షాల సమయంలో చెట్ల కింద నిలవకుండా అప్రమత్తం గా ఉండాలని సూచిస్తున్నారు.

## స్థానిక ఎన్నికలకు "సై" అంటున్న జనసేన..

### గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం



గూడెం కొత్త వీధి, జూన్ 4, ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జనసేన పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్, పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నిర్వహించిన జనసేన ముఖ్య నాయకుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గొర్లె వీరవెంకట్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారం, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రజా సంక్షేమం, సమస్యల పరిష్కారంలో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. ప్రతి జనసైనికుడు ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.గిరిజన ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, విద్య, వైద్య రంగాల్లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, ప్రజా సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకుని పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో జీకే వీధి మండలంలో జనసేన పార్టీ సత్తా చాటేలా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ వాసుపరి ప్రసాద్, పొత్తూరు విష్ణుమూర్తి, విరోజీ త్రిమూర్తులు, గడుతూరి పరమేష్, కొయ్యం ఇమ్మానుయేల్ సిద్ధు, నాడేలా సత్యారావు, ఉల్లం ఈశ్వర్, వనపల ఈశ్వర్,మూర్తి, గబులంగి గణేష్,వంశీ, పాంగి శ్రీను, సాగిన బ్రహ్మాజీ పడాల్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు.. ఏమయ్యాయి 'బాబు' హామీలు..?


### కూటమి రెండేళ్ల పాలన శూన్యం- మేనిఫెస్టో కరపత్రాలు దగ్ధం చేసిన వైసీపీ నేతలు

కొయ్యూరు, జూన్4 ప్రభాతవార్త



రెండేళ్ల కూటమి పాలనలో ప్రజలకు చేకూరిన లబ్ధి ఏమీ లేదని, ప్రజా సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలో వైసీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందంటూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టో కరపత్రాలను రోడ్డుపై పెట్టి బహిరంగంగా దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ-సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అబద్ధపు, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కూటమి నాయకులు అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. అధికార పీఠం దక్కి రెండేళ్లు గడుస్తున్నా, ఆ హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అసమర్థ పాలన సాగుతోందని, ప్రజలు తమ హక్కుల కోసం రోడ్లపైకి వచ్చే పరిస్థితి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే నాటి ప్రతిపక్షాలు అబద్ధాలతో ప్రజలను వంచించాయని దుయ్యబట్టారు. మండల పరిషత్ అధ్యక్షుడు బడుగు రమేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు గాడి సత్యనారాయణ, రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అచ్యుత్, రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి జైతి రాజులమ్మ, రాష్ట్ర ఆర్టీఐ విభాగం కార్యదర్శి నీలపు సూరిబాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పొట్టిక పోతురాజు, జిల్లా కార్యదర్శి సుమర్ల సూరిబాబు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ధోని బాబ్జి, జిల్లా గ్రీవెన్స్ సెల్ మాజీ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ,మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు జల్లి బాబులు, మండల కార్యదర్శులు వారా చిన నూకరాజు, కొర్రా తిరుపతి, సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు రేగటి ముసలి నాయుడు, మాజీ సర్పంచులు రీమల శ్రీను, కోడా రాజ బాబు, పాటి చంద్రశేఖర్, మాజీ ఉప సర్పంచ్ కాళ్ళ వనుంబాబులతో పాటు నాయకులు, ధూపం శ్రీను, ఉల్లి రామ్మూర్తి, ధూరి గంగరాజు, కొర్రా నారాయణ, శివ వైసీపీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన -కిచెన్ గార్డెన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ టి.నిశాంతి




పాడేరు, జూన్ 4 ప్రభాతవార్త

పాడేరు మండలం డోకులూరు అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె అంగన్వాడి కేంద్రంలోని పూర్వ ప్రాథమిక విద్య (ప్రీ-స్కూల్) పిల్లలతో సరదాగా గడుపుతూ, వారి చదువు, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులతో ముఖాముఖి మాట్లాడి, అంగన్‌వాడుతూ కేంద్రాల్లో అందుతున్న పౌష్టికాహారం, ఇతర సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు పూర్తి రసాయన రహిత, స్వచ్ఛమైన పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన "న్యూట్రీ-గార్డెన్" (కిచెన్ గార్డెన్)ను కలెక్టర్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత ప్రకృతి వ్యవసాయం భాగస్వామ్యంతో, పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఈ కిచెన్ గార్డెన్‌ను అభివృద్ధి చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు రసాయనాలు లేని స్వచ్ఛమైన ఆహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సహకారంతో అంగన్ వాడీ కేంద్రాల్లోనే ఇలాంటి తోటలను పెంచడం ద్వారా చిన్నారులకు నిత్యం తాజా, పోషకాలతో కూడిన ఆకుకూరలు, కూరగాయలను అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి ఐసిడిఎస్ ఝాన్సీరాయ్, సిడిపిఓ శారద, అంగన్‌వాడీ కార్యకర్త, అంగన్వాడి సిబ్బంది, ప్రతినిధులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంకండి

### మారుమూల గ్రామాల గిరిజనులకు మంప ఎస్సై సీదరి శ్రీనివాస్ అవగాహన

కొయ్యూరు, జూన్ 4, ప్రభాతవార్త



గిరిజన యువత తమ బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని మంప ఎస్సై సీదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని మంప పోలీస్ స్టేషన్ పరిధిలోని బూదరాళ్ల పంచాయతీ కునుకూరు, వంతమర్రి గ్రామాల్లో గురువారం ఆయన తన సిబ్బందితో కలిసి పర్యటించి అవగాహన సదస్సులు నిర్వహించారు. గ్రామస్థులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత (హెల్మెట్ ధరించడం), మహిళల రక్షణ, మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన కల్పించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలంతా తమకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఉపాధ్యాయుల సమస్యలపై వినతి

పాడేరు,జూన్4,ప్రభాతవార్త:



ఏపీ సెక్రటేరియట్ అమరావతి నందు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణిని రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కలిసి గిరిజన సంక్షేమ శాఖలో పనిచేసిన ఉపాధ్యాయుల సమస్యలను వివరించామని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేగం సూర్యనారాయణ, గేదెల శేషగిరిరావు, రాష్ట్ర సంఘ చైర్మన్ కారం రంగారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఉపాధ్యా య సంఘాన్ని తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపుకై జిఏడికి ఫైల్ పంపిస్తామని, పాఠశాలలు ప్రారంభమవుతున్న దృష్ట్యా గిరిజన సంక్షేమ విద్యాశాఖలో పనిచేయుచున్న సిఆర్టిలను రెన్యువల్ చేయాలని అలాగే అర్హత కలిగి ఉన్న వారందరినీ రెగ్యులర్ చేయాలని కోరామన్నారు. జీవో నెంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ జీవో తీసుకురావడానికి అలాగే అల్లూరి సీతారామ రాజు జిల్లాను జోన్ వన్‌లో కొనసాగించడానికి పునర్ పరిశీలించాలని కోరుతూ విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా పరిధిలో పరిశ్రమలు అందుబాటులో ఉన్న ఏజెన్సీ ప్రాంత వాసులకు మేలు జరుగుతుందని మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళారు. మంత్రి స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టిలోకి పెడతామని సానుకూలంగా స్పందించారన్నారు. ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు విడుదల చేసిన పాఠశాలలు, విద్యార్థులు రేషనలైజేషన్ ఉత్తర్వులను సరిచేసి ఇబ్బందులు ఉన్నచోట పునర్ పరిశీలించాలని మంత్రిని కోరామన్నారు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో రేషనలైజేషన్ పేరుతో మూడు పీడీ పోస్టులను వేరొక పాఠశాలలలో బదిలీ చేసి ఉన్నారు వాటిని పునర్ పరిశీలించాలని, అలాగే గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ దృష్టికి కూడా పలు సమస్యలను వివరించినట్టు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా పని చేస్తూ నవంబర్ నెలలో సస్పెన్షన్కు గురైన సుజాత సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరామన్నారు. కార్యక్రమంలో జరిగిన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేగం సూర్యనారాయణ, గేదెల శేషగిరిరావు, రాష్ట్ర సంఘ చైర్మన్ కారం రంగారావు అలాగే ప్రకాశం జిల్లా సంఘ అధ్యక్షులు కే.పూర్ణ చంద్ర నాయక్ పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవించిన గిరిజన మహిళ.. తల్లీ బిడ్డ క్షేమం

పాడేరు, జూన్4, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవించిన ఘటన చోటు చేసుకుంది. పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీ కె.మల్లీశ్వరి అనే గిరిజన మహిళ పరిస్తితి విషమంగా ఉం డటంతో వైద్యులు గురువారం విశాఖ కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. ఈఏం టి.అర్జున్, పైలట్ పి.రామచంద్ర విశాఖ కేజీహెచ్‌కు 108లో తరలిస్తుండగా మార్గం మధ్యలో మహిళా ప్రసవించింది. సకాలంలో వైద్య సిబ్బంది సేవలు అందించడంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది పేర్కొన్నారు.

## పాడేరులో ఘనంగా ప్రారంభమైన ఉపాధ్యాయుల ఎఫ్.ఎల్.ఎన్ శిక్షణా తరగతులు

పాడేరు,జూన్4,ప్రభాతవార్త



స్థానిక ఏపీఆర్ పాఠశాలలో గురువారం ఉదయం 1, 2 తరగతులు బోధించే ఉపాధ్యా యులకు కనీస అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానంపై (6 రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం జూన్ 4 నుండి జూన్ 9 వరకు కొనసాగనుందని, ఈ శిక్షణా కార్యక్రమా న్ని సమగ్ర శిక్షా అభియాన్ ఏపీసీ డాక్టర్ స్వామి నాయుడు సందర్శించారు. శిక్షణ జరుగుతున్న తీరును పరిశీలించిన ఆయన, ప్రాథమిక తరగతుల విద్యార్థులలో కనీస అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానాన్ని పెంపొం దించడం కోసం ఉపాధ్యాయులు ఈ శిక్షణను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. శిక్షణ లక్ష్యాలను అధిగమించి ప్రాథమిక తరగతులు బోధించే ఉపాధ్యాయులకు కనీస అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానంపై శిక్షణ ఇవ్వడం, తద్వారా విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరచడం, తదితర అంశాలపై వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఇందులో పాల్గొన్న ప్రతి మండలాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు క్రమ శిక్షణతో చెప్పినవన్నీ క్షుణ్ణంగా విని విద్యార్థులకు విద్యబోధనలో తోడ్పడే విధంగా నేర్చుకోవాలని సూచించారు. పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల మండలాలకు సంబంధించి ఈ శిక్షణకు 490 మంది ఉపాధ్యాయులను లక్ష్యంగా పెట్టుకోగా, ఆశించిన దానికంటే మించి మొత్తం 511 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారని, నిర్వహణ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్‌గా పాడేరు ఏంఈఓ-1 బి.విశ్వనాథం వ్యవహరిస్తున్నారు. శిక్షణలో 14 మంది డి.ఆర్.పి.లు (డిఆర్పిఎస్), ఇద్దరు కె.ఆర్.పి.లు (కేఆర్పిఎస్) ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం వహిస్తున్నారని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సంబంధిత 3 మండలాల ఏంఈఓ-1, ఏంఈఓ-2 అధికారులు అందరూ హాజరయ్యారు. వారిలో పాడేరు ఏంఈఓ-2 చొడవరపు సరస్వతి, హుకుంపేట ఏంఈఓ-1 అండ్ డీవైఈఓ (డిప్యూటీ ఈఓ) ఎస్.చెల్లయ్య, ఏంఈఓ-2 కె.ఈశ్వరరావు, జి.మాడుగుల ఏంఈఓ-1 చొడవరపు బాబూరావు, ఎంఇఓ-2 రమణమూర్తి పాల్గొన్నారు.

## నేడు అంగన్వాడి హెల్పర్ అభ్యర్థులకు కాల్ లెటర్స్

### కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్. దేవమణి వెల్లడి

కొయ్యూరు, జూన్ 4, ప్రభాతవార్త



మండలంలో ఖాళీగా ఉన్న 37 అంగన్వాడి ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూకు సంబంధించిన కాల్ లెటర్స్ ఈ నెల 5న ఇవ్వనున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్.దేవమణి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో ఖాళీగా ఉన్న 37ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల ఐదున ఐసిడిఎస్ కార్యాలయానికి వచ్చి కాల్ లెటర్స్ తీసుకుం టారని ఆమె తెలిపారు. కాల్ లెటర్స్ తీసుకున్న అభ్యర్థులు ఈనెల 17న పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి 9.30 గంటలకు హాజరవ్వాలన్నారు. అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి..



### రేషన్ డిపోలప్రారంభోత్సవంలో సియ్యారి దొన్ను దొర

అరకు రూరల్, జూన్ 4, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రం కంఠబౌన్సు గూడ, మాడగడ పంచాయతీ రెవెన్యూ కేంద్రం నందిగూడ గ్రామంలో జాయింట్ కలెక్టర్ తిరుమణ శ్రీ పూజతో కలిసి దొన్ను దొర నూతన రేషన్ డిపోలను గురువారం ప్రారంభిం చారు. గిరిజన ప్రాంతంలో రైస్ మీద ఆధారపడి జీవనం సాగించేవారు ఎక్కువమంది ఉన్నారని సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ప్రభుత్వ ఆదేశాలు, నిబంధన లకు అనుగుణంగా రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే తక్షణమే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ ఏ సమయాల్లో రేషన్ ఇవ్వాలని ఆదేశించిందో అదే నిర్దిష్ట సమయాల్లో ప్రజలకు తెలియజేసి రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. అరకులోయ తహశీల్దార్ కుమార్ స్వామి, ఎంపీడీవో వీసం ప్రసాద్, ఏఎంసి చైర్మన్ బొరి బొరి లక్ష్మీ, అరకులోయ మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, మడగడ సూపర్ ఎంపీటీసీ వంతల వెంకటరావు, మడగడ పంచాయతీ టీడీపీ సీనియర్ నాయ కులు భీమన్న, అప్పన్న, నూకరాజు, జన్ని బాలరాజు, కూన నాగరాజు, మహంతి, ఆనంద్, కిల్లో మోహన్ దాస్, ఎమ్మార్వో కుమారస్వామి, సేల్స్ మెన్ బారికి విమల, వినియోగదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆనందపురం, జూన్ 5, ప్రభాతవార్త

ఆనందపురం 33/11 కేవీసబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ గంభీరం ఫీడర్, గిడిజాల సబ్‌స్టేషన్ పరిధిలోని సొంట్యాం రూరల్ ఫీడర్‌లకు నిర్వహణ పనులు చేపట్టనున్నందున శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జోన్-3 (విశాఖపట్నం) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్), బి.సింహాచలం నాయుడు తెలిపారు. ఈ కారణంగా ఈగలవానిపాలెం, మెట్టమీద పాలెం, పాలవలస, దుక్కవానిపాలెం, నగరంపాలెం, తర్లువాడ, గుడిలోవ, నీళ్ల కుండీలు జంక్షన్, దిబ్బడి పాలెం, మిందివానిపాలెం, గుమ్మడివానిపాలెం, అబోతువానిపాలెం, శొంఠ్యం, దిబ్బమీదపాలెం తదితర ప్రాంతాల్లో గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

5-6Pg7exHMNWJQE.qxd:5-6Pg7exHMNWJQE.qxd 1/1/02 6:41 AM Page 1





జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌కు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న ఇఒ

# దుర్గమ్మ ఆలయంలో సంకష్టహార చతుర్థి

**ఇంద్రకీలాద్రి, జూన్ 4, ప్రభాతవార్త :** శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో సంకష్ఠహార చతుర్ది పూజాదికాలు జరిపారు. గణేశునికి పంచద్రవ్యాభిషేకం నిర్వహించిన అనంతరం చూడముచ్చటగా అలంకరించి వర్ణమయ పుష్పాలంకృతం చేశారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్ధప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా గణేశ హోమం నిర్వహించి పూర్ణాహుతులు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ గణపతి ఆలయాన్ని దర్శించుకున్నారు.

– నేడు పవిత్ర సంగమం వద్ద నదీహారతులు పునఃప్రారంభం: పవిత్ర సంగమం వద్ద సాయంత్రం 5.30లకు నవ హారతులు పునఃప్రారంభం అవుతాయని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. కృష్ణ, గోదావరి పవిత్ర నదీ సంగమం వద్ద జరిగే ఈ నవహారతులను భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వీక్షించాలని కోరారు.

– దుర్గమ్మవారి సేవలో జాతీయ ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్: దుర్గమ్మవారిని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ అంతర్‌సింగ్ ఆర్య గురువారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను ఇఓ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

– విరాళాలు: దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన తోట మల్లిఖార్జునరావు, మల్లేశ్వరి దంపతులు రు.1,01,116ల విరాళం, మంగళగిరికి చెందిన

పివిపి కృష్ణకుమార్ కుటుంబీకులు, అనిల్‌కుమార్ దంపతులు రు.1,00,116ల విరాళాన్ని గురువారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

# పాకిస్థాన్‌తో దోస్తీకి పావులు కదుపుతున్న బంగ్లాదేశ్!



**ఢాకా, జూన్ 4:** బంగ్లాదేశ్‌లో కొత్తగా ఏర్పడిన తారిక్ రెహమాన్ బీఎన్‌పీ ప్రభుత్వం పాకిస్థాన్‌తో స్నేహానికే మొగ్గ చూపుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. బంగ్లాదేశ్‌కు చెందిన 12 మంది సీనియర్ సివిల్ సర్వెంట్లు మిడ్ కెరీర్ ట్రైనింగ్ కోసం పాకిస్థాన్ వెళ్లారు. ఒక అడిషనల్ సెక్రటరీ, 11 మంది జాయింట్ సెక్రటరీలు లాహోర్‌లోని సివిల్ సర్వెంట్ అకాడమీలో మే 4 నుంచి 21వ తేదీ వరకు శిక్షణ పొందారు. ఈ ఖర్చు మొత్తాన్ని పాకిస్థాన్ భరించింది. నిజానికి బంగ్లాదేశ్‌కు అధికారులు 2024 వరకు భారత్‌లో శిక్షణ పొందడానికి వచ్చేవారు. ముస్సోరీ అకాడమీలో వెయ్యి మందికిపైగా బంగ్లా సివిల్ సర్వెంట్లు శిక్షణ పొందారు. 2024 వరకు ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి బంగ్లా సీనియర్ అధికారులు మిడ్ కెరీర్ ట్రైనింగ్ పొందేవారు. గడచిన ఐదేళ్లలో నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రోగ్రాం కింద వెయ్యి మందికిపైగా బంగ్లాదేశీ సివిల్ సర్వెంట్లు భారత్‌లో శిక్షణ పొందారు. 2500 మంది బంగ్లాదేశ్ అధికారులు భారత్‌లోని వేర్వేరు సంస్థల్లో శిక్షణ పొందారు. కానీ 2024లో షేక్ హసీనా పదవిని కోల్పోయిన తర్వాత ఈ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు బంగ్లాదేశ్ తన అధికారులను శిక్షణ కోసం తొలిసారి పాకిస్థాన్‌కు పంపించింది. బంగ్లాదేశ్ తన దౌత్య సంబంధాలను, అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని విస్తరించే పనిలో భాగంగా ఇలా చేస్తోందని కొందరు విశ్లేషకులు చెబుతున్నారు. బంగ్లాదేశ్ ప్రజలు పాకిస్థాన్ కారణంగా తీవ్ర సమస్యలను ఎదుర్కొన్నారు. అలాంటిది ఇప్పుడు తమ దేశ అధికారులను శిక్షణ కోసం పంపించడం బంగ్లా పాలకులకు సౌకర్యవంతంగా ఉంటే వారి నిర్ణయం వాళ్ల చేతుల్లోనే ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక నుంచి తమకు భారత్ తొలి ప్రాధాన్యం కాదనే సంకేతాలను బంగ్లాదేశ్ ఇస్తోంది. షేక్ హసీనా అధికారంలో ఉన్నప్పుడు బంగ్లాదేశ్, భారత్ మధ్య బలమైన సంబంధాలు ఉండేవి. 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి స్వతంత్ర దేశంగా అవతరించిన బంగ్లాదేశ్ ఇస్లామాబాద్ పట్ల వ్యతిరేకతను కనబర్చేది. అయితే షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చేసిన తర్వాత ఇటీవలి కాలంలో ఢాకా పాలకులు పాకిస్థాన్‌కు దగ్గరవడం మొదలైంది. ఢాకాకరాచీ మధ్య నేరుగా విమానాల రాకపోకలు మొదలయ్యాయి. పాకిస్థాన్‌కు చెందిన అత్యున్నత అధికారులు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్నారు. పాకిస్థాన్‌చైనా కలిసి తయారు చేసిన జేఎఫ్17 ఫైటర్ జెట్లను కొనుగోలు చేయడానికి కూడా బంగ్లాదేశ్ ఆసక్తి కనబరుస్తోంది.

## ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో ఒకే కుటుంబంలో ఎనిమిది మందిమృతి

**న్యూఢిల్లీ, జూన్ 4:** దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్ రెస్టారెంట్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది మరణించడం తీవ్ర విషాదాన్ని నింపింది. గురుగ్రామ్‌లోని సెక్టార్ 46కు చెందిన వివేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్ ఢిల్లీలోని మాక్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తన తండ్రిని పరామర్శించడానికి ఢిల్లీకి వచ్చారు. అతనితో పాటు అతని భార్య తర్జనీ అగర్వాల్, ఇద్దరు కుమార్తెలు జివిషా, వర్య మరో నలుగురు బంధువులు కూడా వచ్చారు. అగ్నిప్రమాదం జరిగిన ఫ్లోరిష్ స్టే బెడ్‌అండ్‌బ్రేక్‌ఫాస్ట్‌లోనే వివేక్ రెండు గదులను బుక్ చేసుకున్నారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఆ బృందం హోటల్ రెస్టారెంట్‌లో అల్పాహారం తీసుకుంటోంది. ఈ అగ్నిప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది మరణించారు. వివేక్ కుటుంబంలో ప్రాణాలతో మిగిలిన ఏకైక వ్యక్తి వివేక్ అగర్వాల్ తండ్రి రాధే శ్యామ్ అగర్వాల్(80). కుటుంబంలోని ఎనిమిది మంది మరణించడంతో గురుగ్రామ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. డీఎన్‌ఏ టెస్టుల అనంతరం బంధువులకు మృతదేహాలను అప్పగిస్తామని అధికారులు తెలిపారు. అయితే ఈ రెస్టారెంట్‌కు ఒకే ప్రవేశ, నిష్క్రమణ మార్గముందని దర్యాప్తు అధికారులు తెలిపారు. ప్రమాదం నుంచి పలువురిని కాపాడినప్పటికీ మరికొందరు మంటల్లో చిక్కుకుని ఉంటారని తెలుస్తున్నది. స్థానికులు రోడ్డుపై పరుపులు పరచడంతో భవనంలోని మూడవ అంతస్తులో చిక్కుకున్న పలువురు వ్యక్తులు పైనుంచి కిందికి దూకారు. ఓ మహిళ తన చంటిబిడ్డను పట్టుకుని 3వ అంతస్తు నుంచి కిందకు దూకగా ఆమెకు కాలు విరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డీఎఫ్‌ఎస్‌తోపాటు ఢిల్లీ విపత్తు నిర్వహణ సంస్థ సిబ్బంది, పోలీసులు, అంబులెన్సు సర్వీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. హోటల్‌లో బస చేసిన విదేశీయులు సెంట్రల్ ఆసియా, ఆఫ్రికా నుంచి చికిత్స కోసం వచ్చినట్లు అధికారులు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద ఈ హోటల్ నడుస్తున్నది.

### జేవార్ ఎయిర్‌పోర్టు ఫ్లైఓవర్ నిర్మాణపనుల్లో ప్రమాదం

## క్రేన్‌కూలి ఇద్దరు మృతి, మరో ముగ్గురి పరిస్థితి విషమం

**ఫరీదాబాద్, జూన్ 4:** జేవార్ ఎయిర్‌పోర్టు ఫ్లైఓవర్ నిర్మాణపనుల్లో ఉపయోగించిన భారీ క్రేన్ తిరగబడటంతో ముగ్గురు కార్మికులు చనిపోయారు. అలాగే శిథిలాలకింద అనేకమంది కార్మికులు చిక్కుకున్నట్లు తేలింది. జేవార్ ఎయిర్‌పోర్టు ఫ్లైవర్ నిర్మాణంలో పాన్‌హేరా ఖుర్ద్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. అత్యవసర బృందాలను ఈప్రాంతానికి రప్పించి శిథిలాలు తొలగించి చిక్కుకున్నకార్మికులను వెలికితీసే చర్యలుచేపట్టారు. నిర్మాణపనులు జరుగుతుండగానే ఈ భారీ క్రేన్ కూలిపడిందని తెలిపారు. తీవ్రస్థాయిలో వచ్చిన గాలులవల్ల క్రేన్ తిరగబడి కూఇందని ఇద్దరిని రక్షించామని, మరో ఇద్దరుముగ్గురు కూలిన ఫ్లైఓవర్ సామగ్రి శిథిలాల కింద ఉండవచ్చని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సంఘటన ప్రాంతంలో భారీ నిర్మాణ సామగ్రి ఉంది. ఎంతమంది చనిపోయారన్న వాస్తవ సమాచారం వెలుగులోకి రాలేదు.

# ఆసుపత్రుల ఆవరణలో మొక్కలు నాటాలి

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: మంత్రి సత్యకుమార్‌యాదవ్

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని రకాల ఆసుపత్రుల్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశిం చారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ, నీటి సంరక్షణ, ఇంధన పొదుపు, ఆరోగ్య సంస్థల్లో సుస్థిర విధానాల అమలుపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆసు పత్రులు, కళాశాలల ఆవరణలో మొక్కల్ని నాటడంతో పాటు అవగాహన సదస్సులు, ఉపన్యాసాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపుపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు కూడా చేపట్టాలన్నారు. సిబ్బంది, విద్యార్థులు, రోగులు, వారి సహాయకులు, సందర్శకులకు వీలైనంత మేర మొక్కలను పంపిణీ చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించే పోస్టర్లు, బ్యానర్లు, ఐఈసీ ప్రచార సామగ్రిని ప్రదర్శించాలని సూచించారు. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, వైద్య విద్యా సంచాలకులు (డీఎంఈ) డాక్టర్ విష్ణువర్ధన్ గురువారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. సెకండరీ హెల్త్ శాఖలోని ప్రతి ఉద్యోగీ తమ కార్యాలయాలు, ఆసుపత్రుల ఆవరణలో కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని చక్రధర్ బాబు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సెకండరీ హెల్త్ ఆసుపత్రులు, కార్యాలయాల్లో జూన్ 5న కనీసం 12,500 మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అధికారులు, సిబ్బంది అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మొక్కల మనుగడ శాతం పెరిగేలా అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ఆరోగ్యవంతమైన మొక్కల్ని ఎంపిక చేసుకోవాలన్నారు. మొక్కలు నాటే ముందు తగిన పరిమాణంలో గుంతలు తవ్వి, స్థానిక సేంద్రియ ఎరువులతో నింపాలని సూచించారు. అలాగే ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, బోధనాసుపత్రులు, ప్రత్యేక వైద్యాసుపత్రులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, పాఠశాలల్లో పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని డిఎంఈ డాక్టర్ విష్ణు వర్ధన్ ఆదేశాలు పంపారు. డాక్టర్లు, సిబ్బంది అందరినీ భాగస్వామ్యం చేయాలని ఆయన సూచించారు. గోదావరి పుష్కరాల్లో నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించాలి. వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం వచ్చే ఏడాది జూన్ లో జరగనున్న పవిత్ర గోదావరి పుష్కరాల్ని పురస్కరించుకుని వైద్య సేవల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ముఖ్యంగా నేత్ర వైద్య శిబిరాల్ని నిర్వహించాలని స్పష్టంచేశారు. ఖిఆంధ్రప్రదేశ్ రైట్ టు సైట్ సొసైటీఖి గవర్నింగ్ బాడీ సమావేశం వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో 11 ఏళ్ల అనంతరం తొలిసారిగా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన గురువారం జరిగింది. దీనికి సీఎం చైర్మన్‌గా ఉన్నారు. వైస్‌ఛైర్మన్‌గా ఉన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ పారా మెడికల్, ఆప్తాల్మిక్ ఖాళీల భర్తీకి ప్రాంతీయ సంచాలక కార్యాలయాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖాళీల భర్తీకి జీరో వేకెన్సీ విధానాన్ని వర్తింప చేయాలని అధికారులకు స్పష్టంచేశారు. అలాగే.. పారా మెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కోర్సు నిర్వహణ, రిజిస్ట్రేషన్ల నిర్వహణ గురించి విపులంగా ఈ సమావేశంలో చర్చించారు. జాతీయ అంధత్వ నియంత్రణ, దృష్టిలోపాల నివారణ కార్యక్రమాల అమలు పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. వైద్య సేవలు ఇంకా మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టంచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్, ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నీటివనరుల్లో ఆక్రమణలను తొలగించండి

**విజయవాడ జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** నీటి వనరులను పరిరక్షించకపోతే నీరు అందకపోతే ఒకవైపు రైతులకు ఇబ్బంది మరోవైపు కాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు తప్పదు. ఆక్రమణల విషయంలో చాలా సీరియస్‌గా వ్యవహరించాలిఏ అని జల వనరులశాఖ అధికారులను అసెంబ్లీ వినతుల కమిటీ ఆదేశించింది. 6-9 నెలల గడువు పెట్టుకుని ఆలోపు కాలువలు, చెరువుల్లాంటి అన్ని నీటి వనరుల్లో అక్రమణలను తొలగించాలని స్పష్టం చేసింది. కమిటీ ఛైర్మన్ ఉపసభాపతి కె.రఘురామకృష్ణరాజు అద్యక్షతన ఈ కమిటీ బుధవారం అసెంబ్లీలోని కమిటీహాల్లో అద్యక్షతన ఈ కమిటీ బుధవరం అసెంబ్లీలోని కమిటీహాల్లో సమావేశమైంది. కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పల్లా శ్రీనివాస్, గురజాల జగన్ మోహన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. నీటి వనరుల్లో ఆక్రమణలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. నీటి వనరుల పరిరక్షణ అంశాన్ని జలవనరులశాఖఅదికారులు పూర్తిగా వదిలేశారు. ఎవరో వచ్చి ఫిర్యాదు చేస్తేనే వెళ్లి చూద్దామనుకుంటే కుదరదు అని రఘురామకృష్ణరాజు న్నారు. కోర్టు కేసులు ఉన్నాయని అదికారులు చెప్పబోగా చైర్మన్ కల్పించుకుంటూ ఆక్రమణలను తొలగించ వద్దని కోర్టులు అనవు. ప్రక్రియను పాటించాలని చెబుతాయి. నా నియోజకవర్గమైన ఉండిలో ఇలాంటి 1000 ఆక్రమణలను తొలగించాం. దాన్నే కేస్ స్టడీగా వచ్చి చూడండి అదే పద్దతిలో ఇతర ప్రాంతాల్లోనూ ఆక్రమణలపై చర్యలు తీసుకోండి అని ఆదేశించారు.




## ఆరురోజులపాటు డెత్‌జోన్‌లో చిక్కుకుని మృత్యుంజయుడిగా తిరిగొచ్చిన షెర్పా

**న్యూఢిల్లీ, జూన్ 4:** ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతం ఎవరెస్ట్ శిఖరాగ్రంపై ఒక అద్భుతం జరిగింది. దాదాపు ఆరు రోజుల పాటు గడ్డకట్టే మైనస్ డిగ్రీల చలిలో, ఆక్సిజన్ కూడా అందని డెత్ జోన్‌లో చిక్కుకుపోయి చనిపోయాడనుకున్న నేపాల్‌కు చెందిన అనుభవజ్ఞుడైన పర్వతారోహణ గైడ్ ప్రాణాలతో తిరిగి వచ్చాడు. ఆరు రోజుల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అతడు ఒంటరిగానే బేస్ క్యాంప్‌నకు పాక్కుంటూ రావడం చూసి రెస్క్యూ బృందాలు సైతం ఆశ్చర్యపోయాయి. నేపాల్‌కు చెందిన ప్రముఖ క్లైంబింగ్ గైడ్ హిల్లరీ దవా షెర్పా మే 29వ తేదీ సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బ్రిటన్ మాజీ రాయల్ మెరైన్ పర్వతారోహకుడు క్రిస్ థ్రాల్‌తో కలిసి 8,849 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించాడు. మే 30వ తేదీ తెల్లవారుజామున తిరుగు ప్రయాణంలో ఎవరెస్ట్ పైభాగంలో అతడు అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు. ఆ తర్వాత అతడి కోసం భారీగా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఎలాంటి ఆనవాళ్లు లభించలేదు. దీంతో అతడు మంచు తుఫానులో చిక్కుకుని చనిపోయి ఉంటాడని అందరూ భావించారు. బ్రిటీష్ క్లైంబర్ క్రిస్ థ్రాల్ సైతం సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. హిల్లరీ దావా షెర్పాకు సంతాపం కూడా వ్యక్తం చేస్తూ తన మనసులోని మాటలను వెల్లడించారు. ఆనాటి భయానక పరిస్థితులను గుర్తు చేసుకున్నాడు. సాధారణంగా షెర్పాలు విశ్రాంతి తీసుకుని మళ్లీ వేగంగా మమ్మల్ని అందుకుంటారు కాబట్టి నేను ముందుకు వెళ్లాను. దారిలో నాకు ఒక పోలిష్ పర్వతారోహకుడు ఆక్సిజన్ అయిపోయి, మంచు తీవ్రతకు చేతులు పడిపోయి ప్రాణాపాయ స్థితిలో కనిపించాడు. ఆ సమయంలో వెనక్కి వెళ్లి హిల్లరీని తీసుకురావాలా? లేదా కళ్లముందు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న పర్వతారోహకుడిని కాపాడాలా అనే గందరగోళంలో ఉన్నాను.

# దొంగ ఓట్లకు చెక్.. ప్రతి బూత్‌పై పట్టు

## - టిడిపి యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



మహానాడు విజయోత్సవం కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

**కొడవలూరు (నెల్లూరు), జూన్ 4, ప్రభాతవార్త :** ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత పెంపు, ఓటరు జాబితాల ప్రక్షాళన కోసం ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. మండలం నార్తురాజుపాలెంలోని పీఎస్ఆర్ కళ్యాణ మండపంలో గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ మహానాడు హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన వర్చువల్ విజయోత్సవ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని 324 పోలింగ్ కేంద్రాల్లో పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) అప్రమత్తంగా వ్యవహరించి, ఓటరు జాబితాల్లోని నకిలీ నమోదులు, అనర్హుల పేర్లు, ఇతర అక్రమాలను గుర్తించి తొలగించే ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఓటరు జాబితాల స్వచ్ఛతతోనే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలందరూ మై టీడీపీ యాప్‌ను విస్తృతంగా వినియోగించడంతో పాటు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాలు, గృహాల కేటాయింపుల్లో చోటుచేసుకున్న సమస్యలు, అక్రమాలను ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి ఓటు, ప్రతి బూత్ పార్టీకి కీలకమని, బూత్ స్థాయి నాయకులు, ఏజెంట్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని, కార్యకర్తల కృషి, అంకితభావంతోనే పార్టీ మరింత బలోపేతం అవుతోందని అన్నారు. మహానాడు విజయోత్సవ సభలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనడం పార్టీ బలానికి నిదర్శనమని పేర్కొన్నారు. మహానాడు విజయోత్సవం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, కరకట్ట మల్లికార్జున్ , తువ్వర ప్రవీణ్ కుమార్, కేతు వెంకటరమణారెడ్డి, భూలోకం విజయ్ కుమార్, జొన్న శివకుమార్, గరికపాటి రాజా, కోవూరు వెంకీ, నక్క రమణయ్య, పది శ్రీనివాసులు, దావులూరు గోపి, భాషి, మల్లీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీలను తాత, అమ్మమ్మ, నాన్నమ్మలు కూడా ఇవ్వొచ్చు

## కిడ్నీ రోగులకు స్వాంతన :మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** కిడ్నీ(మూత్ర పిండం) బాధిత రోగులకు అవయవ మార్పిడి విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూల నిర్ణయాన్ని తీసుకుంది. అవయవాల స్వాప్ (పరసర మార్పిడి) విధానానికి కూటమి ప్రభుత్వం చట్ట బద్ధత కల్పించింది. ఒక కటుంబంలోని దాత మరో కుటుంబంలోని గ్రహీతకు కిడ్నీని ఇచ్చి, బదులుగా వారి రోగికి అవసరమైన కిడ్నీని సదరు కుటుంబం నుంచి తీసుకునే విధానాన్ని ఖిస్వాప్ డొనేషన్స్ ఖి గా వ్యవహరిస్తున్నారు. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వానికి చెందిన హ్యూమన్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్రాంటేషన్ యాక్ట్2011ను రాష్ట్రంలో అమలుచేసేందుకు మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం జీవన్మృతుల అవయదానంను ప్రోత్సహించేందుకు అనేక తీసుకుందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయాన్ని తీసుకున్నామన్నారు. కుటుంబ సభ్యుల్లో ఒకరు ముందుకొచ్చినా కిడ్నీల మార్పిడికి కుదరడంలేదు. ప్రస్తుతం జీవించి ఉన్న కుటుంబ సభ్యుల (తల్లి, తండ్రి, కన్నబిడ్డలు) నుంచి తీసిన మూత్రపిండాలను బాధిత రోగులకు అమరుస్తున్నారు. 1995 నుంచి అమల్లో ఉన్న చట్టాన్ని అనుసరించి ఈ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే...ఒక్కోసారి కుటుంబ సభ్యుల నుంచి కిడ్నీలు తీసి, బాధితులకు అమర్చేందుకు చికిత్సపరంగా సాధ్యంకావడంలేదు. రోగి, దాతల(డోనార్స్) బ్లడ్ గ్రూపు మ్యాచ్ కాకపోవడం, ఒకవేళ బ్లడ్ గ్రూపు ఒకటే ఉన్నా కిడ్నీ అవసరమైన బాధితుడు, డోనార్‌కు రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడం, ఇతర ప్రమాణాల ప్రకారం.. సాధ్యంకానప్పుడు మార్చిడి జరగడంలేదు. ఈ పరిస్థితుల్లో కిడ్నీ బాధితులకు స్వాంతన చేకూర్చేందుకు కేంద్రం హ్యూమన్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యాక్ట్2011 చట్టం ద్వారా ఖిపరస్పర మార్పిడిఖి(స్వాప్) విధానాన్ని అమల్లోనికి తెచ్చింది. దీనిని మంత్రివర్గం ఆమోదం తెలిపినందున ఆర్డినెన్స్ జారీ జరగనుంది. తదనుగుణంగా నిబంధనలు జారీ అవుతాయి బాధితులు కుటుంబ సభ్యుల నుంచి కిడ్నీలు పొందేందుకు శస్త్ర చికిత్సపరంగా(రెండు కుటుంబాల్లో) కుదరదని వైద్యులు నిర్ధారించినప్పుడు..సమీప బంధువుల నుంచి కూడా స్వీకరించొచ్చు. ఇరు కుటుంబాల్లో కిడ్నీ అవసరమైన వారు ఉండాలి. కుటుంబ సభ్యుల నుంచి కిడ్నీలు పొందేందుకు వైద్యపరంగా సాధ్యం కానప్పుడే ఖిపరస్పర మార్పిడిఖి విధానాన్ని అనుసరించాల్సి ఉంది. ఈ కేసుల్లో పరీక్షల (బ్లడ్ గ్రూపు, ఇతర పరీక్షలు) అనంతరం వైద్యులు ఇచ్చే సలహాలు, సూచనలు అనుసరించి పరస్పర అంగీకారంతో కిడ్నీలు మార్చుకోవచ్చు. ప్రస్తుత విధానంలో మాదిరిగానే సదరు కుటుంబాల వారు జోన్ల వారీగా ఉన్న మెడికల్ బోర్డులకు దరఖాస్తు చేసుకోవాలి. ఆమోదం పొందాలి. రాష్ట్రంలో కిడ్నీల కోసం ఖిజీవన్ దాన్ ట్రస్ట్ కు ఖి దరఖాస్తు చేసిన వారు రాష్ట్ర వ్యాప్తంగా 3,634 మంది ఉన్నారు


బాధితులు కిడ్నీ లేదా కాలేయాన్ని తల్లిదండ్రులు, పిల్లల్ల నుంచి మాత్రమే ప్రస్తుతం పొందుతున్నారు. ఈ జాబితాలోనికి తాత, అమ్మమ్మ, నాన్నమ్మలను కూడా చేర్చారు. చిన్న వయస్సు కలిగిన పిల్లలకు ఈ నిర్ణయం ఉపయోగకరంగా ఉంటుంది. చనిపోయిన వ్యక్తుల నుంచి కార్నియా, నర్వ్, టెండాన్, స్కిన్ అవసరమైన వారికి ఇస్తున్నారు. ఈ కేటగిరి ప్రస్తుతం ఆర్గాన్ డొనేషన్ జాబితాలో ఉంది. వీటిని ˆటిష్యూ జాబితాలోనికి చేర్చారు. సాంకేతికంగా ఈ మార్పు జరిగింది జీవన్మృతుల అవయవదానం ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోంది.

గడచిన రెండేళ్లలో మొత్తం 209 మంది 663 అవయవాలను దానం చేశారు. జీవన్మృతుల కుటుంబాలకు రూ. 10,000 చొప్పున నగదు పారితోషికాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. అలాగే అవయవ దానం చేసిన మృతులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేస్తున్నారు.

## భార్య విడాకులిస్తానని చెప్పడంతో

# జెసిబితో ఇల్లుకూల్చేసిన భర్త!

**పెన్సిల్వేనియా, జూన్ 4:** అమెరికాలోని పెన్సిల్వేనియాలో ఒక వ్యక్తి తన భార్య తనకు విడాకులు ఇస్తానని చెప్పడంతో ఎవరూ ఊహించని ఓ పని చేశాడు. ఏకంగా జేసీబీని వేసుకు వచ్చి ఇంటిని కూల్చేశాడు. అతడు ఇల్లు కూల్చుతున్న సమయంలో అతని భార్య, ఇద్దరు కుమార్తెలు ఆ ఇంటి లోపలే ఉన్నారు. అమెరికాలోని పెన్సిల్వేనియా స్టేట్‌లో జరిగిన ఈ ఘటన ప్రస్తుతం సంచలనంగా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. నువ్వు వద్దంటే ఇల్లు కూడా వద్దు పెన్సిల్వేనియాకు చెందిన 48 ఏళ్ల ఎరిక్ పియెర్వాకు, అతని భార్యకు మధ్య కొంతకాలంగా విభేదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో మే 26వ తేదీన భార్య అతనితో.. “నాకు నీతో కలిసి జీవించడం ఇష్టం లేదు.. మనం విడాకులు తీసుకుందామని స్పష్టం చేసింది. ఈ మాట వినగానే ఎరిక్‌కు విపరీతమైన కోపం వచ్చింది. ఆగ్రహంతో ఊగిపోయిన అతడు.. “మన బంధం ముగిసిపోతే.. ఇక ఈ ఇల్లు కూడా ఉండటానికి వీల్లేదు. వెంటనే దీన్ని నేను కూల్చేస్తాను“ అంటూ భార్యను హెచ్చరించాడు. హెచ్చరించిన కొద్ది నిమిషాల్లోనే ఎరిక్ ఉన్మాదిలా ప్రవర్తించాడు. బయట ఉన్న ఒక భారీ జేసీబీ యంత్రంలోకి ఎక్కి, తన సొంత నివాస గృహాన్ని ధ్వంసం చేయడం ప్రారంభించాడు. ఆ సమయంలో అతని భార్య, భయాందోళనలతో వణికిపోతున్న ఇద్దరు కుమార్తెలు ఇంట్లోనే చిక్కుకుపోయారు. ప్రాణ భయంతో భార్య వెంటనే అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ 911కు ఫోన్ చేసి పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫోన్ మాట్లాడే సమయంలో వెనుక నుంచి భయంకరమైన కేకలు, ఇల్లు కూలిపోతున్న శబ్దాలు, యంత్రాల గర్జనలు స్పష్టంగా వినబడ్డాయని ఎమర్జెన్సీ ఆపరేటర్లు తెలిపారు. ఎరిక్ కాసేపటికి శాంతించి యంత్రాన్ని ఆపి ఇంటి లోపలికి పరిగెత్తి, ఒక డఫిల్ బ్యాగ్ తీసుకుని వేరే నగరానికి పారిపోయాడు. సమాచారం అందుకున్న బఫెలో టౌన్‌షిప్ పోలీసులు రంగంలోకి దిగి, అదే రోజు నిందితుడిని అరెస్ట్ చేశారు. అదృష్టవశాత్తూ భార్య, పిల్లలకు ఎలాంటి శారీరక గాయాలు



కాలేదని ఆ భారీ యంత్రం దాడి కారణంగా ఇంటి పునాదులు, నిర్మాణాత్మక స్థిరత్వం పూర్తిగా దెబ్బతిన్నాయని పోలీసులు వెల్లడించారు. నిందితుడైన ఎరిక్ పియెర్వాపై పోలీసులు అత్యంత తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం, విపత్తుకు కారణం కావడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం వంటి ఆరోపణలపై కేసులు పెట్టారు. ప్రస్తుతం అతడిని బట్లర్ కౌంటీ జైలులో ఉంచారు. ఈయనకు బెయిల్ మంజూరు చేయాలంటే భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.9.57 లక్షలు పూచీకత్తును విధించారు.

## సాహితికి అభినందనల వెల్లువ



కంచిలి, జూన్ 4 ప్రభాతవార్త:

చదువుల రారాణి గుడ్ల సాహితి జేఈఈ అడ్వాన్స్ లో సత్తా చాటి ఈడబ్ల్యూఎస్‌లో 646 ర్యాంక్ సాధించినందుకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘన సన్మానం జరిపారు. ఆమె స్వగృహంలో తల్లిదండ్రులు గుడ్ల పైడిరాజు, శైలజ సమక్షంలో కేక్ కట్ చేయించి దుశ్శాలువతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో చదువు పట్ల చాలా ఆసక్తి కనబరిచేదని అన్నారు. సాహితి ఇంతటి ఘనవిజయాన్ని సాధించడం తమ పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవడం గొప్ప విషయం అని అన్నారు. ప్రతి విద్యార్థి సాహితీలా ఉండాలని, చదువులో రాణించి మంచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ



కంచిలి, జూన్ 4, ప్రభాతవార్త :

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నియోజవర్గ స్థాయి ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట, కవిటి మండలాల్లో గల ఒకటి రెండు తరగతుల విద్యార్థులకు బోధించే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు మొదటిరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా స్థానిక ఎంఈఓ 1, 2 సప్పటి శివరాం ప్రసాద్, చిట్టిబాబులు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మెలుకువలు, నేర్చుకున్న విషయాలు ఆయా పాఠశాలలో క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అప్పుడే ప్రభుత్వం నిర్దేశించే లక్ష్యాలను చేరుకోగలమని అన్నారు. కార్యక్రమంలో కెఆర్‌పిగా షణ్ముఖపాడి, డిఆర్పీలుగా బి.శంకరం, జుదిష్టి రౌలో, పి.రమేష్, ఆనంద్, జే.రమేష్, సూర్యం చంద్రశేఖర్ వ్యవహరించారు.

## ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడిన మహిళకు న్యాయం చేయాలి

**- బస్సు టైరు పేలి మహిళ కాలుకు తీవ్ర గాయాలు - మాకేం సంబంధం లేదంటున్న ఆర్టీసీ అధికారులు**




సంతబొమ్మాళి, జూన్ 4, ప్రభాతవార్త:

చిన్నతుంగాం గ్రామానికి చెందిన సాహుకారి గజలక్ష్మి అనే మహిళ ఆర్టీసీ బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటనకు సంబందించి బాధితురాలు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల విశాఖపట్నం వెళ్లిన గజలక్ష్మి గత నెల 29న తిరుగుప్రయాణంలో విశాఖపట్నం బోయపాలెం వద్ద శ్రీకాకుళం వస్తున్న పల్లెవెలుగు బస్సు ఎక్కింది. బస్సు పూసపాటిరేగ వస్తున్న సమయంలో బస్సు వెనుక ఎడమవైపు ఉన్న టైరు ఒక్కసారిగా పేలిపోవడంతో ఎగిరివచ్చిన ఇనుప భాగాలు, రబ్బరు ముక్కలు ఆమె ఎడమ పాదాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ప్రమాదంలో ఆమె పాదం పూర్తిగా నుజ్జునుజ్జు కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. అయితే ప్రమాదం జరిగిన వెంటనే బస్సు సిబ్బంది బాధితురాలిని పట్టించుకోలేదని ప్రత్యక్ష సాక్షులు ఆరోపిస్తున్నారు. అదే బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళా ప్రయాణికురాలు మానవత్వంతో స్పందించి సమీపంలోని ఆరఎంపీ వైద్యుని వద్దకు తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ అక్కడ సరైన వైద్యం అందలేదని, విశాఖపట్నం కేజీహెచ్‌కు వెళ్లాలని సూచించారని సమాచారం. తనకు తోడుగా ఎవరూ లేకపోవడంతో బాధితురాలు చివరకు శ్రీకాకుళంలోని కిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతోంది. ప్రమాదం జరిగి రోజులు గడుస్తున్నా ఆర్టీసీ అధికారులు గానీ, అద్దె బస్సు యజమాని గానీ బాధితురాలిని పరామర్శించకపోవడం విమర్శలకు తావిస్తోంది. బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు బస్సు యజమానిని సంప్రదించగా, 'అది అద్దె బస్సు మేమేం చేయలేం, కావాలంటే కేసు పెట్టుకోండి' అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి తప్పించుకున్నారన్నారు. ఇదిలా ఉండగా, మరుసటి రోజు శ్రీకాకుళం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన బాధితురాలికి అక్కడ కూడా నిరాశే ఎదురైంది. ప్రమాదం జరిగిన ప్రాంత పరిధిలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలని చెప్పి, కనీసం ఫిర్యాదు స్వీకరించి సంబంధిత స్టేషన్‌కు పంపే ప్రయత్నం కూడా చేయలేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఇప్పటికైనా మహిళా ప్రయాణికురాలుకు జరిగిన ప్రమాదంపై కలెక్టర్, ఆర్టీసీ ఉన్నతాధికారులు, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, బాధితురాలికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు నష్టపరిహారం అందించాలని పలువురు కోరుతున్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు .. మందసలో భారీ నిరసన



పలాస, జూన్ 4, ప్రభాతవార్త:

పలాస నియోజకవర్గం, మందస మండలంలో విజయవంతంగా 'వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమం జరిగింది. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'వెన్నుపోటుకు రెండేళ్లు' పేరుతో మందస మండలంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపు మేరకు మందస టౌన్ జంక్షన్ వద్ద నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని నాయకులు విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం విధానాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎన్నికల హామీల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మందస మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి కార్యకర్తకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమాల్లో భాగంగా రానున్న రోజుల్లో పలాస నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు.

## రైతులకు నష్టపరిహారం అందజేసిన ఎమ్మెల్యే శిరీష



పలాస, జూన్ 4, ప్రభాతవార్త:

పలాస ఆర్డీఓ కార్యాలయంలో టిడ్కో గృహాల నిర్మాణా నికి భూములు ఇచ్చిన 9 మంది రైతులకు రూ.1,15,86,973 నష్టప రిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొని లబ్ధిదారులైన రైతులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు భూములు త్యాగం చేసిన రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. నష్టపరిహారం సకాలంలో చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, రైతుల సహకారంతోనే టిడ్కో గృహాల నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్, టిడ్కో అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ



పలాస, జూన్ 4 , ప్రభాతవార్త:

మందస మండలం హరిపురం సచివాలయం వద్ద రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొన్నారు. హరిపురం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించి రైతులకు చేయూత నివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులందరూ విత్తనాలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోవిందపురం మాజీ ఎంపీటీసీని పరామర్శించిన తిలక్

సంతబొమ్మాళి, జూన్ 4 ప్రభాతవార్త:



సంతబొమ్మాళి మండలం గోవిందపురం మాజీ ఎంపీటీసీ సభ్యులు యేదూరు మోహన్ రెడ్డిని వైయస్సార్ పార్టీ టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జి పేడాడ తిలక్ గురువారం పరామర్శించారు. మోహన్ రెడ్డి ఇటీవల తన ఇంట్లో జారి పడిపోవడం వల్ల కాలు విరిగి మంచానికే పరిమితమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తిలక్ మోహన్ రెడ్డి ఇంటికి స్వయంగా వెళ్లి ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు గోవిందపురం మాజీ సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు రెయ్యి ప్రసాదరెడ్డి సంతబొమ్మాళి, కోటబొమ్మాళి వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ నవదుర్గా అమ్మవారి ఆదాయం లెక్కింపు

రాజాం, జూన్ 4 ప్రభాతవార్త:

శ్రీ నవదుర్గ అమ్మవారి ఆలయం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించామని ఆలయ ఈవో పి.శ్యామలరావు తెలిపారు. భక్తులు సమర్పించిన అమ్మవారి ఆదాయం 70 రోజులకుగాను 1.37 లక్షలు రూపాయలు చేకూరినట్లు వెల్లడించారు. పర్యవేక్షణ అధికారిగా పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయ ఈవో బలివాడ మాధవరావు, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త వానపల్లి నర్సింగరావు, ఆలయ పురోహితులు రామాయణం శ్రీనివాస్ శర్మ, భక్తులు కురాడ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార ఆవశ్యకతపై సీసీహెచ్‌లకు శిక్షణ

వీరఘట్టం, జూన్ 4 ప్రభాతవార్త :



పౌష్టికాహార ఆవశ్యకతపై మండలంలోని ఎండిఎం సిసిహెచ్ లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పిల్లల ఆరోగ్యపరమైన సమస్యలు, లోపాలు, పౌష్టికాహారం ఆవశ్యకత, సరఫరా, ఫోర్ట్ ఫైడ్ రైస్, ఆయిల్ వినియోగము, వంట సరుకుల సక్రమ నిర్వహణ, మెనూ ప్రాప్తికి పరిశుభ్ర ఆహార తయారీ, పాత్రలు మరియు పరిసరాల పరిశుభ్రత గురించి క్లుప్తంగా ఈ వివరించారు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ సపోర్టెడ్ బై టాటా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విజయవాహిని ప్రోగ్రాం అసోసియేట్ ఎం.దేవి, కృష్ణ మరియు వేదశ్వని పాల్గోని శిక్షణను అందించారు.

**వంటల పోటీలలో విజేతలు వీరే..**

శిక్షణ అనంతరం ఎండిఎం సిసిహెచ్‌లకు వంటల పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రథమ బహుమతి విక్రమపురం పాఠశాల, ద్వితీయ బహుమతి వీరఘట్టం రెగ్యులర్ పాఠశాల, తృతీయ బహుమతి నడుకూరు పాఠశాలలు విజేతలుగా నిలిచారు. వీరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల అందరూ సిసిహెచ్‌లతో పాటు, జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి ఎండిఎం ఏడి రమా జ్యోతి, యం డి యం సూపరింటెండెంట్ రంగాచారి, ఎండిఎం సీనియర్ అసిస్టెంట్ గోవిందరావు, ఎండిఎం కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, టిఎంఎఫ్ కోఆర్డినేటర్, ఎమ్మార్సీ సిబ్బంది, సిఆరఎంటిలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యంత్ర సామాగ్రి



వీరఘట్టం, జూన్ 4, ప్రభాతవార్త :

రైతులకు అందుబాటులో యంత్ర సామాగ్రి సిద్ధంగా ఉంటుందని వీటిని రైతులు ఉపయోగించుకోవాలని డిఆర్డిఏ పిడి ప్రభావతి అన్నారు. గురువారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐదు మండలాలకు సంబంధించి సిహెచ్‌సి నిర్వహణపై పి ఎఫ్ ఓ పాలకవర్గ సభ్యులకు అందజేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడారు. ఒక్క మండలానికి మొదటి విడతగా 10 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని ఈ నిధులతో ఒక ట్రాక్టర్‌తో పాటు రైతులకు సంబంధించిన ఇతర పనిముట్లు కూడా కొనుగోలు చేసి రైతులకు అందుబాటు ధరలో వాటిని ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు. వీటివలన రైతులకు ఆర్థికంగా భరోసా కల్పించినట్లు అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రెండో విడతలో కూడా మరో 10 లక్షలు రూపాయలు విడుదల చేయడం జరుగుతుందని ఆమె సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో డిపిఎం రాజ్యలక్ష్మి, ఏపిఎం కె.రాము, ఐదు మండలాల పిఎఫఓ పాలకవర్గ సభ్యులు, బిఒడి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు వెన్నుపోటు... సూపర్ సిక్స్ బాండులను దగ్ధం చేసి నిరసన

వీరఘట్టం, జూన్ 4, ప్రభాతవార్త :



వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వీరఘట్టం మండల కేంద్రంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద గురువారం నిర్వహించిన వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పాల్గొని టిడిపి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ బాండులను నాయకులు, కార్యకర్తల మధ్య వాటిని దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా పూర్తి స్థాయిలో సక్రమంగా అమలు చేయకుండా మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు, రైతులకు, వృద్ధులు, ప్రజలను మోసం చేశారన్నారు. నిరసనలో ఎంపీపీ ధమలపాటి వెంకటరమణ నాయుడు, వైకాపా సీనియర్ నేతలు కర్రి గోవిందరావు, కర్రి లీలా ప్రసాదరావు, దిబ్బ లలిత కుమారి, దమలపాటి ఉమామహేశ్వరరావు, భోగిమణి , పిన్నింటి శ్రీనివాసరావు, అంబల్ల రవి, మదన్, అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.3,11,196



జలుమరు, జూన్ 4, ప్రభాతవార్త :

దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయ హుండీని గురువారం లెక్కించినట్లు ఆలయ ఈవో టి.ఏడుకొండలు పేర్కొన్నారు. 71 రోజులుగాను రూ.3,11,190లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపునకు సహాయ కమిషనర్ ఆదేశాలు ప్రాప్తి మేరకు పర్యవేక్షణకు మందస గ్రూపు దేవాలయముల కార్యనిర్వహణ అధికారి ఎన్.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ లెక్కింపురకు ధర్మకర్తల చైర్మన్, సభ్యులు, ఆలయ అర్చకులు, శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు, భక్తులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త పింఛన్ల మంజూరుతో లబ్ధిదారుల్లో ఆనందం

### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆమదాలవలస, జూన్ జూన్ 4, (ప్రభాతవార్త):

కొత్త పింఛన్ల మంజూరుతో లబ్ధిదారులకు ఆనందం కలుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. నియోజకవర్గంలో కొత్తగా మంజూరైన స్పౌజ్ 51 పింఛన్లను గురువారం టిడిపి విజన్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ లబ్ధిదారులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ చేయూతను అందించాలన్నారు. నియోజవర్గం అభివృద్ధి తన ధ్యేయమని అన్నారు. ప్రతినెల లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ అందించడంతో వారి ఇళ్లలో ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్, తమ్మినేని సుజాత, రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, పిఏసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, కె.వి.రాజ్యలక్ష్మి, తమ్మినేని అమర్నాథ్, నాని, ఆమదాలవలస ఎంపీడీవో సీపాన రామ్మోహన్ రావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు ఓటర్ జాబితాపై అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆమదాలవలస, జూన్ 4, (ప్రభాతవార్త):

కార్యకర్తలు ఓటర్ జాబితాపై అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం కొత్త రోడ్‌లో ఉన్న శాంతి కన్వెన్షన్ హాల్‌లో క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు, బూత్ ఇన్‌చార్జులతో ప్రత్యేక అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాలు మరియు వార్డుల స్థాయిలో ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్షించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయాలని, ప్రతి కార్యకర్త పార్టీ మరియు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, రాష్ట్ర కాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, మండల పార్టీ అధ్యక్షులు నూకరాజు, నారాయణపురం ఆనకట్టు చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, కె.వి.రాజు లక్ష్మి, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, ఎన్ని శ్రీదేవి, నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోరుభద్ర స్టాఫ్‌నర్స్ రాముకు మెమో

సంతబొమ్మాళి, జూన్ 4, ప్రభాత వార్త :

మండలం బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్‌నర్స్‌గా పని చేస్తున్న పాలిన రాము విధి నిర్వహణలో అలసత్వం వహించడంతో మెమో ఇచ్చినట్లు స్థానిక డాక్టర్ ఆవని గురువారం తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే సుమారు 20 మంది రోగులకు ఇంజక్షన్ వేసే సమయంలో ఒకపక్క సెల్ఫ్ ఫోన్లో మాట్లాడుతూ ఇంజక్షన్ వేయడంతో చేతులకు వాపులు, కణతలు వచ్చాయి. దీనిపై స్టాఫ్ నర్స్ రామును బాధితులు నిలదీస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీంతో ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి సొంత డబ్బులు వదిలించుకున్నారు. దీనిపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆవనికి బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో స్టాఫ్ నర్స్ రాముకు మెమో ఇస్తున్నట్లు డాక్టర్ తెలిపారు.

## ప్రజలు వైసిపిని తరిమి కొట్టిన రోజు : బోయిన

కోటబొమ్మాళి, జూన్ 4, ప్రభాతవార్త:




రెండేళ్ల క్రితం గురువారం రోజు ప్రజలు అరాచక, అవినీతి విధ్వంసకర పాలనను తరిమి కొట్టి సరైన తీర్పునిచ్చారని రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో ప్రతీకారాలు, కూల్చివేతలే తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని అన్నారు. " వై నాట్ 175" అంటూ తెగ రెచ్చిపోయిన వైసిపి శ్రేణులకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు 11 స్థానాలు ఇచ్చి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేయడం సిగ్గుచేటు అని అన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఇచ్ఛాపురంలో యశ్వంత్ పూర్ ట్రైన్‌కి హాల్ట్ కల్పించాలి

ఇచ్ఛాపురం, జూన్ 4 ,ప్రభాతవార్త :



ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌ను సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మధురర్ సందర్శించారు. సౌత్ కోస్ట్ జోన్‌లోకి మారాక తొలిసారిగా పర్యటించారు. ఈ సందర్భంగా జెడ్ అర్ యు సి సి సభ్యులు శ్రీనివాస్ రౌలో కలిసి రైల్వే సమస్యలపై వినతి పత్రం అందజేశారు. యశ్వంత్‌పూర్ ట్రైన్‌కి హాల్ట్ కల్పించాలని కోరారు. జాడుపూడిలో బెర్హంపూర్-విశాఖపట్నంకి హాల్ట్ గూర్చి సోంపేటలో ఫలక్‌నుమా, హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ హాల్ట్‌ల గురించి వివరించారు. అర్ వో బి లు అర్ యు బి ల నిర్మాణం వేగవంతం చేయాలని కోరారు. కొత్త ఎఫ్‌వోబి గురించి బారువలో బెర్హంపూర్-విశాఖపట్నం పాసింజర్ హాల్ట్ గురించి సోంపేటలో డిజిటల్ బోర్డులు గూర్చి, మందసలో విశాఖ ఎక్స్‌ప్రెస్ గూర్చి బారువాలో ఫ్లాట్‌ఫారం కొత్త నిర్మాణం గురించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, కాళ్ళ జయదేవ్, సుభాష్ రౌలో, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యంకి నివాళులు



ఇచ్ఛాపురం, జూన్ 4 ప్రభాతవార్త:

ఎస్పి బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాన గంధర్వులు స్వర్గీయ శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం 80వ జన్మదిన వేడుకలను స్థానిక వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఇచ్ఛాపురంలో ఘనంగా కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్స్ చాక్లెట్స్ అందించారు. చిన్నారులు చేసిన నూటికో కోటికో ఒక్కరూ ఎక్కడో ఎప్పుడో పుడతారు అది మీరే మీరే బాలు సార్ అని చక్కని నాట్యాన్ని అందించారు. డాన్స్ టీచర్స్ కావ్య, జయ, జాగృతి, లిఖిత, జైత్రి, దీపిక, శివ పూజకు చిగురించిన సిరిసిరిమువ్వ ఘల్లు ఘల్లు మంటూ చక్కని అభినయంతో నాట్యాన్ని అందించారు. కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షులు చిన్నా గురు స్వామి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వైఎస్సార్‌సీపీ భారీ నిరసన

### కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ఆగ్రహ జ్వాలలు



కంచిలి, జూన్ 4, ప్రభాతవార్త :

రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజలకు అధికారం కోసం మాయ మాటలు చెప్పి ఇచ్చిన హామీల అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కంచిలి మండల కేంద్రం స్టేట్ బ్యాంకు నుండి రైల్వే స్టేషన్ జంక్షన్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. 'వెన్నుపోటుకు రెండేళ్లు' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైల్వే స్టేషన్ జంక్షన్ వద్ద నినాదాలు చేశారు. మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) పైల దేవదాస్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ సందర్భంగా పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు దుర్గాసి ధర్మారావు, గుమ్మడి రామదాసు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తలగాన తిరుపతిరావు, లడ్డు కేశవ మహాపాత్రో, నాయకులు కొణపల సురేష్, మద్దు వెంకటరావు, కొల్లి ఈశ్వరరావు, పలికల జయరాం, గణప సింహాచలం, డొక్కర బలరాం, ఎలుసూరి అప్పారావు,వజ్జ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రీసర్వేతో భూ సమస్యలకు పరిష్కారం.. రైతుల్లో ఆనందం

### అర్జునాపురంలో వేగంగా కొనసాగుతున్న రీసర్వే ప్రక్రియ

కంచిలి, జూన్ 4 ప్రభాతవార్త :



ఎక్కల గ్రామ పంచాయతీ పరిధిలోని అర్జునాపురం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పునః రీసర్వే ప్రక్రియ రైతుల్లో ఆనందాన్ని నింపుతోంది. దశాబ్దాలుగా భూముల సరిహద్దులు, రికార్డుల్లోని వ్యత్యాసాలు, యాజమాన్య వివాదాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు ఈ రీసర్వేతో తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కేశరపడ సచివాలయ పరిధిలో సర్వేయర్లు జయప్రకాష్, పూర్ణ ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో భూముల కొలతలు చేపడుతున్నారు. ప్రతి సర్వే నంబర్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తూ భూముల వాస్తవ స్థితిగతులను నమోదు చేయడం రైతుల్లో నమ్మకాన్ని పెంచుతోంది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ మహిళకు యువత సేవా సహాయం



ఇచ్ఛాపురం, జూన్ 4 ప్రభాతవార్త:

ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని జయంతిపూర్ గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ మహిళ ప్రవాసిని పండాకి ఈదుపురం యువత సేవా కార్యక్రమం నిర్వహించింది. యువకులు కలిసి ఆమెను పరామర్శించి, అవసరమైన టేబుల్ ఫ్యాన్, పండ్లు మరియు మందులు అందజేశారు. వృద్ధ మహిళ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ఆమెకు అవసరమైన సహాయాన్ని అందించడం తమ సామాజిక బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు యువత సభ్యులు తెలిపారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న యువకులు మానవత్వంతో ముందుకు వచ్చి ఆమెకు ధైర్యం చెప్పి, అవసరమైన సహకారం అందించారు. గ్రామస్థులు యువత చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, అవసరంలో ఉన్న వారికి ఇలాంటి సహాయ కార్యక్రమాలు మరింత కొనసాగాలని కోరారు. కార్యక్రమంలో హంగీర్ బెహరా, బసంతి, సురేష్, రాజేంద్ర, త్రినాథ, వనిత, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్కారం అందుకునే భాగ్యం అందరికీ రాదు

కోటబొమ్మాళి, జూన్ 4 ప్రభాతవార్త:

సత్కారం అందుకునే భాగ్యం అందరికీ రాదని అది ఏ ఒక్కరికో ప్రాప్తిస్తుందని "సిష్టికర్ణాల" సంఘం నేతలు అన్నారు. ఇటీవలే సింహాచలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ధర్మకర్తల మండలిలో సభ్యునిగా నియమించబడ్డ స్థానిక శ్రీ కొత్తమ్మ తల్లి దేవస్థానం ప్రధాన అర్చకులు అయిన సుసరాపు గణపతి శర్మను గురువారం వారు ఘనంగా సత్కరించారు. గణపతి శర్మ ఆధ్యాత్మిక పరంగా చేసిన సేవలు కొనియాడదగినవని, అటువంటి వ్యక్తి చేసిన సేవలు ఆయనకు గుర్తింపుని ఇచ్చాయని వారు స్పష్టం చేశారు. గణపతి శర్మ మరిన్ని శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. కోటబొమ్మాళి కి చెందిన. పలువురు సిష్టికర్ణాల సంఘం నేతలు పాల్గొన్నారు.

## బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బరుకు మహర్దశ

కోటబొమ్మాళి, జూన్ 4 ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హామీలలో భాగంగా మంత్రి అచ్చెన్నాయుడు తీసుకున్న చొరవతో బుడగట్లపాలెం హార్బరుకు వైభవం దక్కనుంది. గత ప్రభుత్వం జిల్లా జాలర్లకు మాటలు చెప్పడమే తప్ప పనులు ఏమీ చేయలేకపోయిందని,. తమ సర్కారు వచ్చాక నిర్లక్ష్యాలకు తావే లేకుండా పనులు చేపట్టి అనూహ్య అభివృద్ధి ఫలాలు ఇస్తామని ఎన్నికల వేళ ఆ రోజు కూటమి పెద్ద హోదాలో ఇప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇప్పటికే హార్బర్ల ఏర్పాటుకు అలానే పోర్టుల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నది. ఇందులో భాగంగానే ఇప్పటికే దాదాపు పనుల పూర్తితో మూలపేట పోర్టు ముందుండగా, ఇప్పుడు బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బరు కూడా అదే కోవలోకి చేరనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు 444.75 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ పరిపాలన పరం అయిన అనుమతులను మంత్రి అచ్చెన్న తీసుకుని వచ్చి విజయవంతం అయ్యారు. దాదాపు 17,635 సాగర మత్స్యకార కుటుంబాలు ఇవాళ వేటపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వేలాది కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపనుంది.

# నమ్మాలంటే.. నవ్వాలి !



ఒక చిన్న నవ్వు.. చుట్టూ ఉన్న వాతావరణాన్నే మార్చేస్తుంది కదా! ఇది మానసిక ప్రయోజనాలనే కాదు, సామాజిక బంధాలు బలపడటంలోనూ కీలకపాత్ర పోషిస్తుందట. ఇతరులకు మనపై నమ్మకం ఏర్పడేలా చేసేదీ ఓ చిన్న స్మైలేనని జర్నల్ సైకలాజికల్ సైన్స్ పరిశోధనలు చెబుతున్నాయి. ఎదుటివారిని చూసి చిన్న నవ్వు నవ్వినప్పుడు.. నేను స్నేహపూర్వకంగా ఉంటాను. నాతో ప్రమాదం లేదు. నాతో ఎప్పుడైనా మాట్లాడొచ్చు లాంటి పాజిటివ్ సంకేతాలు వాళ్లకు వెళతాయట. ఈ ఫీలింగ్ తెలియని వారికే కాదు, బాగా తెలిసిన వారికీ మనపై మరింత ప్రేమ, నమ్మకం ఏర్పడానికీ ఇది దోహదపడుతుందట. దీనికోసం పరిశోధకులు ఓ ప్రయోగం చేశారు. అందులోని వ్యక్తులను రెండు గ్రూపులుగా విభజించి తెలియని వ్యక్తితో ఇంటర్వ్యూ చేయించారు. దాన్ని వీడియో రికార్డు చేశారు. అందులో ఓ గ్రూపు వాళ్లకు నవ్వుతూ మాట్లాడమనీ, మరో గ్రూపు వాళ్లకు ఎలాంటి భావోద్వేగాలూ లేకుండా ఉండమనీ చెప్పారు. నవ్వని వారితో పోలిస్తే నవ్వుతూ మాట్లాడిన వారు ఎక్కువ నమ్మదగిన వారిగా ఉన్నట్లు గుర్తించారట. కాబట్టి, ఇతరుల నమ్మకాన్ని చూరగొనాలంటే పెదవులపై చిరునవ్వు మాత్రం చెరగనీయొద్దు. □

# పని సులువు చేసే గ్లిజరిన్ !

గ్లిజరిన్‌నే గ్లిజరాల్ అని కూడా పిలుస్తారు. కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వుల నుంచి తీసే నేచురల్ కాంపౌండ్ ఇది. పారదర్శకంగా ఉండే ఈ ద్రవానికి రంగూ, వాసనా ఉండదు. రుచిలో తియ్యగా ఉంటుంది. మరి దీంతో చాలా రకాల ప్రయోజనాలే ఉన్నాయట. అవేంటో తెలుసుకుందాం !

మేకప్‌ని తొలగించడానికి కఠిన రసాయనాలున్న రిమూవర్లకు బదులుగా గ్లిజరిన్ వాడొచ్చు. ఇది సులువుగా తొలగించడమే కాదు. చర్మాన్నీ పొడిబారన్వీదు. పనిచేశాక తరచూ చేతుల్ని శుభ్రపరచు కోవడం తప్పనిసరి. అయితే, డబ్బులు, పెట్టి హ్యాండ్‌వాష్ కొనేబదులు మీరే దాన్ని గ్లిజరిన్ సాయంతో తయారు చేయండి. మనం స్నానం చేయడానికి వాడే సబ్బు అరిగిపోయి చివర్లో చిన్న చిన్న ముక్కలుగా మిగిలిపోతుంది. వాటిని పారేయకుండా సేకరించి ఓ డబ్బాలో వేయండి. అందులో కాసిన్ని నీళ్ల ఐదారు చుక్కల గ్లిజరిన్, రెండు చుక్కల లావెండర్ నూనె జతచేస్తే సరి హ్యాండ్ వాష్ సిద్ధమై పోయినట్లే. గ్లిజరిన్‌ని ఎక్కువగా బేబీ ప్రొడక్ట్స్‌లో వాడతారు. ఇది చర్మాన్నీ, జుట్టునీ మృదువుగా మారుస్తుంది. అంతేకాదు ఫేషియల్ క్లీనర్‌గానూ,



తేమనందించే టోనర్‌గానూ ఉపయోగపడుతుంది. తాళంచెవి సరిగా పని చేయపోయినా, డబ్బాల మూతలు ఓ పట్టాన రాకపోయినా, చేతులకు గాజులు ఎక్కకపోయినా నూనె రాయడంసహజమే. దానికి బదులుగా ఈ సారి కాస్త గ్లిజరిన్ ప్రయత్నిం చండి. ఏ మాత్రం జిడ్డు లేకుండానే మీ పని ఎంత సులువుగా అయిపో తుందో చూడండి. పూల పరిమళాలు ఆహ్లాదాన్నిపంచుతాయి. అలంకరణలో కనువిందు చేస్తాయి. మరి ఇవి ఎక్కువ సేపు తాజాగా ఉండాలంటే మాత్రం వాటిని ఉంచే నీళ్లల్లో రెండు చుక్కల గ్లిజరిన్ కలిపి చూడండి. □

# శాకాహారుల ప్రొటీన్లు ఇవీ !

**శరీరంలో జీవక్రియలు సక్రమంగా జరగాలన్నా, కండరాలు బలోపేతం కావాలన్నా ప్రొటీన్లు ఎంతో అవసరం. ప్రత్యేకించి ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరిసలపని పనులతో నిత్యం బిజీగా ఉండే మహిళలు అలుపు లేకుండా ఉత్సాహంగా ఉండాలంటే ప్రొటీన్లు** అధికంగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. అయితే ఇవి ఎక్కువగా లభించే మాంసాహారం, కోడిగుడ్లను పక్కన పెట్టి శాకాహారానికే ప్రాధాన్యమిస్తుంటారు కొందరు. ఇలాంటి వారు ప్రొటీన్లు పొందాలంటే ఈ పదార్థాల్ని మెనూలో చేర్చుకోవచ్చు.



**పప్పుధాన్యాలు....** కందులు, పెసలు, మినుములు మొదలైన



వాటిలో ఉండే పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పప్పుధాన్యాల్లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. వీటిలోని పీచు పదార్థాలు కూడా శరీర బరువును క్రమబద్ధీకరిస్తాయి. అదేవిధంగా వీటిలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ దయా బెటిస్ లాంటి దీర్ఘ కాలిక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

**చిక్కుళ్లు...** కిడ్నీ బీన్స్ (రాజ్మా), బ్లాక్ బీన్స్.. వంటి చిక్కుడు జాతికి చెందిన పదార్థాల్లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే ప్రొటీన్లతో పాటు బి- విటమిన్, ఫైబర్ శరీరానికి పుష్కలంగా అందుతాయి. అలాగే వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. గుండె జబ్బులు, క్యాన్సర్ లాంటి వ్యాధుల నుంచి రక్షణనిస్తాయి.

**నట్స్...** ప్రొటీన్లతో నిండి ఉండే బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ తీసుకుంటే గుండెకు ఎంతో మేలు కలుగుతుంది. వీటితో పాటు కొన్ని రకాల విటమిన్లు ఫైబర్ శరీరానికి అందుతాయి. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి. కాబట్టి మితంగా తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



**పచ్చి బఠాణీలు..**ఒక కప్పు పచ్చి బఠానీల్లో 8 గ్రాముల వరకు ప్రొటీన్ ఉంటుంది. వీటిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గిస్తాయి. తద్వారా క్యాన్సర్, దయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి దూరంగా ఉండచ్చు. ఇక వీటిలో 'ఎ'. 'కె', 'సి'.. విటమిన్లు, ఫైబర్ వంటి పోషకాలు కూడాసమృద్ధిగా లభిస్తాయి.



**సోయా బీన్స్...** సోయా బీన్స్‌లో మాంసాహారానికి సరిసమానమైన స్థాయిలో ప్రొటీన్లు ఉంటాయి. ఇందులోని బి, డి, ఇ- విటమిన్లు, క్యాల్షియం, ఐరన్, జింక్, అన్‌శ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి.. రక్తపోటును నివారిస్తాయి. సోయాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు మహిళల్లో మెనోపాజ్ దుష్ప్రభావాల్ని తగ్గించడంతో పాటు రొమ్ము క్యాన్సర్ నుంచి కూడా రక్షణ కల్పిస్తాయి. □

# ఆధ్యాత్మిక వ్యాకులత

**ఓ శిష్యుడు చాలాకాలం** గురుకులంలో అభ్యసించాడు. ఓ రోజు గురవర్యా! నాకు భగవంతుడి దర్శనం ఎప్పుడు కలుగుతుంది? అనడిగాడు. అప్పుడు ఆచార్యుడు శిష్యుణ్ణి ఓ చెరువు వద్దకు తీసుకువెళ్లాడు. ఇద్దరూ తటాకంలో స్నానం చేస్తుండగా ఆకస్మాత్తుగా గురువు శిష్యుడి తలను నీళ్లలోకి వంచి, కొన్ని క్షణాల పాటు అదిమిపట్టి తర్వాత వదిలాడు శిష్యుడు ఊపిరాడక గలగిలలాడుతూ తలపైకెత్తి నిలబడ్డాడు. గురువు అతన్నే చూస్తూ శిష్యా తల నీళ్లలో ఉన్నప్పుడు ఏమనిపించింది? అనడిగాడు. శిష్యుడు ఉక్కిరి బిక్కిరయ్యాను. ఊపిరి ఎప్పుడు అందుతుందా? అనిపించింది గురవర్యా! అని బదులిచ్చాడు. అప్పుడు ఆచార్యుడు నాయనా? భగవంతుడి కోసం కూడా అలా మనసు విలవిల్లాడినప్పుడే ఆయన దర్శనం కలుగుతుంది. పరమాత్మ కోసం అలా తపించాలి అని హితవు పలికాడు. ప్రముఖ బెంగాలి రచయిత బంకించంద్ర ఛటర్జీ ఆధ్యాత్మిక పరితాపం గురించి ప్రశ్నించినప్పుడు. రామకృష్ణ పరమహంస ఈ కథ చెప్పారు. తల్లికోసం పసిబిడ్డ అల్లాడినట్లు. ఈత రాక నీళ్లలో చిక్కుకున్నప్పుడు బాధితుడు ఊపిరి కోసం విలవిల్లాడి నట్లు భగవంతుడి దర్శనం కోసం తపనపడాలి. అదే అసలైన ఆధ్యాత్మిక వ్యాకులత అని ఉద్ఘాటించారు. □

# అటుకుల కేక్



**కావల్సినవి**

మైదా పిండి - 3 కప్పులు, అటుకులు- ఒకటిన్నర కప్పులు (నానబెట్టి గుజ్జులా చేసుకోవాలి. అరటిపండు - 2 (ముక్కలు చేసుకోవాలి), పంచదార - 2 కప్పులు పీనట్ బటర్, బటర్ - పావు కప్పు చొప్పున, బేకింగ్ సోడా-2 టీ స్పూన్లు, పాలు- 2 కప్పులు వెనిలా ఎసెన్స్ - అర టీ స్పూన్ .

**తయారీ ...**

ముందుగా మిక్సీ బౌల్లో పంచదార వేసుకుని పొడి చేసుకుని, అందులో బటర్, పీనట్,అరటిపండు ముక్కలు వేసుకుని మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. ఒక బౌల్లోకి ఆ మిశ్రమాన్ని తీసుకుని.. అందులో బేకింగ్ సోడా, పాలు, మైదాపిండి, అటుకుల పేస్ట్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా కలపుకోవాలి. అనంతరం నచ్చిన షేప్‌లో కేక్ మేకర్ తీసుకుని.. అందులో ఈ మిశ్రమం వేసుకుని సుమారు 45 నిమిషాల పాటు ఓవెన్ బేక్ చేసుకోవాలి. ఆ కేక్‌ని కాస్త చల్లారనిచ్చి.. నచ్చిన విధంగా క్రీమ్, ఫ్రూట్స్‌తో డెకరేట్ చేసుకుని, కట్ చేసుకుని చేసుకుంటే సరిపోతుంది. □

# హెయిర్ డై మచ్చలు పడితే..

**సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసుకోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో చర్మానికి అంటుకుని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించుకోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు ఉన్నాయి.**

వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడ మృత చర్మం తొలగిపోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంతమవుతుంది. నిమ్మకాయను చిన్న చిన్న ముక్కలు కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. అలాగే ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. దుస్తులపై పడిన మరకల్ని తొలగించ డానికి మనం డిటర్జెంట్ ఉపయోగి స్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చపడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మ దిగారుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బు పోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది. బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షిల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడ తాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి మునివేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచ్చటి నీటితో్కడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. □

**చెలి**

సామాజిక పరిణామ క్రమంలో మహిళల పాత్ర ఎంతో అనిర్వచనీయమైనది. దానికి అందం చేకూర్చాలంటే స్త్రీ పాత్ర ఉండాల్సిందే! అందుకే మీ రచనలు పరిచయం చేయాలని 'వార్త' సంకల్పించింది. మహిళ సంబంధిత అంశాలపై వ్యాసాలు ఆహ్వానిస్తున్నాం. మీరు అనుసరించే జాగ్రత్తలు పాటించే చిట్కాలు, ఇతర ఏ అంశాలైనా మీ పేరుతో ప్రచురిస్తాం. ఈ మెయిల్:Cheli@vaartha.com


# ప్రగ్యా జైస్వాల్ తాజా ఫోటో వైరల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తన అందచందాలతో సోషల్ మీడియాలో ఎప్పుడూ సెన్సేషన్ క్రియేట్ చేస్తూనే ఉంటుంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తన అందచందాలతో సోషల్ మీడియాలో ఎప్పుడూ సెన్సేషన్ క్రియేట్ చేస్తూనే ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని క్యాజువల్ అండ్ హాట్ ఫోటోషూట్ పిక్స్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ..ఈ ఫోటోలలో ప్రగ్యా లూజ్ హెయిర్‌తో, కిల్లర్ లుక్స్‌తో కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. క్యాజువల్ లుక్‌లోనూ కాక రేపుతున్న ప్రగ్యా: తాజా ఫోటోషూట్‌లో ప్రగ్యా జైస్వాల్ చాలా సింపుల్ అండ్ స్టైలిష్ లుక్‌లో కనిపించింది. ఇక నేచురల్ బెల్ట్ లేదా న్యూడ్ టోన్ బాడీసూట్ టాప్‌పై.. వైట్ కలర్ లాంగ్ స్లీవ్ షర్టును బటన్స్ విప్పేసి భుజాలపై లూజ్‌గా వేసుకుంది.ప్రగ్యా జైస్వాల్ ట్రెడిషనల్ చీర కట్టినా.. లేదా మోడ్రన్ బికినీలు, బ్లాక్ డ్రెస్‌లు వేసినా ఆమె పర్ఫెక్ట్ బాడీ షేప్ ఎప్పుడూ హైలెట్ అవుతుంటుంది. ఇంతటి పర్ఫెక్ట్ ఫిజిక్‌ను కాపాడుకోవడానికి ప్రగ్యా రోజువారీ జీవితంలో చాలా కష్టపడుతుంది. ఆమె క్రమం తప్పకుండా జిమ్‌లో కఠినమైన వర్కౌట్లు చేయడంతో పాటు యోగా, స్విమ్మింగ్‌ను అస్సలు మిస్ అవ్వదు. అందుకే ఆమె అంత ఫిట్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తుంది. ! 'కంచె' నుండి నేటి 'డాకు మహారాజ్' వరకు: ఇక గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రగ్యా.. 2014లో సినీ రంగ ప్రవేశం చేసింది. వరుణ్ తేజ్‌తో కలిసి నటించిన 'కంచె' చిత్రం ద్వారా టాలీవుడ్ లో గుర్తింపు పొందిన ఆమె, ఆ సినిమా తోనే ఫిలింఫేర్ అవార్డును కూడా సొంతం చేసుకుంది. ఇక ఆ తర్వాత బాలకృష్ణతో చేసిన అఖండ ఆమె కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. రీసెంట్‌గా 2024లో ఖేల్ ఖేల్ మే, 2025లో వచ్చిన డాకు మహారాజ్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది. రాబోయే రోజుల్లో తన సినిమాలతో ఇంకెన్ని వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# తెర

## చిరుబాబీ2 / చిరు 158 పొల్లాచ్చిలో కీలక షెడ్యూలు



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్ లో ChiruBobby2 / Chiru158 చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'వాల్తేరు వీరయ్య' భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ విజయవంతమైన కాంబో మరోసారి చేతులు కలపడంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ కె. నారాయణ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. తాజాగా తమిళనాడులోని పొల్లాచ్చిలో కీలక షెడ్యూల్‌ను ప్రారంభించారు. ఈ షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవితో పాటు ప్రధాన తారాగణం పాల్గొంటూ కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తు న్నారు. ఇదిలా ఉండగా, రామ్ చరణ్ నటించిన ఖిపెద్దిఖి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ Chiru Bobby2 యూనిట్ విడుదల చేసిన స్పెషల్ వీడియో సోషల్ మీడియాలో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దర్శకుడు బాబీ కొల్లి మరింత భారీ స్థాయిలో కథను సిద్ధం చేశారు. దశాబ్దాలుగా తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిరంజీవి ఈ చిత్రంలో తన కెరీర్‌లోనే అత్యంత పవర్‌ఫుల్, ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. కోన వెంకట్, కె. చక్రవర్తి రెడ్డి స్క్రీన్‌ప్లే అందిస్తుండగా, హరి మోహన కృష్ణ, వినీత్ పొట్లూరి ఆడిషనల్ స్క్రీన్‌ప్లే రచయితలుగా పనిచేస్తున్నారు. భాను-నందు ద్వయం సంభాషణలను అందిస్తున్నారు. ఈ చిత్రంలో కథానాయికతో పాటు ఇతర ప్రధాన తారాగణానికి సంబంధించిన వివరాలను త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు.

# 'సింగ్ గీతం' అందరికీ కనెక్ట్ అవుతుంది: అహల్యా బమ్రూ



లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు తన అత్యంత ప్రతిష్టాత్మక మైన ప్రాజెక్ట్ 'సింగ్ గీతం'తో ముందుకు వస్తున్నారు. 'సింగ్ గీతం' టీజర్, పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'సింగ్ గీతం' జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

**మీ నేపథ్యం చెప్పండి?**

మాది పుదుచ్చేరి. ఇంగ్లీష్, ఫ్రెంచ్, బెంగాలీ వంటి భాషలు మాట్లాడే ఒక ఇంటర్నేషనల్ కమ్యూనిటీలో పెరిగాను. నేను ఎప్పుడూ యాక్టర్ అవ్వాలని అనుకోలేదు.

**సింగీతం శ్రీనివాసరావుతో పని చేయడం ఎలా అనిపించింది?**

ఆయన అద్భుతమైన దర్శకుడు. ఆయన ఎన్నో గొప్ప సినిమాలు తీశారు. ఆయన సెన్స్ ఆఫ్‌హ్యూమర్ కూడా చాలా బాగుం టుంది.

**సినిమా మొదటి రోజు సెట్స్‌కి వచ్చినప్పుడు ఎలా అనిపించింది?**

చాలా భయపడ్డాను. ఎందుకంటే నాకు తెలుగు రాదు. అయితే ఈ సినిమా యూనిట్ అంతా కుటుంబంలా కలిసిపోయింది.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

సింగీతం పాత్రలను ఎంత అద్భుతంగా రాస్తారో అందరికీ తెలుసు. ఆయన సినిమాల్లో మహిళా పాత్రలు చాలా బలంగా, స్వతంత్రంగా ఉంటాయి. ఇందులో నా పాత్ర కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఇది సాధారణ క్లాసికల్ హీరోయిన్ పాత్ర కాదు. నా పాత్రకు తనకు ఏమి కావాలో స్పష్టమైన అవగాహన ఉంటుంది.

**దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ?**

ఇప్పటికే విడుదలైన "ఏమైంది ఏమైంది", "హలో బాసు" పాటలు ప్రేక్షకులను ఎంతో అలరించాయి. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి చాలా ప్రత్యేకమైన సంగీతాన్ని అందించారు.

**సినిమా ఎలా ఉండబోతోంది?**

ఇది చాలా కొత్త జానర్‌లో రూపొందిన సినిమా. ఇలాంటి సినిమాను మీరు ఇంతవరకు చూసి ఉండరు. జూన్ 11న థియేటర్లలో ఈ చిత్రాన్ని చూసి ఎంజాయ్ చేయాలి.

**నాగ్ అశ్విన్ సపోర్ట్ గురించి?**

నాగ్ అశ్విన్ ఇన్‌వాల్వ్‌మెంట్ చాలా అద్భుతంగా ఉంటుంది. ఆయన సింగీతంకి అభిమాని. ఆయన అభిరుచి కూడా ఈ సినిమాలో కనిపిస్తుంది. ప్రతి నటుడితో మాట్లాడి చాలా విలువైన సూచనలు ఇచ్చేవారు.

**నిర్మాతల?** వైజయంతి మూవీస్, స్వప్న సినిమాస్ వంటి ప్రతిష్టాత్మక బ్యానర్లలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రియాంక, స్వప్న చాలా ఫ్రెండ్లీగా ఉంటారు. కొత్త తరహా కథలను ప్రేక్షకులకు అందించాలని ఎప్పుడూ ఆలోచిస్తుంటారు. వారితో కలిసి ఈ సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది.

# లేటెస్ట్ లుక్ తో అదరగొట్టిన రకుల్



2009లో గిల్లి అంటూ అనిత పాత్రతో కన్నడ అభిమానుల హృదయాలు దోచుకున్న రకుల్ ప్రీత్ సింగ్.. 2011లో కెరటం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 2009లో గిల్లి అంటూ అనిత పాత్రతో కన్నడ అభిమానుల హృదయాలు దోచుకున్న రకుల్ ప్రీత్ సింగ్.. 2011లో కెరటం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా పెద్దగా ఆకట్టుకోలేదు.కానీ 2013లో వచ్చిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాలో ప్రార్థన అనే పాత్రతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. సందీప్ కిషన్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్.." ప్రార్థన ప్రతి రూపాయి కౌంటింగ్ ఇక్కడ" అనే డైలాగ్ తో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఈ సినిమా ఇచ్చిన సక్సెస్ తో ఈమెకు వరుసగా టాలీవుడ్ లో అవకాశాలు తలుపు తట్టాయి. : అలా రఫ్, లౌక్యం, కరెంటు తీగ, కిక్ 2, బ్రూస్ లీ, నాన్నకు ప్రేమతో, సరైనోడు, ధ్రువ ,విజేత, రారండోయ్ వేడుక చూద్దాం, జయ జానకి నాయక, స్పైడర్ ఇలా పలు తెలుగు చిత్రాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా పేరు దక్కించుకుంది. ఈ కార్ తర్వాత కొత్త హీరోయిన్స్ ఇండస్ట్రీలోకి రావడంతో అవకాశాలు తగ్గాయి. అయినా సరే అవకాశాలు అందుకుంటూ ముందుకు సాగింది ఈ ముద్దుగుమ్మ.. తాజాగా అరోకా రేవా డ్రెస్ ధరించింది. దీనికి స్ట్రక్చర్డ్ కార్సెట్ బాడీస్ అలాగే ప్రింటెడ్ మిడిల్ స్కర్ట్ కాంబినేషన్లో బ్లాక్ ప్రింటింగ్ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్‌గౌన్ ధరించి తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇకపోతే ఈమె ధరించిన డ్రెస్ సింపుల్‌గా కనిపించినా.. దాని ధర తెలిస్తే మాత్రం ఆశ్చర్య పోవాల్సిందే. ముఖ్యంగా ఈ అరోకా రేవా డ్రెస్ అక్షరాల రూ.39,000. ప్రముఖ ఈ ఈ ట్రెండీ అవుట్ ఫిట్‌లో గ్లామర్ వలకబోస్తూ లేటెస్ట్ ఫోటోషూట్‌ని రకుల్ షేర్ చేయడంతో అభిమానులు ఈమె ఫోటోలు చూసి పలు రకాల కామెంట్లు చేస్తున్నారు.

# 'వంద దేవుళ్ళు' 19న రిలీజ్



విజయ్ ఆంటోని చిత్రాలకు తెలుగులో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎప్పుడూ డిఫరెంట్ కంటెంట్, భిన్న ప్రాజెక్టులతో ప్రేక్షకుల్ని మెప్పిస్తూనే ఉంటారు. 'బిచ్చగాడు'తో హీరోగా విజయ్ ఆంటోని, దర్శకుడిగా శశికి వచ్చిన ఫాలోయింగ్ అందరికీ తెలిసిందే. మళ్లీ ఇన్నేళ్ల గ్యాప్ తరువాత విజయ్ ఆంటోని హీరోగా, శశి దర్శకత్వంలో 'వంద దేవుళ్ళు' అనే చిత్రం రాబోతోంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్‌రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజ నేయులు జవ్వాజి నిర్మించిన ఈ మూవీని జూన్ 19న విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమాలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రిలీజ్ డేట్ ప్రకటిస్తూ వదిలిన పోస్టర్ ఎంతో ఇంప్రెస్సివ్‌గా ఉంది. ఫ్యామిలీ, ఎమోషన్స్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఇలా అన్ని రకాల ఎలిమెంట్స్‌తో 'వంద దేవుళ్ళు' సినిమాని రూపొందించారు. ఈ సినిమాకి ఎస్.బి.దర్శన్ కిర్లోష్ కెమెరామెన్‌గా, బాలాజీ శ్రీరామ్ సంగీత దర్శకుడిగా పని చేశారు.

# రామ్ నితిన్ బర్త్ డే పోస్టర్ రిలీజ్

విజయ్ ఆంటోని చిత్రాలకు తెలుగులో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎప్పుడూ డిఫరెంట్ కంటెంట్, భిన్న ప్రాజెక్టులతో ప్రేక్షకుల్ని మెప్పిస్తూనే ఉంటారు. 'బిచ్చగాడు'తో హీరోగా విజయ్ ఆంటోని, దర్శకుడిగా శశికి వచ్చిన ఫాలోయింగ్ అందరికీ తెలిసిందే. మళ్లీ ఇన్నేళ్ల గ్యాప్ తరువాత విజయ్ ఆంటోని హీరోగా, శశి దర్శకత్వంలో 'వంద దేవుళ్ళు' అనే చిత్రం రాబోతోంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్‌రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజ నేయులు జవ్వాజి నిర్మించిన ఈ మూవీని జూన్ 19న విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమాలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్,



వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రిలీజ్ డేట్ ప్రకటిస్తూ వదిలిన పోస్టర్ ఎంతో ఇంప్రెస్సివ్‌గా ఉంది. ఫ్యామిలీ, ఎమోషన్స్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఇలా అన్ని రకాల ఎలిమెంట్స్‌తో 'వంద దేవుళ్ళు' సినిమాని రూపొందించారు. ఈ సినిమాకి ఎస్.బి.దర్శన్

## 'వెన్నుపోటుకు రెండేళ్లు' వైయస్సార్సీపి నిరసనలు



బొబ్బిలి, జూన్ 4, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన చంద్రబాబు తీరుకు నిరసనగా వైఎస్సార్సీపీ "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. జూన్ 4 నుండి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసనలు జరగనున్నాయి.బొబ్బిలిలో మిన్నంటిన నిరసనలు బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ఆధ్వర్యంలో బొబ్బిలి మండల,పట్టణనాయకులు, కార్యకర్తలు ప్రజలు కలిసి బొబ్బిలి వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన "బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ" బాండ్ పేపర్లను దగ్ధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. "ఎన్నికల ముందు రంగురంగుల హామీలతో బాండ్ పేపర్లు ఇచ్చి, గద్దెనెక్కిన తర్వాత ప్రజలను గాలికి వదిలేసి చంద్రబాబు మరోసారి వెన్నుపోటు పొడిచారు."మాజీ ఎమ్మెల్యే శంబంగి ఆదేశాల మేరకు బొబ్బిలి నియోజకవర్గంలోని మిగతా నాలుగు మండల కేంద్రాల్లోనూ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ" బాండ్ పేపర్లను దగ్ధం చేశారు. కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నెంబర్ ఇంటి గోపాలరావు,జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణు గోపాల్ నాయుడు 'మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షుడు తమ్మిరెడ్డి దామోదర్ రావు సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఆదాయ సముపార్జనలో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి : కలెక్టర్



విజయనగరం, జూన్ 4, ప్రభాతవార్త:

ప్రభుత్వానికి వివిధ శాఖల ద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని మరింతగా పెంచాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టర్ తన ఛాంబర్లో రిజిస్ట్రేషన్, రవాణా, గనులు–భూగర్భ ఖనిజ శాఖ, ఎక్సైజ్, అటవీ, మరియు వాణిజ్య పన్నుల వంటి వివిధ ఆదాయ సముపార్జన శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబంధించిన ప్రస్తుత ప్రగతిని మరియు ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని శాఖల్లో ఆదాయం తగ్గడానికి గల కారణాలను అధికారులను అడిగి ఆరా తీశారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ప్రతి శాఖకు నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలని, అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. నోడల్ ఆఫీసర్ మరియు జిల్లా రిజిస్ట్రార్ రేవతి, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ మణికుమార్, ఎక్సైజ్ కమిషనర్ బి. శ్రీనాథుడు, జీఎస్టీ జాయింట్ కమిషనర్ నిర్మలా జ్యోతి, గనుల శాఖ డీడీ సూర్యచంద్రరావు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గరివిడిలో మానవహారంతో వైకాపా ఆందోళన




గరివిడి, జూన్ 4, ప్రభాత వార్త :

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో గరివిడి లో వైకాపా నాయకులు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.గరివిడి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన నాయకులు అనంతరం మానవహారం చేపట్టారు. కొద్దిసేపు ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడింది. నిరశన లో ప్రభుత్వ వైఖరి ని దుయ్యబట్టారు. హామీలు అమలు చేయలేని ప్రభుత్వం గద్దె దిగాలని నిరశన కారులు గళమెత్తారు.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు పిలుపు మేరకుగరివిడి లోచేపట్టిన నిరశనకు వైకాపా శ్రేణులు తరలి వచ్చారు.నిరసన లో వైకాపా యువ నేత డాక్టర్ బొత్స సందీప్ ,చీపురుపల్లి నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి నాయకులు మీసాల విశ్వేశ్వర రావు,వాకాడ శ్రీనివాసరావు, కొనిసి కృష్ణం నాయుడు, లెంక శ్రీరాములు నాయుడు, యలకల అప్పల నాయుడు ,గుడివాడ శ్రీరాములు నాయుడు, తమ్మినాయుడు, జగదీష్, యడ్ల అప్పారావు,పి.కుమార్ తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం విధానాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎన్నికల హామీల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విద్యుత్తు షాక్‌కి గురై ఎలక్ట్రికల్ ఉద్యోగి దుర్మరణం



గరివిడి, జూన్ 4, ప్రభాత వార్త:

మండలం లోని బొండపల్లి గ్రామానికి చెందిన విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్ లోచర్ల సాయి బాబు అనే విద్యుత్తు ఉద్యోగి విద్యుత్తు షాకు కి గురై దుర్మరణం పాలయ్యారు. బుధవారం సాయంత్రం భారీ వర్షం, గాలులు సమయంలో విధినిర్వహణ లో ఉన్న సాయి బాబు విద్యుత్తు షాక్ కి గురయ్యారు. విద్యుత్తు షాకు కు గురైన ఆయన స్థంభం పై నుండి నేలపై పడటం తో ఒక్కసారిగా ప్రాణాలు కోల్పోయారు. కుటుంబానికి పెద్ద దిక్కు గా ఉన్న సాయి బాబు మృతి చెందడం తో ఆ కుటుంబం దిక్కు లేనిదయ్యింది. కాగా చనిపోయిన సాయి బాబు కుటుంబానికి న్యాయం చేయాలని విద్యుత్తు ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కుమారాపు శంకర రావు డిమాండ్ చేశారు.సాయి బాబు కి న్యాయం చేయక పోతే విధులు బహిష్కరిస్తామని ఆయన హెచ్చరించారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ

మెరకముడిదాం, జూన్ 4 :ప్రభాతవార్త :



మండలంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు గురువారం మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో మండల స్థాయి శిక్షణను నిర్వహించారు. ఈ శిక్షణలో మెనూ ప్రకారం వంట చేసి విద్యార్థులకు సమతుల్య ఆహారం అందించాల్సిందిగా సూచించారు. అలాగే ఆరోగ్య పరిశుభ్రత, అగ్ని భద్రత, విపత్తుల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్, టి ధర్మశ్రీను, సిసిహెచ్ ట్రైనర్ బి కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు, సిసిహెచ్ వర్కర్లు, సిఆర్ఎంటిలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం : మాజీమంత్రి




కురుపాం , జూన్ 4, ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వ ఏర్పడి రెండేళు యైన ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలకు మోసం చేసి వెన్నుపోటు పొడిచిందని మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. గురువారం కురుపాం నియోజవర్గం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో చంద్రబాబు వెన్నుపోటు కి రెండేళ్లు కార్యక్రమం కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వ ఆసుపత్రి నుండి వైయస్సార్ విగ్రహం వరకు భారీ ర్యాలీతో ప్రభుత్వానికి సీఎం చంద్రబాబుకి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ వెళ్లారు. మొదటగా వైఎస్సార్ విగ్రహం వద్ద సూపర్ సిక్స్ ప్రతులను చించి దాహనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ప్రజలకు అనేక హామీలు ఇచ్చి గద్దనెక్కి ప్రజలకు మోసం చేసి వెన్నుపోటు పొడిచిందని ఆమె దుయ్యపెట్టారు. సూపర్ సిక్స్ అంటూ బాబు షూరిటీ జాబ్ గ్యారెంటీ అని పదాలతో హామీలతో గద్దెనెక్కి రెండేళ్లుయైను హామీలు అమలు చేయడం లో విఫలం అయ్యారని ఆమె అన్నారు . మహిళలకు ప్రతినెల 1500 రూపాయలు చొప్పున సంవత్సరానికి 18000 రూపాయలు అందజేస్తామని హామీ ఇచ్చి మహిళలకు మోసగించారని ఆమె అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతినెల 3000 రూపాయల అందజేశారు అన్న హామీ నేటికీచాయిలు కనిపించట్లేదు ఇలా వెన్నుపోటు పొడిచారు.చంద్రబాబు నాయుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచిన రెండేళ్ల పాలనని ఆమె విమర్శించారు. సామాన్యుడు అందుకోలేని ఎత్తులో నిత్యవసరకులు ,విద్యుత్తు చార్జీలు ,గ్యాస్ పెట్రోలు ధరలను ప్రభుత్వం పెంచిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్ రాజు, ఎంపీపీ దీనమయ్య ,జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు పలువురు జిల్లా,మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### కురుపాం లో వైయస్సార్ విగ్రహం వద్ద

కురుపాంలో రావాడ రాంబద్రపురం జంక్షన్ వద్ద గల వైయస్సార్ విగ్రహం నకు పూలమాలవేసి అనంతరం సూపర్ సిక్స్ ప్రతులను చించి కాల్చివేశారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విఫలమైందని పలువురు నాయకులు విమర్శించారు. చంద్రబాబు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి మోసగించి గద్దెనెక్కి వాటిని మరిచారని వారన్నారు. సూపర్ సెక్స్ అంటూ గద్దినెక్కిన ప్రభుత్వము అమలు చేయడంలో విఫలమైందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పిటిసి సుజాత, జిల్లా కోఆప్షన్ సభ్యుడు నిషార్ ,మాజీ వైస్ సర్పంచ్ ఆదిల్, ఎంపీటీసీ సభ్యులు స్వామి బంగారు నాయుడు సంతోషి మండల కోఆప్షన్ సభ్యులు జిలాని మండల పంచాయితీల సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మళ్లీ ఓటుతో బుద్ధి చెప్పాలి

దత్తిరాజేరు, జూన్ 4, ప్రభాత వార్త:



మోసపూరిత హామీలతో ప్రజలను నమ్మించి అధికారం పీటంఅందుకున్న కూటమి ప్రభుత్వం నాయకుడు చంద్రబాబునాయుడు గద్దె దించాలంటే ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి జిల్లా రైతు విభాగ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు అన్నారు మండల పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణార్జున ఆధ్వర్యంలో గురువారంవెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాల్లో సుమారు 400 మంది వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని భారీగా నినాదాలు చేశారు దత్తరాజేరు ఊర్లో నుండి మండలతాసిల్దార్ కార్యాలయం వరకు బ్యాండ్ పార్టీతో వైసీపీ అభిమానులు భారీగా ర్యాలీగా వచ్చి అక్కడ ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం అంటూ యువత నినాదాలు మారుమోగాయి అనంతరం మానవహారం చేపట్టి చంద్రబాబు దిష్టిబొమ్మను తగలబెట్టారు అనంతరం సభలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఆశ చూపించిన సూపర్ సెక్స్ హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయ్యిందని ధ్వజమెత్తారు యువత మహిళలు రైతులు సమాజంలోని అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడం వల్ల రాష్ట్ర ప్రజల తీవ్ర నిరాశ అసహనం నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలకు ఇచ్చిన మాటను తప్పడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు ప్రజల సంక్షేమం కోసం వారికి ఇచ్చిన హామీలు అమలు కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఎంపీపీ స్పష్టం చేశారు కూటమి ప్రభుత్వం రెండేళ్లుగా ఆడబిడ్డ నిధి డబ్బులు ఇవ్వకుండా మహిళలని మోసం చేసిందని పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న అవ్వ తాతలు వితంతువులు వికలాంగులు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను మోసం చేస్తూ వస్తుందన్నారు అందుకే వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు సోషల్ మీడియా కన్వీనర్ మహదేవ్ ఫణేంద్ర మండల యువజన విభాగ అధ్యక్షులు దత్తి చిరంజీవి సుమల గోవింద్ సిరిపురం శంకర్రావు నాయకులు మహిళలు వైసీపీ అభిమానులు పాల్గొన్నారు.

## మ్యాపింగ్ సరి చేయాలి - ఆర్డీవో రామ్మోహన్

రామభద్రపురం, జూన్ 4 ప్రభాత వార్త :

బొబ్బిలి ఆర్డిఓరామ్మోహన్ రామభద్రపురం మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు అందరుతో మీటింగ్ పెట్టడం జరిగింది ఆర్డీవో మాట్లాడుతూ 2002-2025 సంవత్సరం నకు మాపింగ్ సరిపోవాలి అని డోర్ టు డోర్ సర్వే నిర్వహించి మాపింగ్ పూర్తి చేయాలి ఈ మీటింగ్‌లో ఎలక్ట్రోలు మ్యాపింగ్ ఓటర్స్ మ్యాపింగ్ అనేది వెంటనే 100% పూర్తి చేయమని చెప్పడం జరిగింది. అలాగే పెర్ఫార్మన్స్ ఉన్న దీూూం రాబోయే రెండు రోజుల్లో 95% కి చేరుకోవాలని ఆదేశించడం జరిగింది .తహసీల్దార్ అజ్న?రాఫిజన్, దీూూ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, జూన్ 4, ప్రభాతవార్త :



అమరావతి లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగారు రాజు గురువారం కలిశారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు వినతి పత్రాలు అందజేశారు. ముఖ్యంగా భోగాపురం మండలంలోని భోగాపురం, పోలిపల్లి గ్రామాల్లో భూసేకరణకు సంబంధించిన సమస్యలు, స్థానిక రైతులు, గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారి అభ్యర్థనలు పరిష్కార మార్గాలపై ముఖ్యమంత్రికి వివరించారు.అదేవిధంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో ప్రతిపాదిత అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, రహదారులు, తాగునీటి సౌకర్యాలు, డ్రైనేజీ వ్యవస్థలు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాల అమలుకు అవసరమైన నిధుల మంజూరు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం చేపట్టవలసిన పలు ప్రాధాన్యత అంశాలు, ప్రజా సమస్యలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై కూడా సవివరంగా చర్చించారు.నెల్లిమర్ల నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ సహకారంతో అన్ని సమస్యలకు పరిష్కారం చూపాలని కోరగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి సంబంధిత అంశాలను పరిశీలించి కలెక్టర్‌తో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

## కూటమి సర్కార్‌లో వెన్నుపోటు పాలనకు రెండేళ్లు

### వైసీపీ మండల నాయకుల నిరసన

సాలూరు, జూన్ 4 ప్రభాతవార్త :

మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర సూచన మేరకు సాలూరు మండలం మామిడిపల్లి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో "చంద్రబాబు వెన్ను పోటుకు పాలనకు రెండేళ్లు" కరపత్రాలు పదర్శిస్తూ నిరసణ చేపట్టారు.అనంతరం మాట్లాడుతు కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అలాగే సంక్షేమ పాలన అందిస్తామని చెప్పి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం సంక్షోభ పాలనను అందిస్తోందని విమర్శించారు.అంతేకాకుండా ఏరుదాటే వరకు వాడ మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న అనే సామితలా ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నోవాగ్దానాలు చేసిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించారని క్లారిటీ ఇచ్చారు. పార్టీ లీడర్లు దండి శ్రీను, సువ్వాడ.భరత్ శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాలు నిండిన పిల్లల్ని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలి

పాచిపెంట, జూన్ 4 ప్రభాతవార్త :



పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల గ్రామాల్లో మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని పిల్లల కన్న తల్లిదండ్రులకు ఐసిడిస్పిఓ బి అనంతలక్ష్మి కోరారు. అంగన్వాడి పిలుస్తుందనే కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పాచిపెంటలో అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపూర్వప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకత ను తల్లులు తో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అంగన్వాడి కేంద్రాలు ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంగన్వాడీ పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## చోరీ సొత్తు రికవరీలో ఎస్సై పనితీరు భేష్




వేపాడ, జూన్4, ప్రభాతవార్త:

వేపాడ మండలంలో చోరీలు జరిగినా, మొబైల్ ఫోన్లు జారీ పడిపోయినా వెంటనే స్పందిస్తూ రికవరీలో ముందంజలో ఉన్న వల్లంపూడి ఎస్సై ఎస్ సుదర్శన్ పనితీరు బాగుందని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయన సేవలను కొనియాడుతున్నారు. గురువారం ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన రెండు మొబైల్ ఫోన్లను ఫిర్యాదు చేసిన 24 గంటల్లోపల రికవరీ చేసి బాధితులకు ఇవ్వడం విశేషం. జగ్గయ్యపేట గ్రామానికి చెందిన వంటాకు సతీష్, చినగుడిపాల గ్రామానికి చెందిన లండ శ్రీనుకు సంబంధించిన రెండు స్మార్ట్ ఫోన్లు పోయాయని ఫిర్యాదు చేసిన వెంటనే ఎస్సై తన సిబ్బందితో రంగంలోకి దిగి సాంకేతిక ఆధారాలతో మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేయడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. అలాగే గతంలో బంగారు ఆభరణాలు , దేవాలయాల్లో చోరీ చేసిన నగదును రికవరీ చేయడంలో వల్లంపూడి పోలీసులు ,ఎస్ఐ చూపిన చొరవ ప్రశంసనీయమంటూ వారంతా అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వల్లం పూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి చోరీలు జరిగినా, విలువైన వస్తువులు పోగొట్టుకున్న వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని, త్వరితగతన రికవరీ చేసి అందించడానికి కృషి చేస్తామని తెలిపారు.

## వెన్ను పోటుకు రెండేళ్లు పేరుతో ఎల్.కోటలో వైసీపీ నిరసన

లక్కవరపు కోట, జూన్ 4, ప్రభాతవార్త :



కూట మి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వెన్ను పోటుకు రెండేళ్లు పేరుతో వైసీపీ శ్రేణులు లక్కవరపుకోట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ ఆధ్వర్యంలో టిడిపి మేనిఫెస్టో తగలపెట్టి బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ " అనే నినాదంతో ప్రభుత్వానికీ వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు ఈ కార్యక్రమంలో లక్కవరపుకోట మండల వైఎస్సార్సీపీ నాయకులు ,ఎంపీపీ శ్రీ గేదెల శ్రీనివాసరావు , జడ్పిటిసి తూర్పాటి వరలక్ష్మి నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎడ్ల కిషోర్ కుమార్ , మండల తదితరులు పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహం కి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కూట మి ప్రభుత్వం ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎలా ప్రక్కన పెట్టి ప్రజలను మభ్యపెట్టాలని మోసం చేయాలి అని చూస్తున్నారో ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. కార్యక్రమం లో నియోజకవర్గం వాణిద్య విభాగ అధ్యక్షులు కొట్యాడ శ్రీనివాస రావు , పార్టీ సీనియర్ నాయకులు, పినిశెట్టి కిష్టప్ప దొర, నియోజకవర్గ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు కొట్యాడ మహేష్ ,మండలంలో గల వివిధ సెగ్మెంట్ల ఎంపీటీసీలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## గరివిడిలో ఘనంగా బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు

గరివిడి , జూన్ 4, ప్రభాత వార్త:



గరివిడి సహాయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాన గంధర్వులు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సహాయ్ పార్కులో గల బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సహాయ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు యజ్జిపురపు సత్యం, వైకాపా నాయకులు పి.కుమార్, బమ్మిడి కార్తీక్, విశ్రాంతి ఉపాధ్యాయులు ఆలమూరు సత్య శ్రీనివాస్ ,రిటైర్డ్ ఫేకర్ ఉద్యోగి మేదరమెట్ల వెంకటేశ్వర రావు, సహాయ్ అధ్యక్షుడు ఉప్పు శ్రీను తదితరులు బాలు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బాలు సంగీత ప్రపంచానికి అందించిన సుమధుర స్వరాలు మరువ లేనివి అని వక్తలు కీర్తించారు. బాలు మరణించినా ఆయన గొంతు జనం గుండెల్లోనే అంటూ వక్తలు పేర్కొన్నారు.

## కాలువల్లో పేరుకుపోయిన పూడికలు.. రహదారి పైనే నీటి నిల్వలు



గరివిడి , జూన్ 4, ప్రభాత వార్త:

కొండ పాలెం (గరివిడి) మేజర్ పంచాయతీ లో పలుకాలనీల్లో కాలువల్లో పూడికలు పేరుకుపోవడంతో నీటి ప్రవాహం ఆగి రోడ్డు పైనే నీరు నిల్వ ఉండే పరిస్థితి ఏర్పడటం తో ప్రజానీకం తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. గరివిడి ప్రధాన రహదారి కి సమీపం సాయి మందిరం కి వెళ్లే రహదారి లో నీరు నిల్వ తో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. సమీప నివాసితులు నీటి ద్వారా వెదజల్లే దుర్గంధం తో ఆందోళన చెందుతున్నారు.ప్రజలు రాకపోకలకు ఇబ్బంది కరంగా మారే నీటి నిల్వ దుస్థితి నుండి ప్రజానీకానికి విముక్తి పరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధానంగా కాలువల్లో పూడికలు తొలగించక పోవడంతో ఏమాత్రం నీరు రోడ్డు పై ఉన్నా నీరు ప్రవాహం జరిగే అవకాశం లేకుండా పొంతుంది. కాలువల్లో పూడికలు తొలగించి, వర్షపు నీరు ప్రవాహం జరిగే విదంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజానీకం ముక్తకంఠంతో కోరుతున్నారు.

## రైతులు ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలి

దత్తిరాజేరు , జూన్ 4 ప్రభాతవార్త :



రైతులు పండించే పంటల్లో ఎరువులు పురుగు మందులు వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు జి శ్రీనివాసరావు అన్నారు కేత్ బచావో అభియాన్ మనందరికీ ప్రకృతి రక్షణ భవిష్యత్తుకు భరోసా కార్యక్రమంలో భాగంగా చిన్నకాద రైతు సేవా కేంద్రంలో గురువారం రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ నెల ఆరోగ్యం నీటి సంరక్షణ ఎరువులు మరియు పురుగుమందుల సరైన వినియోగం సహజ సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత మొదలగు విషయాలను రైతులు వివరించడం జరిగింది. అలాగే ఖరీఫ్ పంట కాలంలో రాబోయే ఏలినిలో పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రైతుల పంటలు వేసుకోవాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోవిందమ్మ ఉద్యాన నాయకులు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## జులై 1న డీఈఈ సెట్ : ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారావు



నెల్లిమర్ల, జూన్ 4, (ప్రభాతవార్త ):

డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(డీఈఈ సెట్) జులై 1వ తేదీన జరుగుతుందని స్థానిక వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రామకృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 11 నుంచి తమ హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చునని చెప్పారు. జులై 4న ఫలితాలు వెలువడతాయన్నారు. 10 నుంచి 15వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ కోసం అవకాశం ఉంటుందన్నారు. 16న సీట్ల కేటాయింపు, 19 నుంచి 23 వరకు ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని ప్రిన్సిపల్ రామకృష్ణారావు పేర్కొన్నారు. 25 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

## 'అంగన్వాడీ పిలుస్తోంది'

శృంగవరపుకోట, జూన్ 4,ప్రభాతవార్త:



పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరుతూ అంగన్వాడీ సూపర్వైజర్ నాగరత్నం ఆధ్వర్యంలో బొడ్డవర,అమ్మపాలెం,భవాని నగర్ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమం ప్రారంభం



విజయనగరం, జూన్ 4, ప్రభాతవార్త:

జిల్లాలో నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపికచేసిన 50 వసతిగృహాలలో మొక్కలు నాటుటకు గోతులు తీసే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టాలని కలెక్టరు ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నెట్ జీరో ఓ హెల్తీ క్యాంపస్‌ల కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ నెట్ జీరో ఓ హెల్తీ క్యాంపస్ కార్యక్రమం తొలివిడతలో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన 50 వసతిగృహాలు, రెసిడెన్సియల్ పాఠశాలలు, ఆశ్రమపాఠశాలలలో మొక్కలు నాటుటకు గోతులు సిద్ధంచేసే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఎం.అన్నపూర్ణమ్మ, డి ఆర్ డి ఎ ప్రోజెక్టు అధికారి శ్రీనివాస పాణి, డుమా ప్రోజెక్టు అధికారిని ఎస్.శారదాదేవి, జిల్లా పరిషత్ సిఇఒ నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి డి.వి.మల్లిఖార్జునరావు, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాల కులు ఎం.అన్నపూర్ణమ్మ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా వెనుకబడినతరగతుల సంక్షేమ అధికారి జోతిశ్రీ, మునిసిపల్ కమిషనరు, గ్రామీణ నీటి సరఫరా విభాగం సూపరింటెండెంటు ఇంజనీరు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మరియు నెడ్కాప్ ప్రోజెక్టు డైరెక్టరు పాల్గొన్నారు.

## గరివిడిలో దొంగలు అలజడి

### - ఎస్వీఎన్ కాలనీలో చోరీ .. మూడు తులాల బంగారు ఆభరణాలు, - రెండు లక్షల నగదు అపహరణ



గరివిడి , జూన్4, ప్రభాత వార్త:

గరివిడి ఎస్ వి ఎన్ కాలనీలో దొంగలు అలజడి సృష్టించారు. పిల్ల రామునాయుడు అనే వ్యక్తి ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. గత నెల 25 న క్యాంపు కి వెళ్లిన రామునాయుడుగురువారం సాయంత్రం ఇంటికి చేరుకొనే సరికి ఇంట్లో చోరీ జరిగి నట్లు గుర్తించి పోలీసులు కి సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. రాము నాయుడు ఇంట్లో మూడు తులాలు బంగారు ఆభరణాలు,160 గ్రాములు వెండి ఆభరణాలు, లక్షా 80 వేలు నగదు చోరీకి గురైన ట్లు పోలీసులకి బాధితుడు పిర్యాదులో పేర్కొన్నారు. కాగా చీపురుపల్లి సిఐ శంకర రావు, ఎస్ఐ లోకేశ్వర రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పారిశుధ్య కార్మికుల సామర్థ్యాభివృద్ధి శిక్షణ విజయవంతం

బొబ్బిలి, జూన్ 4 ప్రభాతవార్త:

స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో బొబ్బిలి మున్సిపాలిటీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో పారిశుధ్య కార్మికుల కోసం సామర్థ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం రెండు బ్యాచ్‌లుగా ఘనంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా పి. కిరణ్ కుమార్ (డీఈ ఓ కమిషనర్ పూర్తి అదనపు బాధ్యతలు), పి.వి.ఎస్. ఆచార్యులు యం. జగన్మోహన్ రావు మురళి హాజరై పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, విధి నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మొదటి బ్యాచ్‌లో 79 మంది, రెండవ బ్యాచ్‌లో 74 మంది పారిశుధ్య కార్మికులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ దిశగా రష్యా యువ సంచలనం

# ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో ఆండ్రీవా




**పారిస్:** రష్యా యువ సంచలనం మీర్రా ఆండ్రీవా... ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ లో ఫైనల్లోకి దూసుకెళ్లింది. సెమీఫైనల్లో ఉక్రెయిన్ కు చెందిన మార్టా కోస్టియుక్‌పై 6-1, 6-3తో వరుస సెట్లలో అలవోకగా గెలుపొందింది. 19 ఏళ్ల ఆండ్రీవా అద్భుత ఆటతీరుతో కోస్టియుక్‌కు అవకాశం లేకుండా చేసింది. ఈ విజయంతో మీర్రా ఆండ్రీవా కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను అందుకునే దిశగా ఫైనల్ అడుగు వేసింది.


తొలి సెట్ ప్రారంభంలోనే మూడు బ్రేక్ పాయింట్లను కాపాడుకున్న ఆండ్రీవా... వరుస విన్నర్లతో 4-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కోస్టియుక్ ఒకే ఒక సారి సర్వీసును నిలబెట్టుకుంది. తొలి సెట్‌ను సునాయాసంగా సొంతం చేసుకున్న రష్యన్ స్టార్.. రెండో సెట్‌లోనూ ఆధిపత్యం కొనసాగించింది. బలమైన సర్వీసులతో ఉక్రెయిన్ ప్లేయర్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది. కోస్టియుక్ చివర్లో కొంత ప్రతిఘటన చూపించినా ఆండ్రీవా జోరు ను అడ్డుకోలేకపోయింది.

### సంకల్పమే గెలిపించింది-ఆండ్రీవా

మ్యాచ్ అనంతరం ఆండ్రీవా మాట్లాడుతూ.. "ఇది నా తొలి గ్రాండ్‌స్లామ్ ఫైనల్. ఈ క్షణం అద్భుతంగా ఉంది. ఎలాంటి పరిస్థితులు వచ్చినా చివరి వరకు పోరాడాలనే ఆలోచనతోనే కోర్టులోకి దిగాను. అదే నన్ను గెలిపించింది"అని పేర్కొంది.

### నో షేక్‌హ్యాండ్, నో గ్రూప్ ఫోటో

మ్యాచ్ పాయింట్‌ను ఖాయం చేసిన వెంటనే ప్రేక్షకులకు అభివాదం చేస్తూ ఆండ్రీవా ఆనందాన్ని పంచుకుంది. మరోవైపు మార్టా కోస్టియుక్ మాత్రం నెట్ వద్ద ఆగకుండా, షేక్ హ్యాండ్ ఇవ్వకుండా నేరుగా కోర్టు వీడి వెళ్లింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్ ఆటగాళ్లు.. రష్యా, బెలారస్ క్రీడా కారులతో కరచాలనం చేయక పోవడం గత కొన్నేళ్లుగా కొనసాగుతోంది. అదే పరిస్థితి ఫ్రెంచ్ ఓపెన్ సెమీఫైనల్లోనూ కనిపించింది. సాధారణంగా మ్యాచ్ అనంతరం ఇద్దరు ఆటగాళ్లు కలిసి దిగే ఫొటో, షేక్ హ్యాండ్ కనిపించలేదు.



# ఎర్రమట్టిలో టాప్ సీడ్ల ఖేల్ ఖతమ్

*నాలుగు గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలలో ఫ్రెంచ్ ఓపెన్‌ది ప్రత్యేకం. ఎర్రమట్టి సమరంలో విజేతగా నిలవాలన్నది టెన్నిస్ బ్యాట్ పట్టిన ప్రతి ఒక్కరిది ఆశయం. వింబుల్డన్, యుఎస్ ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్లు నెగ్గినా పారిస్‌కు వచ్చేసరికి వెనకబడడం రివాజుగా మారుతోంది. ఫ్రెంచ్ ఓపెన్‌లోనూ ఈ సారి టాప్ సీడ్లు అందరూ ఇప్పటికే ఇంటిముఖం పట్టారు. ఇటు పురుషుల సింగిల్స్‌లో, అటు మహిళల సింగిల్స్‌లో కొత్త ఛాంపియన్లు ఆవిర్భవించబోతున్నారు.*

**పారిస్:** గ్రాండ్‌స్లామ్ టోర్నీలకు స్టార్ ఆటగాళ్లే ప్రధాన ఆకర్షణ. అయితే ఈసారి ఫ్రెంచ్ ఓపెన్ స్టార్ కళ చివరి కొచ్చేసరికి తగ్గిపోయింది. రోలాండ్ గారోస్‌లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. క్వార్టర్ ఫైనల్ దశకే పురుషులు, మహిళల సింగిల్స్‌లో పలువురు అగ్రశ్రేణి ఆటగాళ్లు ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించారు. పురుషుల సింగిల్స్‌లో అయితే వరల్డ్ నెంబర్ వన్ యానిక్ సినర్, జకోవిచ్ మధ్య... మహిళల సింగిల్స్‌లో అయితే సబలెంకా, గాఫ్‌ల మధ్యే పోటీ ఉంటుందని భావించిన అభిమానులకు ఇది పెద్ద షాక్‌గా మారింది.

### అల్కరాజ్‌తో మొదలు

ఫ్రెంచ్ ఓపెన్ ప్రారంభానికి ముందే టైటిల్ ఫేవరెట్ కార్లోస్ అల్కరాజ్ గాయంతో దూరమయ్యాడు. తొలి రౌండ్‌లోనే డానిల్ మెద్వెదేవ్‌కు షాక్ తగిలింది. ఆ తర్వాత ప్రపంచ నంబర్ వన్ యానిక్ సినర్, 24 గ్రాండ్‌స్లామ్‌ల విజేత జకోవిచ్ కూడా వరుసగా నిష్క్రమించడం సంచలనంగా మారింది. టేలర్ ఫ్రిట్జ్, ఆండ్రే రుబ్లెవ్, కాస్పర్ రూడ్, ఫ్రాన్సెస్ టియాఫో వంటి ఆటగాళ్లు కూడా ఆశించిన స్థాయిలో రాణించలేక ఇంటిదారి పట్టారు.

### మహిళల సింగిల్స్‌లోనూ అంతే


మహిళల సింగిల్స్‌లోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. టాప్ సీడ్ సబలెంకా, అమెరికన్ స్టార్ కోకో గాఫ్, ఎలెనా రిబాకినా వంటి అగ్రశ్రేణి క్రీడాకారిణులు సెమీస్‌కు ముందే ఓటములతో టోర్నీకి దూరమయ్యారు. 2021 యూఎస్ ఓపెన్ తర్వాత తొలిసారి గ్రాండ్‌స్లామ్ సెమీస్, ఫైనల్స్‌లో టాప్ సీడ్ల ప్రభావం కనిపించకుండా పోయింది. గ్రాండ్‌స్లామ్‌ల ఆదాయంలో ఆటగాళ్ల వాటా పెంచాలని పలువురు స్టార్ ప్లేయర్లు బహిరంగంగానే డిమాండ్ చేశారు. తగిన గుర్తింపు, ఆదాయం లభించకపోతే భవిష్యత్తులో కఠిన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పుడు అదే ఆటగాళ్లు ముందుగానే నిష్క్రమించడంతో టెన్నిస్ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. ఇది కేవలం ఆటలో భాగంగా జరిగిన ఫలితాలేనా? లేక టోర్నీ ఆకర్షణ తగ్గించేలా ఏదైనా పరోక్ష సందేశమా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే అండర్‌డాగ్ ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనలతో స్టార్‌లను ఓడించడం హైలైట్‌గా నిలుస్తోంది.

### కొత్త ఛాంపియన్లు ఖాయం

మొత్తానికి ఫ్రెంచ్ ఓపెన్‌లో కొత్త ఛాంపియన్లు ఖాయమయ్యారు. ఈసారి ఫ్రెంచ్ ఓపెన్‌లో అన్‌సీడెడ్లు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తూ దూసుకు వస్తున్నారు. ముఖ్యంగా రష్యా 19ఏళ్ల యువ సంచలనం మీర్రా ఆండ్రీవాకు టైటిల్ నెగ్గేందుకు సువర్ణావకాశం.

## ప్రపంచ యోగాకు 60 దేశాలు

**అహ్మదాబాద్:** మొట్టమొదటి ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్ అహ్మదాబాద్‌లో ప్రారంభమైంది. అయిదు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. పోటీ క్రీడగా గుర్తింపు ఇవ్వడం ద్వారా ఈ ఛాంపియన్‌షిప్ యోగాకు ఒక కొత్త దశకు నాంది పలికిందన్నారు. భవిష్యత్తులో ఒలింపిక్స్‌తో సహా అంతర్జాతీయ క్రీడా వేదికల్లో యోగాకు చోటు దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో 400 మందికి పైగా అథ్లెట్లు పాల్గొంటున్నారు. అమెరికా, ఘనా, కెన్యా, మలేసియా, శ్రీలంక, ఉజ్బెకిస్థాన్‌తో పాటు 60 పైగా దేశాల అథ్లెట్లు పోటీపడుతున్నారు.



## కేఎస్ భరత్ క్రికెట్‌కు వీడ్కోలు

**విశాఖ:** ఆంధ్ర క్రికెటర్ కేఎస్ భరత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 32 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. 2023లో ఆస్ట్రేలియాపై నాగ్‌పూర్‌లో టెస్టు అరంగేట్రం చేసిన భరత్... టీమిండియాకు 7 టెస్టులు ఆడి 221 పరుగులు చేశాడు. వికెట్‌కీపర్‌గా 18 క్యాచ్‌లు, ఒక స్టంపింగ్ నమోదు చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో ఆంధ్ర రంజీ జట్టు తరపున మంచి ట్రాక్ రికార్డు ఉంది. 113 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 6102 పరుగులు చేశాడు. ఇందులో 11 సెంచరీలు, 34 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఓ ట్రిపుల్ సెంచరీ కూడా ఉంది. దేశవాళీ టీ20ల్లో 91 మ్యాచ్‌లు ఆడి 11 అర్ధ సెంచరీల సాయంతో 1812 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో భరత్ 11 మ్యాచ్‌ల్లో ఓ అర్ధ సెంచరీ సాయంతో 199 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటికీ.. భవిష్యత్తులో కోచింగ్, మెంటరింగ్ ద్వారా యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేస్తానని భరత్ వెల్లడించాడు. టీమిండియా తరఫున ఆడటం తన జీవితంలో అత్యున్నత గౌరవంగా పేర్కొన్నాడు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులు, కోచ్‌లు, సహచర ఆటగాళ్లు, బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపాడు.



# ఆన్ చేతిలో సింధూ పదోసారీ

**బాలీ:** ఇండోనేషియా ఓపెన్‌లోనూ భారత ఏస్ షట్లర్ పీవీ సింధూకు నిరాశే ఎదురైంది. మరోసారి ప్రపంచ నెంబర్ వన్ ఆన్ సే యంగ్ చేతిలో ఓటమితో క్వార్టర్ ఫైనల్లోనే దూరమైంది. ఇటీవలి సింగపూర్ ఓపెన్‌లోనూ ఆన్ సే యంగ్ అడ్డంకిగా నిలిచింది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో పీవీ సింధూపై 21-17, 21-14తో ఆన్ సే యంగ్ గెలుపొందింది. సింధూపై ఆమె విజయాల రికార్డు పదికి చేరింది. రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధూ... ఆన్ సే యంగ్‌తో ఢీ అంటే ఢీ అనే స్థాయిలో ఆరంభంలో పాయింట్లు సాధించింది. తొలి గేమ్‌లో 10-10తో సమంగా సాగిన తర్వాత, సింధూ పాయింట్ సాధించి స్వల్ప ఆధిక్యం సాధించింది. కానీ ఆన్ వరుస పాయింట్లతో ఆధిక్యాన్ని 19-16కు పెంచుకుంది. చివరకు ర్యాలీతో ఆన్ తొలి గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో ఆన్ 13-6 ఆధిక్యంతో ముందుకొచ్చింది. సింధూ వెనుకబడినా, ప్రతి పాయింట్ కోసం పోరాడుతూ కొన్ని సందర్భాల్లో స్కోరు దగ్గర చేసింది. అయితే, ఆన్ స్థిరమైన ఆటతీరు, నెట్ గేమ్ నిర్ణయాత్మకంగా నిలిచాయి. సింధూపై నెగ్గి ముందంజ వేసింది. కాగా డబుల్స్‌లో హరిహరన్, అర్జున్ జోడీ మరో గెలుపు అందుకుంది. తొలి గేమ్ ఓడినా.. తరువాతి గేమ్‌ల్లో పుంజుకుని 16-21, 21-14, 21-19తో అమెరికా జోడీపై నెగ్గారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ కపూర్-గద్దెకు పరాజయం ఎదురైంది. పురుషుల సింగిల్స్‌లో ఆయుష్ ఆశాకిరణంగా ఉన్నాడు.



## ప్రభుత్వ బాండ్ల విదేశీ ఇన్వెస్టర్లకు ఎల్టీసీజీ రద్దు

**ముంబయి, జూన్ 4:** విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లను మరింతగా ఆకర్షించేందుకువీలుగా పెటుబడులు పెట్టే ఎఫ్‌పిఐలకు దీర్ఘకాలిక మూలధన లబ్దిపన్ను 12.5శాతాన్ని తొలగించేందుకు ప్రభుత్వం పరిశీలనచేస్తోంది. అంతేకాకుండా విదేశీ పెట్టుబడిదారులపై విధించే 20శాతం విత్‌హోల్డింగ్ ట్యాక్స్‌ను కూడా తొలగించాలనినిర్ణయించింది. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ఎవరైతే ప్రభుత్వ బాండ్లు, సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెడతారో వారికే ఈ రాయితీ లభిస్తుంది. ఇటీవలికాలంలో పెట్టుబడులు తరలిపోతుండటంతో వాటిని కట్టడిచేసేందుకుఎన్డీయే సర్కారు ఈ వ్యవస్థను ప్రవేశపెడుతున్నట్లు అంచనా. విదేశీ ఇన్వెస్టర్లు పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇప్పటివరకూ రూ.2.5 లక్షలకోట్ల పెట్టుబడు లను భారత మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసుకున్నారు.

విదేశీ డెట్ నిధుల రాకపై భారత్ అధిక సుంకాలు, ట్యాక్స్‌లు వసూలుచేస్తుందన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ బాండ్ల హోల్డర్లకు ఈ మినహాయింపు తక్షణమే అమలులోకి వస్తుందని అంచనా. ఇందు కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. అయితే ఈ మినహాయింపు 12నెలలకు పైగా పెట్టుబడులను స్థిరంగా కొనసాగించిన ఇన్వెస్టర్లకే వర్తిస్తుందని కూడా కేంద్రం ప్రకటించింది. ప్రభుత్వ బాండ్లపై వడ్డీ ఆర్జించిన ఇన్వెస్టర్లకు 20శాతం విత్‌హోల్డింగ్ ట్యాక్స్‌ను కూడా రద్దు చేయనున్నది. 2023లోప్రభుత్వం ఐదుశాతం రాయితీరేట్‌ను తొలగించింది. ఈ ఏడాది భారీ మొత్తాలు విత్‌డ్రాచేయడంతో వీటిని కట్టడిచేసేందుకు ఎఫ్‌పిఐలకు ఊరటనిచ్చే ఆర్డినెన్స్‌ను తెచ్చింది.



## స్పేస్ ఎక్స్ ఐపిఒతో 74బిలియన్ డాలర్ల టార్గెట్

**న్యూయార్కు, జూన్ 4:** బిలియనీర్‌పారిశ్రామికవేత్త ఎలాన్‌మస్క్ ఆధ్వర్యంలో ఉన్న స్పేస్‌ఎక్స్ అధికారికంగా ఐపిఒకు పత్రాలను దాఖలు చేసింది. అంతేకాకుండా తమ ఇష్యూధరను ఒక్కో షేరుకు 135 డాలర్లుగా పేర్కొంటున్నది. దీనితో ప్రపంచంలోనే అతిపెద్ద ఐపిఒగా స్పేస్ ఎక్స్ ఇపుడు నిలుస్తోంది. ఈ ఐపిఒ ద్వారా 74.4బిలియన్ డాలర్లనిధులు సమకూర్చుకోవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇదే విజయవంతం అయితే 2019లో సౌదీలోని ఆరామ్‌కో కంపెనీ జారీచేసిన ఐపిఒ కంటే మరింత పెద్దదిగా నమోదవుతుంది. సౌదీ ఆరామ్‌కో గతంలో 1.7 లక్షలకోట్ల డాలర్ల విలువైన కంపెనీగా పేర్కొంటూ 2019లో ఐపిఒ జారీచేసి 29 బిలియన్ డాలర్లు సమీకరించింది. ప్రస్తుతం ఎలాన్ మస్క్ కంపెనీ కూడా అంతకు మించి నిధులు సమీకరించే లక్ష్యంతో ఉంది. కంపెనీ విలువలు అమెరికా డాలర్లలోనే 1.77 లక్షలకోట్లుగా ప్రకటించారు. గత ఫిబ్రిరిలో కంపెనీ విలువలు 1.25 లక్షలకోట్ల డాలర్లకంటే ఎక్కువ విలువలకు చేరింది. అందువల్లనే స్పేస్‌ఎక్స్‌కు 74.4 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించేందుకు నిర్ణయించింది. స్పేస్‌ఎక్స్ పరంగాచూస్తే ఇపుడు స్టార్‌లింక్ ఒక్కటే లాభదాయక సంస్థగా నిలిచింది. 11.4 బిలియన్ డాలర్ల రాబడులు సాధించింది. 2025లోనే నిర్వహణ రాబడులు 4.4 బిలియన్ డాలర్లు సాధించింది. స్పేస్ ఎక్స్‌లో 50శాతం వాటా ఎలాన్ మస్క్‌కు ఉంది. ఈ మొత్తం విలువలు 752 బిలియన్‌డాలర్లుగా చెపుతున్నారు. కంపెనీ నిర్దిష్టమైన మైలురాళ్ల బ్రేక్‌చేసే వరకూ మస్క్ మాత్రం తన వాటా షేర్లను విక్రయించకూడదని నిర్ణయించుకున్నారు. స్పేస్ ఎక్స్‌తో పాటే ఓపెన్ ఎఐ, ఆంథ్రోపిక్ సంస్థలు కూడా ఐపిఒలకు వస్తున్నాయి. ఆంత్రోపిక్ 900 బిలియన్ డాలర్ల విలువగల కంపెనీగా ఉంది. ఓపెన్ ఎఐ గోల్డ్‌మాన్‌శాక్స్, మోర్గాన్ స్టాన్లీలతోకలిసి చేస్తోంది. ఐపిఒ కార్యకలాపాలు మొత్తం తొలిత్రైమాసికంలో 251 లావాదేవీలద్వారా 42.6 బిలియన్ డాలర్లు నిధుల సేకరణ జరిగిందని కెపిఎంజి గ్లోబల్ వెల్లడించింది.


## పశ్చిమాసియా ఉద్రిక్తతలు యధాతథం

# సెన్సెక్స్, నిఫ్టీల్లో ట్రేడిగ్ నామమాత్రం




**ముంబయి, జూన్ 4:** రిజర్వుబ్యాంకు మానిటరీ పాలసీ సమీక్షనిర్ణయాలు వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ట్రేడింగ్‌చేయడంతో ఈక్విటీ సూచీలు ఎక్కడికక్కడే ముగిసాయి. వీటికితోడు ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాల పరిమితి ముగింపు కూడా తోడయింది. మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు అనిశ్చితితో ఇన్వెస్టర్లు ఈక్విటీపెట్టుబడులు విత్‌డ్రాచేయడం కూడా లాభాల జోరుకు కళ్లెం పడింది. మిడ్‌క్యాప్ సూచీ స్మాల్‌క్యాప్‌సూచీల్లో కొనుగోళ్లు కనిపించాయి. పిఎస్‌యు బ్యాంక్‌షేర్లు, కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీల్లో కొంతమేర మద్దతిచ్చాయి. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 13.84 పాయింట్లుపెరిగి 74,360.01 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ కూడా 10.95 పాయింట్లు పెరిగి 23,416.55 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. టైటాన్ కంపెనీ 3.48శాతం, ఎటర్నల్ 2.98, ఐసిఐసిఐబ్యాంకు 0.78శాతంచొప్పున పెరిగి సూచీలకు కొంతమద్దతిచ్చాయి. బిఎస్ఇలో 2244 షేర్లు పెరిగితే 1940 షేర్లు క్షీణించాయి. మరో 182 షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్‌రూపాయి 95.83వద్ద ముగిసింది. అంతకుముందురోజు 95.76వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఆగస్టు 6 తేదీ సెటిల్‌మెంట్ దరలు 0.47 శాతం పెరిగి రూ.1,59,270గా నిలిచింది. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడి చమురుజులై సెటిల్‌మెంట్‌దరలు 1.11 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 96.70 డాలర్లుగా కొనసాగింది. యూరోపియన్ షేర్లు పైపైకి ఎగబాకాయి. ఇజ్రాయెల్ లెబనాన్‌మధ్య కాల్పులవిరమణ ఒప్పందం జరగడమే ఇందుకు కీలకం. ఇక వాల్‌స్ట్రీట్‌లో ఎస్అండ్‌పి 500తొమ్మిదిరోజుల లాభాల వెల్లువకు బ్రేకులు పడ్డాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 620.72 పాయింట్లవద్ద ముగిసింది. ఎస్అండ్‌పి 500 0.74శాతం క్షీణింస్తే నాస్‌డాక్‌కాంపోజిట్ కూడా 0.89శాతంచొప్పున క్షీణించింది. ఇక స్టాక్స్‌పరంగాచూస్తే సెబీ చర్యలకు గురయిన రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ ఐదుశాతం దిగువన ముగిసింది. హీరో మోటోకార్ప్ 0.85శాతం, ఐడియా ఫోర్జ్ టెక్నాలజీ ఐదుశాతం, ఫిజిక్స్‌వాలా 15.64శాతం, విభార్ స్టీల్ ట్యూబ్స్ 1.45శాతం పెరిగినట్లు ఎక్స్ఛేంజి నివేదికలు చెపుతున్నాయి. జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ 6.58శాతం, అగర్వాల్ ఇండస్ట్రియల్‌కార్పొరేషన్ 20శాతం చొప్పున పెరిగాయి. హెచ్‌పిసిఎల్‌నుంచి రూ.477.5 కోట్ల కాంట్రాక్టు సాధించడమే ఇందుకు కీలకంగా నిలిచింది

## 3500 కోట్ల టార్గెట్‌గా కుకు టెక్నాలజీస్ ఐపిఒ



**ముంబయి, జూన్ 4:** స్టాక్ మార్కెట్లలో ఐపిఒల దూకుడు పెరిగింది. ప్రముఖ ఆడియో అండ్ వీడియో కంటెంట్ ప్లాట్‌ఫాం కుకు ఎఫ్ఎం, కుకు టీవీ పేరెంట్ కంపెనీ కుకు టెక్నాలజీస్. ఐపివోకు వస్తోంది. సెబీకి రహస్యంగా ఐపీఓ పత్రాల్ని సమర్పించింది. ఈ ఐపీఓ ద్వారా సుమారు రూ. 3500 కోట్ల వరకు నిధుల్ని సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఇక కంపెనీ విలువ రూ.15వేల కోట్లుగా అంచనా వేస్తోంది. ఈ ఐపీఓ కోసం కోటక్ మహీంద్రా, జెఫరీస్, యాక్సిస్ క్యాపిటల్, జేఎం ఫైనాన్షియల్ వంటివి మర్చంట్ బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయి. రహస్య మార్గంగా ఐపీఓ అంటే దీనిని కాన్ఫిడెన్షియల్ రూట్ అని పిలుస్తారు. ఇక్కడ కంపెనీ తన ఆర్థిక వివరాల్ని, ఇతర వ్యాపార వివరాల్ని రహస్యంగా ఉంచుతుంది. ఇది సాధారణ ప్రజలకు, పోటీ కంపెనీలకు కనిపించవు. సెబీ మాత్రమే పరిశీలిస్తుంది. ఏమైనా మార్పులు ఉంటే చెబుతుంది. సెబీ ఆమోదించాక మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చే సమయంలో వివరాల్ని సాధారణ ప్రజల కోసం వెబ్‌సైట్లలో ఉంచుతారు. ఈ ఐపీఓలో భాగంగా ఫ్రెష్ ఇష్యూతో పాటు ఇప్పటికే ఉన్న ఇన్వెస్టర్ల నుంచి కూడా షేర్ల విక్రయం ఆఫర్ ఫర్ సేల్ ఉండనుంది. ఐపీఓ ద్వారా వచ్చే నిధుల్ని ప్రధానంగా ఏఐ, టెక్నాలజీ మౌలిక సదుపాయాలు, కంటెంట్ డెవలప్‌మెంట్, విస్తరణ కోసం వినియోగించనున్నట్లు పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీ ఆదాయం సుమారు రూ.1400కోట్ల వరకు ఉంది. భారత దిగ్గజ క్రికెటర్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి కుకు టెక్నాలజీస్ కంపెనీతో మంచి సంబంధం ఉంది.

## మారుతినుంచి తొలి ఇ20 ఫ్లెక్స్‌ఫ్యూయల్ వ్యాగన్‌ఆర్




**న్యూఢిల్లీ, జూన్ 4:** దేశంలో ప్రత్యామ్నాయ, స్వచ్ఛ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా వాహన తయారీ దిగ్గజం మారుతి సుజుకి తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ ప్యాసింజర్ కారు వ్యాగన్‌ఆర్ ఫ్లెక్స్‌ఫ్యూయల్ ప్రోటోటైప్‌ను గురువారం ఆవిష్కరించింది. ఈ కొత్త మోడల్ ఇ-20 (20 శాతం ఇథనాల్) నుంచి ఇ100 (100 శాతం ఇథనాల్)వరకు ఎలాంటి ఇథనాల్‌పెట్రోల్ మిశ్రమంతోనైనా నడిచే సామర్థ్యం కలిగి ఉండటం విశేషం. పెట్రోల్‌పై ఆధారపడటాన్ని తగ్గించి, జీవ ఇంధనాల వాడకాన్ని పెంచాలన్న భారత ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఈ కారును అభివృద్ధి చేసినట్లుమారుతి తెలిపింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పెట్రోలియం మంత్రి హార్‌దీప్‌సింగ్ పూరి హాజరయ్యారు.

ప్రత్యామ్నాయ ఇంధన వ్యూహంలో భాగంగా డీజిల్‌లో 15 శాతం ఐసోబ్యూటనాల్‌ను కలిపే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని వెల్లడించారు. పాత వాహనాలను యూరో 6 ప్రమాణాలకు అనుగుణంగా ఫ్లెక్స్‌ఫ్యూయల్ వెహికల్స్‌గా మార్చేందుకు కృషి చేయాలని మారుతి సుజుకి, హీరో మోటోకార్ప్ వంటి సంస్థలను గడ్కరీ కోరారు. మారుతి సుజుకి ఎండీ, సీఈఓ హిసాషి టేకూచి మాట్లాడుతూ, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), హైడ్రోజన్ వంటి ఇతర క్లీన్ టెక్నాలజీలపై కూడా తాము దృష్టి సారించామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో అమ్ముడైన మొత్తం గ్రీన్ వెహికల్స్‌లో దాదాపు సగం మారుతి సుజుకివేనని కంపెనీ మార్కెటింగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. కేవలం ఓలా, ఉబర్ వంటి ఫ్లీట్ ఆపరేటర్లు, కమర్షియల్ అవసరాల కోసం మాత్రమే అందుబాటులోకి తెచ్చారు.

కొత్త వ్యాగన్‌ఆర్‌లో 1.2లీటర్, 4సిలిండర్ కే12వి ఇంజిన్‌ను ఉపయోగించారు. అధిక ఇథనాల్ వాడకానికి అనువుగా ఉండేలా ఇంజిన్‌లో ప్రత్యేక మార్పులు చేశారు. ఇ20 ధరలు రూ.8.50 లక్షలవరకూ ఉంటుందని అంచనా.

## యేడాదికే బోర్డు తిప్పేసిన ఐటి స్టార్టప్

## రోడ్డునపడ్డ ఐదువేల మంది ఉద్యోగులు




**పూణె, జూన్ 4:** మహారాష్ట్రలోని పూణె హింజేవాడి ఐటీ హబ్‌లో ఏడాది కిందట స్టార్ట్ అయిన ఒక ఐటీ స్టార్టప్‌ను హటాత్తుగా మూసివేసి కార్యకలాపాల్ని నిలిపివేసింది. దీంతో వందలాది ఐటీ ఇంజినీర్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఇంటర్న్లు రోడ్డున పడ్డారు. హైశాలరీలు, ల్యాప్‌టాప్స్ ఇస్తామని మంచి కెరీర్ ఉంటుందని స్థిరమైన జీతాలు ఇస్తామని ఇలా ఆకర్షణీయ ఆఫర్లు ప్రకటించి చేరిన యువకుల్ని భారీ మోసం చేసింది. 2025లోనే భారీ స్థాయిలో ఫ్రెషర్లను నియమించుకుంది. ఈ ఏప్రిల్‌లో ఒక్కసారిగా మూతపడింది. రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది థింక్‌టెక్ యాజమాన్యం. జనవరి నుంచి జీతాలు కూడా చెల్లించలేదు. ఇచ్చిన చెక్స్ కూడా బౌన్స్ అయ్యాయి.

ఆఫీసుకు వెళ్లిన ఉద్యోగులు తాళం వేసి ఉండటం చూసి షాకయ్యారు. 700 మందికిపైగా ఉద్యోగులు వీరిలో చాలా వరకు ఫ్రెషర్లుఉన్నారు. ప్రారంభంలో ఒక్కొక్కరి నుంచి రూ. 15 వేల వరకు సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో వసూలు చేసి ఆ డబ్బును దుర్వినియోగంచేసిందన్న ఫిర్యాదులున్నాయి. కొందరికి ల్యాప్‌టాప్స్ ఇవ్వకపోగా ఇంకా డిపాజిట్ కూడా తిరిగి ఇవ్వలేదని చెబుతున్నారు. బాధితుల పిర్యాదుతో ఐటీ ఉద్యోగుల ఫోరమ్ ఎఫ్ఐటిఇ ఆధ్వర్యంలో ఫిర్యాదుచేసారు. హింజేవాడి పోలీసులు సీఈఓ హార్షల్ ఠాక్రే సహ మరో ఇద్దరు ఎగ్జిక్యూటివ్స్‌ను మోసం, నమ్మక ద్రోహం ఆరోపణలతో అరెస్ట్ చేశారు. గత 8 నెలల్లో పుణెలో మూతబడిన ఐదో కంపెనీ అని తెలుస్తోంది. మొత్తం మీద 4 వేల నుంచి 5 వేల మంది వరకు ఉద్యోగులు రోడ్డునపడ్డారు. ఈ ఘటన ఐటీ రంగంలో స్టార్టప్స్ పేరిట జరుగుతున్న మోసాన్ని మరోసారి గుర్తుచేసిందని చెప్పొచ్చు. ఇది ఉద్యోగ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. చేరే ముందు కంపెనీ బ్యాక్‌గ్రౌండ్ తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని హెచ్చరిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.